
గుప్తార్థప్రకాశిక



బ్రహ్మశ్రీ శిష్టు కృష్ణమూర్తిశాస్త్రి పండితవర్యప్రణీత హరికారికాం

తర్భూతపరస్తు చిన్నయసూరికర్తృక బాలవ్యాకరణంబునకు

వ్యాఖ్యానము.



ఇయ్యది రాజమహేంద్రవరమందలి గవర్నమెంటార్ట్సుకాలేజీలో

సీనియర్ పండితులును గీర్వాణభాషాగురుపదారూఢులును నైన

బ్రహ్మశ్రీ కల్లూరి వేంకటరామశాస్త్రులవారిచేత

రచింపఁబడినది.

మొదటికూర్పు 400 ప్రతులు.

రాజమహేంద్రవరము.

శ్రీవిద్యానిలయముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడియె.

1915

 [మూల్యము రూ. 2-0-0.

గ్రంథాంతమం దుదాహరించిన పదునాల్గుయుక్తులకు సదుత్తరదానం బునం గాని మఱియేవిధంబునం గాని శిష్టు కృష్ణమూర్తిశాస్త్రివర్య ప్రణీత హరికారికావళికంటెఁ బరవస్తు చిన్నయసూరికృత బాలవ్యాకరణంబు ముం దుద్భవించినదని సమర్థించుమతిమంతుల సద్వ్యక్తులం వందనంబుతో నందుకొనం బడును.

శ. వేం. శా.

✤ హారికాటీకాస్వత్వప్రకటనము ✤

గోదావరీడిస్ట్రిక్టు, అమలాపురము తాలూకా, ముక్తేశ్వరము కాపురస్థులు బ్రహ్మశ్రీ శిష్టు కృష్ణమూర్తిశాస్త్రులుగారు కాకతాళీయముగా నొకదివసంబున నాకుఁ దటస్థించినపుడు నేను రచించుచున్న గుప్తార్థప్రకాశికావ్యాఖ్యప్రకటన ప్రసంగవశంబున సంభవిల్లఁగా నంతట వారు తెలుంగు భాష నుద్ధరింపఁజాలిన హారికాటీక తమ పితామహులగు శిష్టు కృష్ణమూర్తిశాస్త్రులవారిచే రచింపఁబడి లేఖనపూర్వకముగాఁ దమయొద్దనున్నదనియు, నట్టిపుస్తకంబు సంశోధనకార్యంబున దాని సారస్యాదులను బరిశీలింపఁగా నిచ్చియిచ్చెదననియు, దయతో వాగ్దానముసేసి, యనతికాలములోనే యాపుస్తకరాజంబును దానికి సంబంధించిన కొన్ని కాగితములతో జోడించి శ్రీరామార్పణముగా రాజీయన్యాయపత్రింబున్నైని లిఖించుచు గ్రంథంబును గూర్చిన సర్వస్వాతంత్ర్యమును యథేచ్ఛముగా ననుభవించుటకై నాకు దానం బొసంగిరి కావున నట్టికారికలు గ్రంథకర్తృత్వాది విమర్శనసందర్భాదులయందు లోకోపకారంబగుచున్న బుద్ధితో ముద్రింపఁబడెను. ఇయ్యది ముద్రింపఁగా నితరులకు నధికారము లేదు. గ్రంథకర్తృత్వాదివిమర్శనంబునకును జనానాదిసత్కృత్యంబులకును మిక్కిలి యుపకరించెడి యీ [illegible] కాగితంబుల దయచేసిన శిష్టు కృష్ణమూర్తిశాస్త్రులవారి యెడ నేనెంతయుఁ గృతజ్ఞుండ నయ్యెద.

క. మరునకు శిష్టువంశ । స్వారుడగు కృష్ణమూర్తిశాస్త్రి* ప్రబలెనన్
శ్రీరామార్పణముగ హారి । కారికవాగ్దేవి నిడెఁ గర్తను నుతింతున్.

క. వేం. శా.

---

*ఇతఁడు వీణాశబ్దము వీణాగానమున లక్షణ గాన వీణాకళాపాండిత్యము గలవారనియు [illegible].

ఉపోద్ఘాతము

నేటికిం దమమిందుగా నేబదియాఱు సంవత్సరములక్రిందట బాల వ్యాకరణము పరవస్తు చిన్నయసూరిచే విరచింపఁబడియె నందురు. ఇయ్యది సంస్కృతమునను నన్నయభట్టీయమునకు వివరణవృత్తిగాఁగ శిష్టు కృష్ణమూర్తిశాస్త్రిలుగారు సంస్కృతభాషలో రచియించినహరికారికావళికి సదృశముఁ దెనుఁగు నట్టు కనంబడు. ఆంధ్రమున రచింపఁబడియె నను నామ మాత్రమే కాని యీగ్రంథరాజ మతికఠినంబు గాన సామాన్యధీమంతులకు దురవగాహంబును నయ్యె. దీనిం గ్రహింపవలసిన విషయంబులు పెక్కు లున్నందున నీయుద్గ్రంథము సర్వజనులకు సుబోధముగా నుండిన బాగుండుననుట యెల్లవారల మనోరథము. అమ్మనోరథం బీడేర్పనెంచి పరిశ్రమముఁ బద్యపు కళాధరనంబునఁ (బహానాంధ్రో పాధ్యాయులుగా విలసిల్లిన విజయమూర్తి కృష్ణమాచార్యులవారు గ్రంథము నకు విపులముగు వ్యాఖ్య వ్రాయ నుద్దేశించిరి. కాని యాంధ్రుల మంద భాగ్యవశమున నాయన తనయుద్దేశంబు సిద్ధింపకుండనే కాలధర్మము నొందు టంజేసి యయ్యది మాత్రమే ప్రారంభదశనే యుండెను. పిదంబడి మహో దయు పండితులాయన తలంచిన ప్రయత్నము గొనసాగింపనుదిరిటు గారి యుపన్యాసమునకు ముదింపంబడు వ్యాఖ్యలు పదియును మొదలనే తునుమాడె.

ఇటీవల రాజమహేంద్రపురంబున ట్రెయినింగు కాలేజిలో గీర్వాణభాషా గురువులును, సుప్రసిద్ధ పండితులును బ్ర॥ శ్రీ॥ కల్లూరి—వేంకటరామ శాస్త్రిలవారు బాలవ్యాకరణమునకు వ్యాఖ్యానము నరచిరి. ఆవ్యాఖ్య ప్రారంభంబున గ్రంథకర్తగారికిఁ బ్రియశిష్యుండగు సుందర రంగయ్యగారు

ఖండలింపు ప్రకటం (తిక్కనసోమయాజికి) గులాల కలస్థుండో గురునా థుండనుకొతె (కుమ్మర గురునాథుండను) లేఖనాదులయందుఁ దోషముగాఁగ గ్రంథము చాలవఱకు రచితంబయ్యె. పిమ్మటఁ గొందఱు కలహాశనుల ప్రోత్సాహంబున గురుద్వేషంబూని రంగయ్యగారు శుద్ధముగా వ్రాయు టకై గురుదత్తమైన గ్రంథము తమయొద్దనే యుండినందున గ్రంథకర్తృ త్వము తమయం దారోపించుకొని గ్రంథకర్త కెఱుకలేనిదియే ముద్రిత తారక పరిచ్ఛేదాంత గ్రంథము ప్రథమభాగముగాఁ దమపేరునఁ బ్రక టించుకొనిరి. తామెంతయో విశ్వప్రయత్నంబు సేసినను లభింపని యార్ట్సుకాలేజీ పండితపదంబు శాస్త్రిలవారికి ననాయాసలభ్యంబైనదన్న యసూయయే శాస్త్రిలవారియెడ నీకలహాశనులకు నిష్కారణ వైరంబు గలిగించియుండె. దుశ్శిష్యుని భేదంబుమూలంబున శాస్త్రిలవారిని వంచింపఁ జూచెనందురు. ఇట్లే చతుర్థవర్ణశిష్యుండు ద్వేషింపఁగాఁ గీర్తిశేషులగు మ॥రా॥శ్రీ—ఏలూరి. లక్ష్మీనరసింహముగారు గురుశిష్యులుభయులకును రాజీనామా సలిపిరి. మధ్యవర్తులగు శ్రీలక్ష్మీనరసింహముగారు బాల్యా దిగాఁ బ్రియశిష్యుండును బుత్రప్రాయుండుంగాన రంగయ్యగారికింగూడ నప్పటివఱకు సిద్ధంబైన గ్రంథంబునందు సమానస్వాతంత్ర్య విభాగముల యునని శాస్త్రిలవారిని గోరఁగా సరసులైన శాస్త్రులవారు మధ్యవర్తుల మాటను, చింకాల ప్రవర్ధమాన శిష్యవాత్సల్యంబును నిరాకరింపఁజాలక యట్లు సమ్మతించిరిగాని రాజీనామా జరిగిన యనతికాలములోనే రంగయ్య గారు పరమపదంబునకు వేంచేసిరి.

మఱియు "సాత్త్వికబ్రహ్మవిద్యావిలాసనిరసన" గ్రంథప్రారంభం బున శాస్త్రిలవారిచే రచింపఁబడిన కృత్యాద్యవస్థాభూత వంశముక్తావళికో శంబున స్వవంశవర్ణనం బొనరించినది మొదలు మ॥రా॥శ్రీ॥ శ్రీ కృత్తి వెంటి నాగేశ్వరరావుగారికి శాస్త్రిలవారియందు నధికభక్తి విశ్వాసగౌర వంబు మెండుగాఁ గలదు. దానంజేసి యేతద్గ్రంథముద్రణమూల్యదాన

భారంబు తాము వహించెదమని వాగ్దానముతో శాస్త్రులవారిపేర నిట్లు వ్రాయుచున్నారు.

"శ్రీవేదమూర్తులగు బ్రహ్మశ్రీ కల్లూరి వేంకటరామశాస్త్రుల్లు గారి సముఖమునకు వి॥ శే॥ శ్రీ॥ కృత్తివెంటి నాగేశ్వరరావు అనేకనమస్కారములు — ఉభయకుశలోపరి.

తా॥ తాము రచించిన "బాలవ్యాకరణ గుప్తార్థప్రకాశిక" అను గ్రంథముచూడగా నాకు చాల సంతోషకరముగాను ఆంధ్రభాషాభిలాషులకు మిగుల నుపయోగకరముగాను నుండినట్లు నాకు కనపడినందున నాసంతోషపూర్వకముగా తద్గ్రంథము వర్తమానములో ముద్రింపించుచునే యున్నాను. గ్రంథపూర్తి అయిన పిమ్మట దానివ్యయము నేనే వహించుచున్నాఁడను గాన తమకు ఆగ్రంథముయొక్క కాపీరైటును శ్రీరామార్పణముగా సమర్పింప దలంచినాఁడను. ... .

చిత్తగించవలెను.

7—5—08 }
Rajahmundry. } (Sd) కృత్తివెంటి నాగేశ్వరరావువ్రాలు

ఇట్టి వాగ్దానముం బట్టి వారు గ్రంథావక్రియాపరిచ్ఛేదమంతటి 85 సూత్రముల వఱకున్న ముద్రితభాగమునకు ధర్మబుద్ధితో మూల్యదానం బొసర్చిరి. ధర్మాత్ముల కీకలికాలంబులోఁ గష్టంబులు మెండుగా నైన శ్రీనాగేశ్వరరావుగారు దైవవశంబునఁ గొన్ని చిక్కులం బడి, మనోవైకల్యంబు నొందఁగా గ్రంథకర్తగారు శిష్యుని లోకాంతరప్రాప్తి పిమ్మటను బూర్తిసేసిన గ్రంథశేషమునకు ముద్రణమూల్యం బనుగఁగా నోపరాక యూరకుండిరి. తక్కిన గ్రంథమునకు నయినను ముద్రణమూల్యము నుసరక్షిస్వాదయుడైన యీసీతారామమూర్తి సాహాయ్యంబుననే లభింపఁగా గ్రంథంబు సాకల్యంబు నొందె.


ఈ గ్రంథరాజంబు "బాలవ్యాకరణ గుప్తార్థప్రకాశిక" యను నామంబునఁ బరగుచున్నది—మూలగ్రంథమున నున్న సూత్రముల కెల్లను గరతలామలకంబుగా సోదాహరణ వివరణంబుతో నుండి యుదాహరణములయొద్ద సందర్భానుసారంబైన సూత్రము లమరంగా వ్యాకరణమందలి యుదాహరణముల ననుసరించిన మహాకవిప్రయోగంబులు తండోపతండంబులుగాఁ జూపఁబడి యాంధ్రలోకమున కత్యంతోపయోగకరముగాఁ దేజరిల్లుచున్నది. ఇందలి గుణాంశములను బూర్ణముగా నవియింప నావంటివాని కలవిగాదు. చదువరులే వానిని గ్రహింతురుగాక! ఈగ్రంథకర్తగారు కాళిదాసకృత మేఘసందేశమునకు నాంధ్రీకరణమగు పద్యకావ్యమును, సాత్త్విక బ్రహ్మవిద్యావిలాస నిరస మనుష్యోత్కర్ష సాధక సిద్ధాంత గ్రంథమునకుఁ గృత్యాద్యవస్థమైన వంశముక్తావళియును రచించిరి. మృదుమధురమైన యుభయభాషా కవితాధోరణి తమకుఁ బరిఢవిల్లుచున్నను వీరలు "శ్లో. శాస్త్రేషుహీనాః కవయోభవంతి । కవిత్వహీనాశ్చపురాణభట్టాః । పురాణహీనాః కృషికాభవంతి । భగ్నాః కృషేర్భాగవతాభవంతి" అను వచన న్యాయంబునఁ గవితా రచనయం దుత్సాహంబులేక వ్యాకరణ వేదాంతాది శాస్త్రపఠనంబునందే సమయంబు వినియోగించుచుందురు. పరిష్కృతంబున శిష్టు. కృష్ణమూర్తిశాస్త్రివిరచిత హరికారికావళికి నాంధ్రంబగు చిన్నసూరి కృత బాలవ్యాకరణంబునకుఁ దేటతెల్లమగు మాటలతో సామాన్య పండిత సాధ్యంబుగాని యీ వ్యాఖ్యాన మొనరించి తమ యనన్య సాధారణ సంస్కృతాంధ్రభాషా పాండిత్యమును సార్థక పఱుచుకొనుచు లోకంబున కమితోపకారం బొనర్చిన బ్రహ్మశ్రీ కల్లూరి వేంకటరామశాస్త్రిగారి పరిశ్రమంబునకు నెల్లరు విదులు కృతజ్ఞు లగుదురుగాక!!

మఱియు నీబాలవ్యాకరణంబు కృష్ణమూర్తిశాస్త్రులవారి హరికారికావళికంటెఁ బూర్వమందే యుద్భవిల్లినదని యీగ్రంథాంతమందలి

యుక్తులనుఖండించియు, వేఱుసాధనంబులను గనంబఱచియు నేరేని సమర్థించినయెడల వారికి శాస్త్రులవారును నేనును ననేక వందనాచరణంబులతోఁ గృతజ్ఞులమయి యిప్పటి యభిప్రాయంబు మార్చుకొందుముగాని కృష్ణమూర్తిశాస్త్రిగారి గ్రంథకర్తృత్వసమర్థనమునందే కేవలము నభినివేశముగలారముగాము. సత్యవాదమే సర్వశ్రేయోనువాదం బగుంగాత!!

N. B. రాజమండ్రి మునసబుకోర్టుఫైలు $\frac{239}{1911}$ అసలునంబరు వ్యాజ్యముంబట్టి రంగయ్యగారి వారసులకు సంజ్ఞాపరిచ్ఛేదాదిక్రియాపరిచ్ఛేదమందలి 85 సూత్రమువఱకు గుప్తాగ్రప్రకాశికా వ్యాఖ్యయందు శాస్త్రులవారితో జాయింటుహక్కున్నది. శేషించిన యావద్గ్రంథమందును కల్లూరి వేంకటరామశాస్త్రులవారికే కేవలమును స్వాతంత్ర్యమున్నదిగాని సుంకర రంగయ్యగారి వారసుల కింతమాత్రమును స్వాతంత్ర్యము లేదని యెఱుంగునది.

ఇట్లు గ్రంథకర్తగారి
ప్రియశిష్యుఁడు దేవరకొండ
21—9—15. జగన్నాథరావు బి. ఏ
టీచర్ మిస్సన్. ఏ.వి.యన్ కాలేజి
విశాఖపట్టణము.



గ్రంథమునకుగల స్వాతంత్ర్యవివరణము.

రాజమండ్రి మునసబుకోర్టు 239/1917 నంబరు దావాలో వ్యాజ్యము బట్టి సంజ్ఞాపరిచ్ఛేదము మొదలు క్రియాపరిచ్ఛేదము (86) వ సూత్రము వఱకు నీగ్రంథము కల్లూరి వేంకటరామశాస్త్రులవారికిని, ముంగర రంగయ్య వారసులకును జాయింటుహక్కై యున్నది. క్రియాపరిచ్ఛేదములోని (86) వ సూత్రము మొదలుకొని యావద్గ్రంథమును, మీదిభాగమును ముంగర రంగయ్య మృతినొందినతరువాత తయారుచేయబడినందున పై నంబరు వ్యాజ్యముప్రకారము కల్లూరి వేంకటరామశాస్త్రులగారికే ప్రత్యేకముగా స్వాతంత్ర్యము కలిగియున్నది.

శుద్ధపత్రిక. 25136 / 3373



పుటలు	పఙ్క్తి	తప్పు	ఒప్పు
2	22		"తాళు" — (సహింపు) ఇత్యాదిశబ్దముల సిద్ధికై వర్ణాంతరమైన 'ళ' కారము తెలుంగున నొప్పక తీరదు.
9	5	సులభ॥	సులభ !
14	3	సారూసప్య	సారూప్య
15	27	పీరము	పీఠము
19	24	రాకుండదటు	రాకుండుటు
23	28	యున్కిరిగో	యున్కిగోరి
37	24	నొందెన్నిపథ	నొందన్నిన్విధ
45	20	పరికారము	ప్రకారము
48	10	నలుఁగడ	చలుగడ
...	12	నలుఁగడ నలుంగడ	చలుగడ
...	12	రూపములుండ	రూపముండ
48	11	సంశ్లేషరూపము	సంశ్లేషబిందురూపములు
59	21	రూపంబుద్ధించి	రూపంబుసిద్ధించి
61	3	ధాతువులే	ధాతువే
...	15	కపింజిల	కపింజలా
74	22	ఆగమమువర్ణ	ఆగమమువువర్ణ
75	11	తుదియకార	తుదియుకార
79	10	కరణాల	కరణాల
86	29	అగును	అగును}
92	5	సత్త్ర	సత్త్ర

పుట	పఙ్క్తి	తప్పు	ఒప్పు
94	12	జి+అంత	జీ+అంత
97	24	పురుషోద	పృషోద
103	1	వానిచే జయింపఁబడి యిందుడ్రుఁడును	ఇంద్రునిచే జయింపఁ బడినవాఁడును ననియు
...	22	పక్షికర్తమైనపుడు "జయన్స" అనియు	—o—
125	5	కారైఆకారంబులకు రే ముందుకా	ఆ, ఈ, ఏ, లకు ముందున
140	29	ల	లర్థ
145	14	నలుఁగడలు	నలుగడలు
150	9	క్త్వార్థకాన్వయ	"ఉండి" అను క్త్వార్థకాన్వయ
151	24	అన్యార్థకం	అన్యాన్యార్థకం
166	17	ప్రతివిశేషణంబు	ఎల్లవిశేషణంబుల
173	6	బాహు	బహు
183	12	చతుర్థకము	చతుష్కము
...	13	షష్ఠికము	షట్కము
184	18	వాకము	వాక్యం
...	19	కల్లోలప్యం	కల్లోలపడు
187	17	రామలింగున	రామలింగునది
188	21	సుగాగసంబు	సుగాగసంబు
189	28	త్మన్	త్వన్
192	23	చోట	చోటు
212	19	లవాఁడు	కలవాఁడు
220	7	వు, సు	వు, రు, సు
226	29	బలుసాయాల్	బలుచాయాల్
232	22	బిమడని	బిముడని
236	7	సముదాయంబు సులభంబగు	సముదాయంబు తెలియ సులభంబగు
239	13	పెద్దబు	పెద్దలు

పుట	పఙ్క్తి	తప్పు	ఒప్పు
...	28	కర్మ్రంబుసందు	కర్మంబునందు
241	26	రేఫత కార	రేఫధ కార
...	27	సంయోగేగురు:	సంయోగేగురు
244	8	గడువిశిషుని	గడువిశిష్టుని
246	1	సిలచేద్ధాం	లచే సిద్ధాం
248	21	నువర్ణకస్థాన	నువర్ణస్థాన
257	1	......రి సూ-	సంస్కృతరిబానకు లఘూపధంబైన కించుకు పరంబగునపుడు గుణంబగు
259	5	స్వామర్థం	స్వార్థమం
260	16	డిత్వంబుసు	డిత్వంబున
261	25	కావిటదు	కావించు
279	22	విధియైస	విధియైన
...	29	లోకో	లోకోక్తి
280	4	రెుడుతప	రెుడుతన
281	21	నిరాంతకంబు	నిరాతంకంబు
286	14	నుసువర్తమాన	ననువర్తమాన
291	17	త్రిరా	త్రివ
294	6	పతిష్ఠిత	ప్రతిష్ఠిత
297	20	ధృష్టద్యుమ్నుఁ	దృష్టద్యుమ్నుఁ
...	27	దురీ	దుర్
...	26	స్వ	స్ర
298	19	డాచప్రిత్య	చ్విప్రిత్య
299	3	గతిసంజ్ఞా	గతిసంజ్ఞాశబ్ద
...	23	స్ఫుటీకరింపఁజేయు	స్ఫుటీకరించు
305	22	నుకారవిరోధి	నుకారమువిరోధి
321	18	సన్నచటుపా	సన్నచటు
339	7	లేకకడుగ	లేకడుగ

పుట	పఙ్క్తి	తప్పు	ఒప్పు
338	23	చేపఁబట్టె	చేకొఁబట్టెడు
343	22	ద్వరమును	వర్ణమును
...	26	భ్ఙంగయ	భంగము
346	21	భారతార్థమున నలఘు	భారతార్థమున లఘు
374	17	భ్యాగదోషంబు	భ్యాగమదోషంబు
378	5	ణ్యాద్భిష్మాది	ణ్యాద్భిష్మాది
380	5	నిపాంతం	నిపాతం
...	5	భూతబ్రికృతి	భూతప్రకృతి
382	5	గప్పత్యయము	గపప్రత్యయము
...	25	ఉపజా	ఉపజ్ఞా
387	17	శిష్టికుల	శిష్టికరణకుల
91	8	బిందులోపా	బిందులోపా
95	3	నావశ్యకము. అయ్యాది.	నావశ్యకము—ఇట్టి భావంబు ననే "ననువాః కరిష్యాదావను వాదే కథముదిత్వమితి చేన్న; వ్యాకరణాంతరే ఏషామువిత్సంజ్ఞకత్వేనా దోషాత్" అని యణుదిత్సూత్రశేఖరంబున శంకించుకొని వ్యాకరణాంతరం బిత్సంజ్ఞను విధించినట్లు సమాధానము వ్రాయఁబడినది—అయ్యాది.
398	20	11—12	12—13
407	6, 7	సల్పుఁజూచెడి	సల్పుచుండెడి
409	3	నేరున	పేరున



ఈవ్యాకరణములోవచ్చునట్టి గ్రంథముల వివరము.

గ్రంథకర్తలు.	గ్రంథసంకేతాక్షరములు.	గ్రంథములు పరిచ్ఛేదము లేక ఆశ్వాసముల సంఖ్య.)
తిమ్మకవి	అచ్చ. రా.	అచ్చతెనుగు రామాయణము (6)
అబ్బయ	అని	అనిరుద్ధచరిత్రము (5)
వేంకనార్యుడు	ఆంధ్ర	ఆంధ్రభాషార్ణవము. (3)
కృష్ణరాయలు	ఆము	ఆముక్తమాల్యద (6)
పాపరాజు	ఉ. రా.	ఉత్తరరామాయణము (8)
ఆడిదము సూరకవి	కవి. త. ల.	కవిసంశయవిచ్ఛేదము. తరంగము. లక్షణము
... ...	కవిజ	కవిజనరంజనము (3)
పింగళి సూరన్న	కళా	కళాపూర్ణోదయము (8)
మట్ల అనంతభూపాలుడు	కాకుత్థ్స	కాకుత్థ్సవిజయము (5)
మూర్తి	కావ్యా	కావ్యాలంకారసంగ్రహము. (5)
శ్రీనాథుడు	కాశీ	కాశీఖండము (10)
కుమారధూర్జటి	కృష్ణరా	కృష్ణరాజవిజయము (4)
మల్లన	చంద్ర	చంద్రభానుచరిత్రము (5)
వేంకటపతి	చంద్రా	చంద్రాంగదచరిత్రము (6)
పినవీరభద్రుడు	జై	జైమినిభారతము (8)
తిక్కనసోమయాజి	నిర్వ	నిర్వచనోత్తరరామాయణము (10)
తిమ్మకవి	నీలా	నీలాసుందరీపరిణయము. (3)
శ్రీనాథుడు	నై	నైషధము (8)
నారాయణకవి వేంకటనాథుడు }	పంచ	పంచతంత్రము.
కాకమానిమూర్తి	పాంచా	పాంచాలీపరిణయము (5)
రామకృష్ణకవి	పాండు	పాండురంగమాహాత్మ్యము. (5)

గ్రంథకర్తలు	గ్రంథసంకేతాక్షరములు	గ్రంథములు (పరిచ్ఛేదము లేక ఆశ్వాసములసంఖ్య)
ముక్కుతిమ్మన్న	పారి	పారిజాతాపహరణము (5)
పింగళి సూరన్న	ప్రభా	ప్రభావతీప్రద్యుమ్నము (5)
బ. సీతారామాచార్యులు	ప్రౌఢ	ప్రౌఢవ్యాకరణము
వాలేశ్వరుఁడు	భల్లా	భల్లాణచరిత్రము (5)
బమ్మెరబోతన	భాగ	భాగవతము (12)
కట్టూరి రంగరాజు	భాను	భానుమతీపరిణయము (4)
నన్నయభట్టాదులు	భార	భారతము (18)
భాస్కరాదులు	భాస్క	భాస్కరరామాయణము. (6)
అనంతుఁడు	భో	భోజరాజీయము (7)
అల్లసాని పెద్దన	మను	మనుచరిత్రము (6)
మారన	మార్క	మార్కండేయపురాణము (8)
మొల్ల	మొల్ల	మొల్లరామాయణము (6)
తెలగనార్యుఁడు	యయా	యయాతిచరిత్రము. (5)
రంగనాథుఁడు	రంగ	రంగనాథరామాయణము (6)
కోదండపతి	రస	రసమంజరి. (3)
తిమ్మకవి	రసి	రసికజనమనోభిరామము (7)
పింగళి సూరన్న	రాఘ	రాఘవపాండవీయము (4)
తిమ్మయ	రాజ	రాజశేఖరవిలాసము (3)
అయ్యలరాజు రామభద్రుఁడు	రామా	రామాభ్యుదయము (8)
మల్లన	రుక్మాం	రుక్మాంగదచరిత్రము (5)
తిమ్మయ	రుక్మి	రుక్మిణీపరిణయము (5)
ఎఱ్ఱాప్రగ్గడ	లక్ష్మి	లక్ష్మీనృసింహావతారము (నృసింహపురాణము) (5)
నందిమల్లన, ఘంట సింగయ	వరా	వరాహపురాణము (12)
రామరాజభూషణుఁడు	వసు	వసుచరిత్రము (6)

గ్రంథకర్తలు	గ్రంథసంకేతాక్షరములు	(గ్రంథములు పరిచ్ఛేదము లేక ఆశ్వాసములసంఖ్య)
కాత్యాయనుఁడు	వా	వార్త్తికము
జక్కన	విక్ర	విక్రమార్కచరిత్రము (8)
చేమకూర వేంకటనాథుఁడు	విజ	విజయవిలాసము (3) (సుభద్రాపరిణయము.)
కేతన (అభినవదండి)	విజ్ఞా	విజ్ఞానేశ్వరీయము (3)
వెన్నెలకంటి సూరన్న	వి. పు.	విష్ణుపురాణము (8)
బమ్మెరపోతన్న	వీర	వీరభద్రవిజయము (4)
శేషము వేంకటపతి	శశాం.	(తారా) శశాంకవిజయము (5)
గణపతిదేవుఁడు	శివ	శివయోగసారము (4)
కదిరీపతి	శుక	శుకసప్తతి (2)
మల్లారెడ్డి	షట్చ	షట్చక్రవర్తిచరిత్ర
... ...	షట్చ నల.	షట్చక్రవర్తిచరిత్రలోని నలచరిత్ర
యల్లన	షో	షోడశకుమారచరిత్రము (8)
కామేశ్వరుఁడు	సత్య	సత్యభామాసాంత్వనము (4)
తిమ్మయ	సర్వ	సర్వలక్షణసారసంగ్రహము
చేమకూర వేంకటనాథుఁడు	సా	సారంగధరచరిత్రము. (3)
అయ్యలరాజు నారాయణామాత్యుఁడు	హంస	హంసవింశతి (5)
ఎఱ్ఱాప్రగ్గడ	హరి. పూ.	హరివంశము పూర్వభాగము (9)
సోమనాథుఁడు	హరి. ఉ.	హరివంశము. ఉత్తరభాగము.
శంకరకవి	హరిశ్చం	హరిశ్చంద్రోపాఖ్యానము (5)
రామరాజభూషణుఁడు	హరి. న.	హరిశ్చంద్రనలోపాఖ్యానము. (5)

"బ్రహ్మశ్రీ కల్లూరి వేంకటరామశాస్త్రులవారికి............
తమ యుత్తరము గ్రంథము చేరినవి.

తమ గ్రంథము భాషకును లక్షణజ్ఞానమలవఱచుకొనఁగోరువారికి నత్యంతమావశ్యకమని నొక్కిచెప్పఁగలను. ఈగ్రంథప్రకటనముచే నాంధ్రలోకమునకు గొప్పయుపకారము చేసినవారైతిరి. ఇది యాంధ్రలోకమున సర్వత్రవ్యాపకము కలదియగుఁగాక.

తమరు సూచించిన 390–404 పుటలను జూచితిని. చిన్నయసూరి కృష్ణమూర్తి గ్రంథముల పౌర్వాపర్యములగుఱించి మీరువ్రాసినది పండితసాధ్యము యుక్తియుక్తముగానే యున్నది గాని యాదుసత్యమెంతమాత్రమో యను సందేహముమాత్రము నన్నుఁ బీడించుచున్నది."

ఇట్లువిన్నవించు,
భవద్విధేయుఁడు,

Madras,
1—5—1915.

వా. సుబ్బారావు,
Telugu Pandit, Presidency College.

I could duly go through a few portions of the stout volume "Balavyakarana Gupthartha Prakasika," most of which is tough study. I find that the author has brought to bear on the production of this great work his thorough mastery of the principles of Sanskrit Grammar and succeeded in impressing upon it the stamp of the monumental commentaries on Panini. It is a remarkable work giving ample proof of the author's deep scholarship, vast research, close reasoning and clear judgment.

MADRAS
10—6—15

(*Sd*) C. BHANUMOORTY,
Telugu Translater to Government

I have had the pleasure of going through Brahma Sri Kalluri Venkatarama Sastri Garu's commentaries on the well known Telugu Grammar Balavyakaranam by the late Paravastu Chinnaya Suri. Mr. Venkatarama Sastri is a Sanskrit and Telugu Scholar of repute and it augurs well for the future of the Telugu language that Pandits of his type should devote their time and learning for elucidating the laws of the language.

The commentaries are remarkable for elaborateness of exposition and wealth of illustration.

There may be difference of opinion on some of the points dealt with in the book but there can be no doubt that the way in which they are treated is learned and calculated to stimulate thought. The book will be highly useful to persons wishing to acquire a thorough understanding of the structure of the Telugu Language.

GUNTUR,
D 20-7-1915.

(*Sd*) J. RAMAYYA.

బ్రహ్మశ్రీ కల్లూరి వేంకటరామశాస్త్రిగారిచే రచియింపబడిన బాలవ్యాకరణ [illegible] వ్యాఖ్యానములు అత్యుత్కృష్ట మైనవి. ఇది మిక్కిలి [illegible] లోకమునకు మహోపకారకమైన గ్రంథము. దీని [illegible] మిక్కి[illegible] [illegible] గ్రంథము రచించుటకు సాధ్యమైనది. దీని సంస్కృతవ్యాకరణ [illegible] శాస్త్రములయందు పాండిత్య మిక్కిలిగా గలదు. [illegible] యున్నది.

చిన్నయసూరి సంస్కృతవ్యాకరణపాండిత్యము [illegible] బాలవ్యాకరణ లోని [illegible] మిక్కిలి [illegible] నున్నది.

రాజమండ్రి,
ది 4—10—15.

[illegible]
[illegible] పండితులు,
కస్తూరి శివశంకరశాస్త్రులు.

ncy College.

of the stout
most of
brought to
ugh mastery
eded in im-
ommentaries
proof of the
soning and

TY,
Government

శ్రీవేదమూర్తులయిన బ్రహ్మశ్రీ కల్లూరి వేంకటరమణశాస్త్రులుగారికి—

వేదము వేంకటరాయశాస్త్రి నమస్కారపూర్వకముగా విజ్ఞాపించుట:—ఉ॥ కు॥

యుష్మద్విరచితమై యుష్మత్ప్రసాదితమైన బాలవ్యాకరణవ్యాఖ్యా గ్రంథము చేరి చిరకాలమయినను అనారోగ్యకారణముచేత నాయభిప్రాయమును వెంటనే వ్రాయఁజాలనైతిని. ఇటీవల కొంచెమారోగ్యము కలుగుడు పూర్వభాగమును పరికించితిని. వ్యాఖ్య వైయాకరణసార్వభౌములయిన మీరు రచించినట్టిది ఎట్లుండవలయునో అట్లే యున్నది. ఒక్క "కాన" చోటందప్ప కడమయంతటను మీయభిప్రాయములను హృదయంగమములని యభినందించుచున్నాను.

ఉత్తరభాగమును చదువుటకు ఇంకను సజ్జుఁడనుగాక యున్నాను. చదివిన పిమ్మట విశేషము తోఁచినచో వ్రాసెదను. స్థాలీపులాకన్యాయముచేఁ జూడ నుత్తరభాగమును ఇట్లే సర్వసమంజసముగా నుండునని తలంచుచున్నాను.

అభిప్రాయము వ్రాయుటకు ఆలస్యముచేసినందులకు మన్నింపవలయును.

జ్యోతిష్మతీ ప్రెస్సు, ముఠాపేట,
16-10-15, నెల్లూరు.

ఇవ్వియ యనేకనమస్కారములు
(Sd) వేదము వేంకటరాయశాస్త్రి.

Dear Sir,

అనేకవందనములు. తాము దయాపూర్వకముగాఁ బంపిన "బాలవ్యాకరణగుప్తార్థప్రకాశిక" ను సమగ్రముగాఁ జదివి మిక్కిలి యానందించినాఁడను. వ్యాఖ్యానమెక్కడఁ జూచినను సంస్కృతవ్యాకరణమునందును తద్భాష్యములయందును మీకుఁగల యసాధారణపాండిత్యమును వెల్లడించుచున్నది. ఆంధ్రవ్యాకరణజ్ఞానము నలవరించుకొనఁ గోరువారికందఱికిని మీపుస్తకమత్యంతోపయుక్తమైనదనుటకు సందేహము లేదు. అయినను ప్రకీర్ణపరిచ్ఛేదావసానమునందు గ్రంథకర్తలవిషయమున మీరిచ్చినయభిప్రాయముతో నేనేకీభవింపఁజాలనందుకు చింతిల్లుచున్నాఁడను.

రాజమండ్రి,
ది 18—10—15

ఇట్లు, భవద్విధేయాప్తుఁడు,
కందుకూరి వీరేశలింగము,
(రావుబహద్దూరు.)

బ్రహ్మశ్రీ కల్లూరి వేంకటరామశాస్త్రులవారికి—

తమ బాలవ్యాకరణగుప్తార్థప్రకాశిక లక్షణపూర్వముల లక్ష్యముల నభ్యసింపఁ గోరువారికి నత్యంతావశ్యకము. ఆంధ్రభాషకు మహోపకారిణి. లోకమంతటఁ బఠనపాఠనలెసంగుఁ గాత.

ఈషద్భేదముగ సంస్కృతము గానున్న కృష్ణసూరి మహితపండిత ప్రౌఢకృతి యుస్వసంస్కృత గ్రంథమునకుఁ గొంతతెనుఁగనిన చిన్నయసూరి బాలవ్యాకరణము నుబూర్ణముగఁ జదివియారసితిని.

ప్రధానము బాలవ్యాకరణమున గుప్తార్థమిది. సమర్థుఁడయి, యాంధ్రశబ్దచింతామణినుక్తానుక్తదురుక్త చింతనమున నాంధ్రులకు మేలుచేసి, స్త్రీలకునగోప్యములు నర్థపిహితములునయి సగసములగు నధరోరోజాదిపదసధ్రీచీన యాంధ్రభాషయుపదేశింప రాదను నవీనమతములఖాడనికై బ్రహ్మయకీర్తి కింవదంతి మాపు నీయంశమున సమగ్రైకమత్యము నొందితిని.

విద్వద్విధేయుఁడు,

రాజమండ్రి,
ది 22—10—15.

ఆకుండి వ్యాసమూర్తిశాస్త్రి,
ఇపు డుపకృతివేతనముగొనుచున్న రాజమండ్రి ఆర్ట్సుకాలేజీ
సంస్కృతాంధ్రోపాధ్యాయుఁడు.

[ఇట్టి సజ్జనమండలంబనెడి నక్షత్రమండలంబుచేఁ బరివృతంబైన మదీయగ్రంథంబు ధ్రువకీర్తిం దొఱయుంగాత!]

క. వేం. శా.

దైవప్రార్థన.

క. శ్రీరాము నఘవిరాముని
బోరాములఁగెడపి యోముభూసుత్రామున్
ధారాధరసుశ్యాముని
ధారణిసుతనోముఫలముఁ దద్దయుఁగొలుతున్.

గురుస్తుతి.

క. అలనూర్టన్కాలెజీలో
పల మా కెల్లరకు నుభయభాషాగురువై
నలువగుకల్లూరికులో
జ్వాలవేంకటరామశాస్త్రిబ్రహ్మం దలఁతున్.

శ్రీరామాయనమః

గ్రంథకర్తృవంశావతారవర్ణనః

సీ. శ్రీరమ్యవిటపికాంతారసంతానాతి
శయసాంద్రితరభూమిసంవృతంబు
భూరిసౌరభయుక్తపుష్పావళీ
ఖేలదళినినాదార్భటీ విలసితంబు
వివిధరూపాన్వితవిహగతండోద్భవ
సుమనస్కరారావశోభితంబు
సకలదేశాయాతసాధుభక్తానీక
పూజితశివలింగరాజితంబు

గీ. సిద్ధసాధ్యాది ఖచర సంసేవితంబు
భూరిభవనాశకర శృంగభూషితంబు
పుణ్యజనలోక వాంఛా పరిపూరితంబు
వసుధ విలసిల్లు శ్రీశైలపర్వతంబు.

క. ఆపుణ్యశ్రీశైలము
దాఁపునఁ గల్లూరన బహుధర్మాచరణో
ద్దీపితవిప్రవరేణ్యకు
లోపేతం బగ్రహార మొంపు చెలంగున్.

అందు 'ధర్మపన్నాల'వారనఁగఁ దనరు
బ్రాహ్మణులవంశమునందు బొలుఁడగుచు
వెలసె వీరన్న యనునొక్కవిప్రతిలకుఁ
డబ్ధి వెలయించి పుట్టుమృగాంకుకరణి.

క. బాలుఁడు శమదమ సద్గుణ
జాలుఁడు నిగమాది వివిధ శాస్త్రార్థ శ్రీ
లోలుఁడు పశుపతిసేవా
ద్వేలుఁడు వీరన్నఁబోలు విప్రుఁడు గలఁడే? 4

ఉ. ధీరన బాలుఁడయ్యుఁ గడుఁబెద్దలయొద్దను విద్దెనేర్వఁగాఁ
జేరెను బట్టసంబునకుఁ జేరనఁ బోలనరాఖ్య మేల్మిగాం
ధారుపురంబు నయ్యెడ నుదారమనీషుఁడు మంగపేశుఁడన్
భూరమణీశుఁ డీతనిని బోషణఁజేసెను బుత్రుకై నడిన్. 5

సీ. మంగపేశునిసభా మండనులైనట్టి
విబుధోత్తములగొద్ద విద్యనేర్చె
నేయొజ్జలొద్దఁ దా నేవిద్దె గఱచెనో
యొరు లెఱుంగకయుండఁ దిరుగనేర్చె
వేదశాస్త్రపురాణ వివిధకళా
జాలములఁ దన కీడులే కలరుచుండె
విద్యాధికుఁడనని విజ్ఞవీగక నమ్ర
భావంబుతో నెల్లవారిఁగాంచె

గీ. వీరభద్రేశుచరణము ల్వీడక యెపుడు
రక్తిసేవించునేకాంతభక్తుఁడగుచు
నీఱు గవిసినమెఱయనినిష్ఫలోలెఁ
జెలఁగె వీరన్న జనము లచ్చెరువుఁగొంద. 6

శా. అంతం గొండొకవేళ నాపురికి బ్రహ్మానంద సామ్రాజ్య భా
స్వంతుండు న్నిగమాది సర్వసుకళా సంపూర్ణుఁడు న్నిర్మల
స్వాంతుండై నఘునేంద్రనామకపరివ్రాట్చంద్రుఁడే తెంచి భూ
కాంతుంజేరి తదీయపండితసభం గావింప వాంఛించినన్. 7

క. అప్పుడు మంగపదేవుం
డప్పురమునఁ బండితాళి నంతయు నొకచో
రప్పించి సభను గూర్పఁగ
నప్పావనమూర్తిఁ జూచి యాశ్చర్యమునన్. 8

చ. చదువులప్రోడవై యపరసారససంభవుఁ డోయనంగఁ బెం
పొదవి సమస్తవిద్యలను నుద్ధతి దిగ్విజయంబుఁ గొంచు నె
ల్లదిశలు చుట్టివచ్చుయతిలావు నెదుర్కొనఁ జాలరైరి సం
విదితఘనైక విద్యులయి పేర్వడుమంగపరెడ్డిపండితుల్. 9

మ. తన యాస్థానపుఁ బండితావళి ఘనేంద్రస్వామితో శాస్త్ర గో
ష్ఠిని సల్పందగఁ జాలకుంటకుఁ గడుం జింతించు నామంగపే
శునిఁ జేరం జని వీరనార్యుఁడనియెన్ సోమాభకీర్త్యాకరా!
నను మీరంపిన నెల్లవిద్యల ఘనేంద్రస్వామి మెప్పొందెదన్. 10

క. అని వీరన నెమ్మనమునఁ
దనవిద్యామహిమఁ జూపఁ దలఁచి యిది యంచున్.
ఘనకౌతుకమునఁ గోరఁగ
జనపాలుం డట మఱొక్కసభ గావించెన్ 11

సీ. అపుడు వీరన్న యాయతిశేఖరునితోడ
సకలశాస్త్రంబులఁ జర్చసలిపె
వేదార్థ మడిగిన వేదాంత సారమౌ
జీవేశతత్త్వంబుఁ జెలఁగ నుడివె
శాస్త్రార్థమును గోర షట్ఛాస్త్రములలోన
మేలైనయంశము లెల్లఁ బలికె
గౌతమీయంబునఁ గాణాదమునఁ బాద
రాయణసూత్రాళిఁ బ్రౌఢి నెఱపెఁ

గీ. గావ్య నాటకాలంకార ఘనసమస్త
శాస్త్రజాలంబులందలిసరణి యెల్లఁ
దెలిపె సభయందుఁ గరతలామలకముఁగను
బండితావళి మెచ్చి సెబాసనంగ. 12

క. అంతట యతివరుఁ డోహో!
యింతటి విద్యాసమర్థుఁ డిచ్చటఁ గలఁడా!
వింతయ్యె నింకనాతోఁ
బంతముఁ బూనంగవలయుఁ బ్రజ్ఞాశక్తిన్. 13

సీ. షణ్మాసములతిథుల్ సర్వంబు నొకపరి
చూచి వచింతునే చోద్యమెసఁగఁ
నట్లొనర్పఁగ నీకు నలవియే! యనిపల్క
సంవత్సరపుఁదిథుల్ నరవి నొక్క
మాఱు చూచియె వాని మరలవచించెద
ననుచు వీరన్న తా నానతిచ్చె
నంత నబ్బురపడి యతిచంద్రుఁ డుల్లసే
యంగవలెఁన వీరన్నయప్రశు

గీ. పోలవరధారణీశుఁ డద్భుతమునొంద
విబుధలోకంబు నయనము ల్విప్పిచూడ
నేకవర్షపుఁ దిథులఁ బల్వఁక నుడివి
తన యశేషసుధీమాహాత్మ్యంబుఁ జూపె. 18

చ. అది గని సంయమీంద్రుఁ డహాహ! పులిమీఁదనుబుట్టయయ్యెనీ
సదమలబుద్ధిశాలియని సన్నుతిఁ జేయుచు దిగ్జయంబునం
దొవవినగండపెండెరము నొయ్యన వీరనయంఘ్రిఁగట్టె న [గనె.
మ్మదమున 'నన్నుఁ గెల్చితి'ని భూపతియుబ్బును మిన్నుముట్టఁ

మ. జనలోకాధిప! యీ వాదకాగ్రణుండు పరిజ్ఞాశక్తి వీక్షింపఁగా
తనమహాసంబున ధారణాప్రభావము మేధాదక్షిణామూర్తియై
కనుపట్టున్ సభకిట్టియుత్తముఁ డలంకారంబుగా నుండ నే
ఘనపుణ్యంబును జేసితివో! కద! ప్రాగ్జన్మంబునం దిమ్మహిన్ 16

క. అని, మనుజాధిపుతోడను
వినిపించి యతీంద్రుఁ డరిగెఁ బిదప నంతన్
ఘనవిబుధులు మ్రొక్కిరి పా
వనమగు పట్టసపు వీరభద్రుండను మున్ 17

వ. అంత, నామహాంగపథరాకాంతుం డమందానంద కందళితహృదయారవిందుండై యాభాస్కరేంద్రుండు దిగ్విజయంబొనరించిన ఘనేంద్రుని, జయించుటఁ బరిజాచయంబునకుం దెలుప నాతని నొక్క గంధసింధు, రంబునం దధిరూఢుం జేసి రాజమార్గంబున నిజసౌధమునకుం దోడ్కొని, పోవుచుండ, 18

సీ. పుడమిని నుద్భవమొందు బుధవరేణ్యుల కెల్ల
భూషణంబగు పుణ్యపురుషుఁ డితఁడె
ఘనఘనేంద్రసన్మణిక లెల్లఁ గడకొత్తి
ఖ్యాతిఁ బొందిన కళాకాంతుఁ డితఁడె
సర్వసంపూజ్యమౌ సద్గుణావళి కెల్ల
స్థానమై పొడమిన ధన్యుఁ డితఁడె
మంగళవేషుని కీర్తి మచ్చ నొందక యుండ
వెలయునట్లాచరించు వీరుఁ డితఁడె 19

గీ. సకలజనసేవ్యమగు పట్టసమ్మునందు
వీరభద్రేశ్వరుని యవతార మితఁడె
యనుచు నుతియించు జనముల హర్షకలిత
భాషణంబులు వినఁబడెం బ్రబలమగుచు, 20

దైవప్రార్థన.

క. శ్రీరాము నఘవిరాముని
ఘోరాములఁగెడపి మోముభూసుతాప్రేమున్
ధారాధరసుశ్యాముని
ధారణిసుతనోముఫలముఁ దద్దయుఁగొలుతున్.

గురుస్తుతి.

క. అలనూర్టనకాలెజీలో
పల మా కెల్లరకు నుభయభాషాగురుడై
నలువగుకల్లూరికులో
జ్వాలవేంకటరామశాస్త్రిబ్రహ్మం దలఁతున్.

శ్రీరామాయనమః

గ్రంథకర్తృవంశావతారవర్ణనం

సీ. శ్రీరమ్యవిటపికాంతారసంతానాతి
శయసాంద్రితరభూమిసంవృతంబు
భూరిసౌరభయుక్తపుష్పావళీ
ఖేలదళినినాదార్భటీ విలసితంబు
వివిధరూపాన్వితవిహగతండోద్భవ
సుమనస్కారారావశోభితంబు
సకలదేశాయాతసాధుభక్తానీక
పూజితశివలింగరాజితంబు

గీ. సిద్ధసాధ్యాది ఖచర సంసేవితంబు
భూరిభవనాశకర శృంగభూషితంబు
పుణ్యజనలోక వాంఛా పరిపూరితంబు
వసుధ విలసిల్లు శ్రీశైలపర్వతంబు.

క. ఆపుణ్యశ్రీశైలము
దాపునఁ గల్లూరన బహుధర్మాచరణో
ద్దీపితవిప్రవరేణ్యుకు
లోపేతం బగ్రహార మొంపు చెలంగున్.

గీ. అందు 'ధర్మపన్నాల'వారనఁగఁ దనరు
బ్రాహ్మణులవంగసమునందు బొలుఁడగుచు
వెలసె వీరన్న యనునొక్కవిప్రతిలకుఁ
డబ్ధి వెలయించి పుట్టుమృగాంకుకరణిఁ.

క. బాలుఁడు శమదమ సద్గుణ
జాలుఁడు నిగమాది వివిధ శాస్త్రార్థ శ్రీ
లోలుఁడు పశుపతి సేవా
ద్వేలుఁడు వీరన్నఁబోలు విప్రుఁడు గలఁడే? 4

ఉ. వీరన బాలుఁడయ్యుఁ గడుఁ బెద్దలయొద్దను విద్దెనేర్వఁగాఁ
జేరెను బట్టసంబునకుఁ జేరువఁ బోలవరాఖ్య మేల్జమీం
దారుపురంబు నయ్యెడ నుదారమనీషుఁడు మంగపేశుఁడన్
భూరమణీశుఁ డీతనిని బోషణఁజేసెను బుత్రుకై నడిన్. 5

సీ. మంగపేశునిసభా మండనులైనట్టి
విబుధోత్తములయొద్ద విద్య నేర్చె
నేయొజ్జలొద్దఁ దా నేవిద్దె గఱచెనో
యొరు లెఱుంగకయుండఁ దిరుగ నేర్చె
వేదశాస్త్రపురాణ వివిధకళా
జాలములఁ దన కీడులే కలరుచుండె
విద్యాధికుఁడనని విఱ్ఱవీగక నమ్ర
భావంబుతో నెల్లవారిఁ గాంచె

గీ. వీరభద్రేశుచరణము ల్వినుచ కెపుడు
రక్తిసేవించునేకాంతభక్తుఁడగుచు
నీఱు గవిసిన మొఱయనినిప్పువోలెఁ
జెలఁగె వీరన్న జనము లచ్చెరువునొంద. 6

శా. అంతం గొండొకవేళ నాపురికి బ్రహ్మానంద సామ్రాజ్య భా
స్వంతుండు న్నిగమాది సర్వసుకళా సంపూర్ణుఁడు న్సత్క్రతుల
స్నాతుండై ఘనచంద్రనామకపరివ్రాట్చంద్రుఁడే తెంచి భూ
కాంతుం జేరి తదీయపండితసభం గావింప వాంఛించినన్. 7

క. అప్పుడు మంగపదేవుం
డప్పురమునఁ బండితాళి నంతయు నొకచో
రప్పించి సభను గూర్పఁగ
నప్పావనమూర్తిఁ జూచి యాశ్చర్యమునన్. 8

చ. చదువులపోఁడవై యపరసారససంభవుఁ డోయనంగఁ బెం
పొదవి సమస్తవిద్యలను నుద్ధతి దిగ్విజయంబుఁ గొంచు నె
ల్లదిశలు చుట్టివచ్చుయతిలావు నెదుర్కొనఁ జాలరైరి సం
విదితఘనైక విద్యలయి పేర్వడుమంగపరెడ్డిపండితుల్. 9

మ. తన యాస్థానపుఁ బండితావళి ఘనేంద్రస్వామితో శాస్త్ర గో
ష్ఠిని సల్పందగఁ జాలకుంటకుఁ గడుం జింతించునామంగపే
శునిఁ జేరంజని వీరనార్యుఁడనియెన్ సోమాభకీర్త్యాకరా!
నను మీఁరంపిన నెల్లవిద్యల ఘనేంద్రస్వామి మెప్పొందెదన్. 10

క. అని వీరన నెమ్మనమునఁ
దనవిద్యామహిమఁ జూపఁ దలఁచి యిది యంచున్.
ఘనకౌతుకమునఁ గోరఁగ
జనపాలుం డట మఱొక్కసభ గావించెన్ 11

సీ. అపుడు వీరన్న యాయతిశేఖరునితోడ
సకలశాస్త్రంబులఁ జర్చసలిపె
వేదార్థ మడిగిన వేదాంత సారమౌ
జీవేశతత్త్వంబుఁ జెలఁగ నుడివె
శాస్త్రార్థమును గోర షట్శాస్త్రములలోన
మేలైనయంశము లెల్లఁ బలికె
గౌతమీయంబునఁ గాణాదమునఁ బాద
రాయణసూత్రాళిఁ బ్రౌఢి నెఱపెఁ

గీ. గావ్య నాటకాలంకార ఘనసమస్త
శాస్త్రజాలంబులందలి సరణి యెల్లఁ
దెలిపె సభయందుఁ గరతలామలకముగను
బండితావళి మెచ్చి సెబాసనంగ. 12

క. అంతట యతివరుఁ డోహో!
యింతటి విద్యాసమర్థుఁ డిచ్చటఁ గలఁడా!
వింతయ్యె నింకనాతోఁ
బంతముఁ బూనంగవలయుఁ బరిజ్ఞాశక్తిన్- 12

సీ. షణ్మాసములతిథుల్ సర్వంబు నొకపరి
చూచి వచింతునే చోద్యమెసఁగఁ
నట్లొనర్పఁగ నీకు నలవియే! యనిపల్క
సంవత్సరప్రదిథుల్ నరవి నొక్క
మాఱు చూచియె వాని మరలవచించెద
ననుచు వీరన్న తా నానతిచ్చె
నంత నబ్బురపడి యతిచంద్రుఁ డుల్లసే
యంగవలెన వీరన్నయప్రభు

గీ. పోలవరధారణీశుఁ డద్భుతమునొంద
విబుధలోకంబు నయనము ల్విప్పిచూడ
నేకవర్షపుఁ దిథులఁ బఠించె నుడివి
తన యశేషసుధీమాహాత్మ్యంబుఁ జూపె. 13

చ. అది గని సంయమీంద్రుఁ డహాహా! పులిమీఁదనుబుట్టయయ్యెనీ
సదమలబుద్ధిశాలియని సన్నుతిఁ జేయుచు దిగ్జయంబునం
దొనవినగండపెండెరము నొయ్యన వీరనయంఘ్రిఁగట్టె న [గన్.
మ్మదమున నన్నుఁ గెల్చితని భూపతియుబ్బును మిన్నముట్టఁ

మ. జనలోకాధిప! ఘనాధరాధరుఁడు ప్రజ్ఞాశక్తి వీక్షింపనూ
తనమూలంబున ధాత్రిభారమును మేదాదక్షిణామూర్తియై
కనుపట్టన్ సభక్తియుక్తముఁ డలంకారంబుగా నుండ నే
ఘనపుణ్యంబును జేసితీవొ! కద! ప్రాగ్జన్మంబునం దిమ్ములన్ 16

క. అని మనుజాధిపుతోడను
వినిపించి యతీంద్రుఁ డరిగె వీరిన క్రంతన్
ఘన విబుధులు మ్రొక్కిరి ప్రా
వన మగుపట్టనపువీరభద్రుండను చున్ 17

వ. అంత నామంగపథరాకాంతుండమందానంద కందళితహృదయారవిం
దుండై యాభూసురేంద్రుం డు దిగ్విజయంబొనరించిన ఘనేంద్రుని
జయించుట బ్రజాచయంబునకుం దెలుప నాతని నొక్క గంధసింధు
రమునం దధిరూఢుం జేసి రాజమార్గంబున నిజసౌధమునకుం దోడ్కొని 18
పోవుచుండ,

సీ. పుడమిని నుద్భవ మొందుబుధవరేణ్యుల కెల్ల
భూషణంబగుపుణ్యపురుషుఁ డితఁడె
ఘనఘనేంద్రసాహ్వయికల కెల్లఁ గడకొత్తి
ఖ్యాతిఁ బొందినకళాకాంతుఁ డితఁడె
సర్వసంపూజ్యమౌనసద్గుణావళి కెల్ల
స్థానమై పొడమినధన్యుఁ డితఁడె
మంగళ పేశలకీర్తి మచ్చొందకయుండ
వెలయునట్లొనరించువీరుఁ డితఁడె 19

గీ. సకలజన సేవ్యమగు పట్టనమునఁ దనరు
వీరభద్రేశ్వరుని యవతార మితఁడె
యనుచు గణుతించు జనముల హర్షకలిత
భాషణంబులు విన్నంతఁ బ్రబలమగుచు, 20

క. అంతట వీరన నాభూ
కాంతుండు సదనంబుఁ జేర్చెగౌరవమొప్పన్
వింతగుమణిమయభూషా
సంతతిఁ జీనాంబరాళిఁ జాలనొసంగెన్ 21

గీ. అన్ని సమపాయములు గల్గినగ్రహార
మొండు పంటలంతి సర్వోచ్చగాఁగ
వీరభద్రపురంబను పేరొసంగి
దానమిడె వీరభద్రావతారుఁడనుచు 22

సీ. పదఁపడి వీరన్న బ్రహ్మచర్యంబును,
విడిపింపఁ గోరి యాపుడమిఱేఁడు
తనసభాస్థలిఁ గల్గుఘనపండితులలో
న వగ్రిగణ్యుండగునతనియనుఁగుఁ
గూతు భద్రను రూపగుణవంతురాలిని
వీరన్నకిప్పించి పెండ్లిసేయ
నెంచి ముహూర్తంబు మంచిది పెట్టించి
వీరన్నపై పున వియ్య మంది

గీ. బ్రాహ్మణోత్తములెలమి దీవనల నిడఁగ
సకలయాచకనికరంబు సంతసింపఁ
బెండ్లి యొనరించెఁ బ్రియమునుగుపింపుమిఘు
నఖిలజనములు దన్నునౌరా! యనంగ 24

వ. అంతఁ గాలక్రమంబున వీరభద్రబిరుదం బొందిన వీరవిటుభూపపత్నీ
రత్నంబు పుష్పవతియై భర్తృగృహంబుఁ బ్రవేశించి. 25

చ. వినయముఁ బేర్మి సంపదయు విశ్రుతనిర్మలకీర్తి పుణ్యవ
ర్తనముఁ గృపాంతరంగమును దానము భోగదృఢానురాగమున్

జనవును గల్గి భర్తకనుసన్నమెలంగెసుభద్రకాంత త
న్ననయముఁదోడికాంతలుప్రియంబున మెచ్చుచుఁజెల్మిసేయఁగన్.

సీ. ఈవిప్రునకు నిట్టియింతి చేకూఱుట
బహుజన్మకృతతపఃఫలముగాదె!
యీసతీమణికిట్టి హృదయేశుఁడౌదవుట
తొలిబామునోములఫలముగాదె!
యీభవ్యగుణునకు నిట్టియుత్తమురాలు
సతియౌట చిరపుణ్యసరణిగాదె!
యీపుణ్యచారిత్రి కిట్టిధర్మాత్ముండు
మగఁడౌట ఘనదానమహిమగాదె

గీ. యనుచు జనములు బొగడంగ ననవరతము
నొండొరుల కనురాగంబు నిండికొనఁగ
వీరనార్యుఁడు పత్నియు వివిధగతుల
నతులసౌఖ్యాంబునిధి నోలలాడుచుండ. 25

శా. అష్టైశ్వర్యములొక్కచోట ధరలో నావిర్భవంబొందెనాఁ
దుష్టింజెందఁగ మంగపేశ్వరుఁడు సంతోషింప బంధుల్ మనో
భీష్టంబౌతనయాష్టకంబుఁ గని రుర్వీదేవతాదంపతుల్
స్పష్టాదార్యులఁ బుణ్యమూర్తుల లసచ్చంద్రప్రభాకీర్తులన్. 26

క. అష్టాశాపతులో! మఱి
యష్టసుసిద్ధివ్రజంబొ! యష్టవసువులో!
అష్టాశాకరులో! యన
నష్టభ్రాతలు చెలంగి రష్టవిభూతిన్. 27

క. వీరలలో నొక్కొక్కరి
కారయ జన్మంబు నొంది రష్టతనూజుల్

జనవును గల్గి భర్తకనుసన్న మెలంగెడుభద్రకాంత త
న్ననయముఁదోడికాంతలుప్రియంబున మెచ్చుచుఁజెల్మిసేయఁగన్.

సీ. ఈవిప్రునకు నిట్టియింతి చేకూఱుట
బహుజన్మసుకృతతపఃఫలముగాదె!
యీసతీమణికిట్టి హృదయేశుఁడొదవుట
తొలిబామునోముల ఫలముగాదె!
యీభవ్యగుణునకు నిట్టియుత్తమురాలు
సతియౌట చిరపుణ్యసరణిగాదె!
యీపుణ్యచారిత్రి కిట్టిధర్మాత్ముండు
మగఁడౌట ఘనదానమహిమగాదె

గీ. యనుచు జనములు బొగడంగ ననవరతము
నొండొరుల కనురాగంబు నిండికొనఁగ
వీరనార్యుఁడు పత్నియు వివిధగతుల
నతులసౌఖ్యాంబునిధి నోలలాడుచుండ. 25

శా. అష్టైశ్వర్యములొక్కచోట ధరలో నావిర్భవంబొందెనాఁ
దుష్టింజెందఁగ మంగపేశ్వరుఁడు సంతోషింప బంధుల్ మనో
భీష్టంబౌ తనయాష్టకంబుఁ గని యుర్వీదేవతాదంపతుల్
స్పష్టౌదార్యులఁ బుణ్యమూర్తుల లసచ్ఛంద్రప్రభాకీర్తులన్. 26

క. అష్టాశాపతులో! మఱి
యష్టసుసిద్ధిప్రజంబో! యష్టవసువులో!
అష్టాశాకరులో! యన
నష్టభ్రాతలు చెలంగి రష్టవిభూతిన్. 27

క. వీరలలో నొక్కొక్కరి
కారయ జన్మంబు నొంది రష్టతనూజుల్

వాసిష్ఠ వర్ణ్య పరంపర
వారిని నిర్మలత కవచి సంతసము నొందెను. ౨౮
ఇల్లు శాఖోపశాఖలై యునగునంత
ముసలి ధర్మంబాలలవారినిచూడు
వినిమయం గృహా సౌయుక్త పినాద్యు
పెరుగు దేరి గృహోద్యమంబు. ౨౯
గృహస్థాశ్రమ సంతోషము నానావిధ విస్తరించి చూచి శ్రీ రామలింగయు
రామలకతి మన శుభకార్యంబుల శీల్ప సంగీతాయంబు
సందర్శి బుద్ధిమంతు లెవరింబుడు గనవిశ్వసించుబు నుయుంది
యున్నప్రాసి, చకితేరి, యుతు త్రివిధకామంబుల చికల్పాని
ని రేణిల్లు జేసి రెయుంగనుగలును బుద్ధి పుణ్యంబుల సంబంధంబు
దారిలి శుభప్రాప్త్యంబులు సర్వత్ర మహోత్సవంబు జేసి. అందు
ప్రత్యేకి పంగివేబుట. ౩౦
సకలాంచపెంగ గమానధానియుమ బాహ్యశోభితమానధ
సారిటంత్రిక్షుయు ధారీశాయనుమ గృహమంగలును నాగంటమ
సుగ్రీవరావణసుర గిల్పభూరుహాయుట భంగబాగ్య సమంతుంబంతద్విగు
బక దేవాగ్ని సంపత్ సౌగంధికములు రామనవ్యయ యుష్పం గనుగా.
శ్రీరాము సార్వభౌమధా
సార్వరాధిని పరిమళిపు నె యుండగానుగాన్ని
రాయం దశికి బాధ్యము
సుప్రసిద్ధిగ ధన్యత్వము పనకోమయుల్లే. ౩౨
అన్న పి సిద్ధిగ దశమంబు. ౩౩
తాత్కాలికము మానవుల సోమానధాని
కష్టము చేసినిర్మల దయతో కీయు
మొగి గుణాత్రయు మిట్లు మూర్తిభవసు వహా

బాలుసారు సుతుల ముఫ్వురను గనియెఁ

దనయందు వాత్సల్య తత్పరుండై యెదన్

గౌరీ రమణుఁ డెప్డుఁ దారసిల్ల

నవని యథాకీర్తి న్యాయంబునం దాను

గౌరీ రమణుఁ డన్న పేరఁ బరఁగెఁ 34

ఆ. వె. బుడమిఁ దనకు మరలఁ బుట్టువు లేకుండ

భక్తిఁ జేసియుండె భర్గపదము

విపులపుణ్యమూర్తి వీరేశ్వరాఖ్య దీ

క్షితుని నెనయువారె? యితర నరులు. 35

ఉ. పూత చరిత్రుఁ డీక్షితుని పుత్రులలోపల నగ్రజన్ముఁ డు

గ్రాతనుతేజుఁడున్ లసదుదార గుణుండును నప్రతిగ్రహ

ఖ్యాతుఁడు సంస్కృతాంధ్ర సరసార్థ గతిశ్రుతిపేయమాధురీ

వ్యాతతవాగ్గభీరుఁ డిలయందును వేంకటశాస్త్రి పేర్వడెన్. 36

చ. క్షితిసుతఁ గొన్న రామనృపశేఖరు పోలిక శీలగోత్ర రా

ట్సుత వరియించినట్టి పురసూదనుభంగిఁ గులీనసద్గుణాం

కితశుభలక్షణాంగి యను కీర్తిని గాంచుటఁ గామసోమదే

వ్యతిశయితాఖ్య కన్యయగు నాసతి వేంకటశాస్త్రి సేకొనెన్.

సీ. పతిభక్తియందు నీసతి యరుంధతితోడ

సాయుజ్యమొందఁగాఁ జాలుచుండు

సూనృతోక్తులయందు సుదతి భారతితోడఁ

సరసోక్తులాడఁగాఁ బరఁగుచుండు

సౌభాగ్య మహిమ నీచాన యంబికతోడఁ

సరి బేసులాడఁగాఁ జాగుచుండు

చిర సంపదలయందుఁ దరుణి యిందిరతోడ

వియ్యంబు నందఁగా వెలయుచుండు 37

గీ. సరసగ నిలువురు విద్వల జనసయగుచు
నలరు వేంకటశాస్త్రి యర్ధాంగి కాను
సోమదేవమ్మ యనియెడు సతిమిన్న
కుసుమయగుచు రెక్కసి యుదివిలెల్ల. 38

కం. ఇల నీసతికిని బతికిని
గల సంతతియగుచు సగ్రగణ్యుండు గోపా
లలనాపతి సీసకుండు
జ్వల వేంకటరామశాస్త్రి బిరుదాఢ్యుండగున్. 39

సీ. భవ్య గీర్వాణాంధ్ర భాషాసముల్లస
త్సాహిత్య కవితా విశారదుండు
స్కంధ త్రియాన్విత జ్యోతిశ్శాస్త్రలయాను
వరరుచి మిహిరాదుల్ బ్రబలు బుధుండు
సర్వసాముద్రిక శాస్త్రప్రసముల్లసత్
పాండితీ నిర్భర మానసుండు
వేదాంత సిద్ధాంత విపుల ధర్మాగమ
శాస్త్రార్థపరిచిత స్వాంతయుతుడు 40

గీ. రాజరాజేంద్రనగర విరాజమాన
రాజకీయోద్యోగాలేక రాజమాన్య
జనపుకవ్యాలి కుభయభాషాగురుండు
రమణ విలసిల్లు వేంకటరామశాస్త్రి. 41

సీ. తన విద్య లవనినార్థిగి తీర్చిదిద్దెనెట్లు
తెల్వందగిన నెవ్వి నేమి మహిమ
తన కవ్యజీవితమంతయు తీర్ణమగునెట్లు
బంధు మిత్రుల గౌరవమ్ము పెంపు
తన గృహస్థత్వంబు ఘనత నొందెనెట్లు

దార పుత్రాదులం దనుపం జూచు
దన జన్మ మిలలోన ధన్యం బయగునట్టు
లబ్బురంబగుభక్తి హరునిం గొల్చె 42

గీ. మహితగురుజనాచారసమన్వితుండు
సతత సద్గ్రంథ పఠన వాంఛాయుతుండు
నిరత హృదయస్థితైకపత్నీవ్రతుండు
జగతినొప్పు వేంకటరామశాస్త్రి వరుండు.

కం. శ్రీహరి లక్ష్మీదేవిని
మోహమున వరించినట్లు పూరితసంప
ద్దేహిని లక్ష్మీసతి నా
ద్వాహంబై వెలయు నితం డపారప్రేమన్.

వ. అప్పుణ్యసతీతిలకం బెట్టిదనిన—

సీ. ఈయింతి పతిభక్తి నెల్లకాంతాళికి
నాచార్య యనందగి యవని మెఱయు
నీతన్వి యౌదార్య మెల్లబాంధవులకు
నమృతసంధానమై యలరుచుండు
నీచాన సౌజన్య మెల్లమాపటుకును
గన్నులపండువై కానిపించు
నీరామమందిరంబే యన్నపూర్ణాంబి
కారామభూమియై యడరుచుండు

గీ. యనుచు లోకులు తన్నెప్డు వినుతిసేయ
నమలకులజాత తిరుశేకులావతంస
మగుచు సౌభాగ్యసంపద ననవరతము
నలరు వేంకటరామ వామాంగలక్ష్మి.

కం. ఈరమ్యదంపతులకుఁ గు
మారులు నల్వురును బ్రకటమంజులరూప
స్ఫారులుఁ గొమరితలిద్దఱు
ధారణి జనియించి రతుల దానఫలమునాఁ. ౪౯

వ. అట్టి యపత్యవర్గంబులోఁ దేజరిల్లువేంకటవీరసుబ్రహ్మణ్యుండను నతం డసమానరూపరేఖావిలాసుండును నమేయసద్గుణగణగరిష్ఠుండును నత్యంతధిషణాఘనుండునునై పదునాలుగు వత్సరంబుల ప్రాయంబుగలిగి

మ. భగవద్భక్తి రసానుభూతి నపరప్రహ్లాదుఁడున్ బుద్ధిసూ
క్ష్మగతింజేసి తలంపఁగా వరరుచిఖ్యాతిం గనుంగొన్నశ్లా
ఘ్యగుణుండున్ బితృవాక్యపాలనపరుండా బాలుఁడొం డెన్ ధ్రువో
ద్ధవగతి న్వేంకటవీరపూర్వపద సుబ్రహ్మణ్యనామాహ్వయుఁడై.

కం. ఏతత్సుత శేఖరునకు
తనాతనుగుణాకరునకు నవిరతధిషణో
పేతునకుచితాచరణవి
నీతున కగజాపతిపద నిష్ఠితమతికిన్. ౫౦

కం. సంతత పితృభక్తియుత
స్వాంతునకున్ సఖిసతీర్థ్యబాలాదృతధీ
మంతునకున్ నిర్మలహృ
చ్ఛాంతునకున్ సద్యశోనిశాకాంతునకున్. ౫౧

కం. పావనలక్ష్మీదేవీ
శ్రీ వేంకటరామశాస్త్రి హృద్గణ్యునకున్
శ్రీ “వేంకటవీరసు” పద
భావితనామంబుగల్గు “బ్రహ్మణ్యు” నకున్. ౫౨

వ. శాశ్వతపుణ్యలోకసిద్ధ్యర్థం బాతని దివ్యనామం బీధాత్రీతలంబున విలసిల్లంగోరి జనకుండు స్వవిరచితంబైన “బాలవ్యాకరణగుప్తార్థప్రకాశిక”

యనునాంధ్రవ్యాకరణగ్రంథం బీజ్యేష్ఠపుత్రశేఖరుని పరిచర్యాఋణంబుం దీర్చుటకై కృతిగాఁగ నర్పించెంగావున నీబాలచంద్రుండు శరచ్చంద్రచంద్రికా సాంద్రంబగుపరిశుద్ధయశోరూపంబుతో నిహపరలోకంబుల వర్ధిల్లి తేజరిల్లుంగావుత !

ఇట్లు
గ్రంథకర్తగారిప్రియశిష్యుఁడు
దేవరకొండ జగన్నాథరావు బి. ఎ.
టీచర్, మిస్సస్, ఎ.వి.యన్. కాలేజీ
విశాఖపట్టణం.

విశాఖపట్టణం.
16—1—15

—*గ్రంథారంభమందలి మంగళాదికము. *—

మ. మనుపంజాలుదువీవు మాతృపితృతై మమ్మర్ధనారీశమూ
ర్తిని విశ్వంబుసృజించి ప్రోచియును బేర్మిన్ "నేహ నానాస్తికిం
చన" యన్నట్టి శ్రుతిప్రకారమున నీజాగ్రల్లలాటంతపా
క్షిని దున్మాడెదుసాక్షినీకెరఁగుదున్ శ్రీకోటిలింగేశ్వరా ! ౧

(మద్రచిత కోటిలింగేశ్వరశతకస్థపద్యంబు)

శ్లో. వందే కుమారవినర్యౌ రిహ కామసోమౌ
దేవ్యంబికాం జనకవేంకటశాస్త్రివర్యమ్
యా సార్వమంగళగుణా యక ఉగ్రతేజాః
కౌండిన్యగోత్రరజతాద్రివతంసభూతౌ. (మాతాపితృవందనము)

కం. తనయుఁడ జాతూకర్ణికిననియుత్తరరామచరిత నంబాస్మరణన్
"జనకునకుమాతదశగుణ"మనువిధిఁ దెల్పుభవభూతినోఁ బలఁ దాల్తున్.

(శ్లో. "పితుర్దశగుణం మాతా । గౌరవేణాతిరిచ్యతే" యను స్మృతిప్రకారంబున మహావీరచరితమందుంబలెఁ గాక యుత్తరరామచరితనాటకమందు నొక్కతల్లినే తలంచిన భవభూతికవికి నమస్కారమని భావము)

మ. ప్రథితాస్మాకసగోత్రులై తమరుసూర్యాచంద్రులన్ నాన్ దయా
గ్రంథితంబౌమతితోడ సముచితకళాప్రాప్తున్నుంజేయ ప్ర
త్యథమందుంతు నృసింహదీక్షితు మహాభాష్యాబ్ధిబంధున్ గురున్
బృథుమేధాస్వసాంగ వేదపురుషు న్వీరావధానిఁ గురున్. ౪

(స్వవంశస్థగురువందనము.)

ఆర్యాగీతిః॥ భూయస్సుగురూ వీరా। వధాని నరసింహదీక్షితౌ ధ్యా
తా౽వ। క్రియతే సా గుప్తార్థప్రకాశికా హరికారికాంధ్రోక్తిః॥—(శిష్టు—
కృష్ణమూర్తిశాస్త్రి విరచితమైన హరికారికల కాంధ్రంబౌ బాలవ్యాకర
ణమునకు వివరణం బొనర్చెదనని భావము) ౫


మ. మును వ్యాసోక్తి విఘ్ననాథుఁడు లిపీభూతంబుగాఁ గూడలిం
దురివాక్శ్రీని గులాలవర్ణగురునాథుం డక్షరశ్రేణిగా
నొనరం జేసెనటంచు. నాకటులు శిష్యుండున్ విరించాంఘ్రిజుం
డను రంగాఖ్యుఁడు సుంకరాహ్వయకులాఢ్యుం డెప్డు రంజిల్లెడున్.

కం. ఆతని ప్రోత్సాహంబునఁ బూతాత్మజ్యేష్ఠపుత్రి భూయశ్శోభా
పాతత్రుణముం దీర్పఁగ నేనీకృతిసేసి సుతున కేర్పింతున్. ౬

మ. పరిభాషావిధిశాస్త్రముల్ స్వపదసంబంధైకవాక్యత్వమై
ఖరితో రంజిలి కార్యకాలమనుపక్షంబందునున్నట్లు ని
ర్భరరాగంబున నల్లుకొన్న రసికప్రాచీనజాయాపతుల్
పరసౌఖ్యంబిడి ప్రోచుతం దవిని సుబ్రహ్మణ్యజ్యేష్ఠాత్మజున్. ౭

(కృతినాయకుని కాశీర్వాదము.)

కల్లూరి వేంకటరామశాస్త్రి.
ఆర్ట్సుకాలేజీ సంస్కృతపండితుఁడు
రాజమహేంద్రవరము.



శ్రీ

గురుభ్యోనమః.

బాలవ్యాకరణ గుప్తార్థప్రకాశిక.

ఆంధ్రభాష, వ్యాకరణము.

ఆంధ్రదేశంబున వాడంబడుభాషకు నాంధ్రభాష యని పేరు. భాషయనఁగా జనులు పరస్పరాభిప్రాయములను దెలియఁ జేసికొనుటకు సాధనంబులై యనాది సంకేతంబు లైనధ్వనులు. ఇయ్యది వాగ్రూప మనియు, లిఖితరూప మనియు, ద్వివిధము. ఎఱుకువాండ్రుమున్నగు వారుభాషించు భాషవాగ్రూపముగానే కాని లిఖితరూపముగాలేదు. గీర్వాణాంధ్రాంగ్లే యాదిభాషలు వాగ్రూపములుగాను, లిఖితరూపములుగాను, గలవు. భాషయందలి సుశబ్దాపశబ్దముల పరిజ్ఞానము గలుగఁ జేయునది వ్యాకరణశాస్త్రము. దీనికే లక్షణశాస్త్ర మనియు, శబ్దశాస్త్రమనియు, నామాంతరములు గలవు. శాస్త్ర మనఁగా శాసించునది (నియమించునది). శాస్త్రము— తర్కము, వ్యాకరణము, ధర్మశాస్త్రము, మీమాంస, వైద్యశాస్త్రము, జ్యోతిషము; అని యాఱు విధములు.

సంజ్ఞాపరిచ్ఛేదము.

వ్యా.—సంజ్ఞ=పేరు. పరిచ్ఛేదము=భాగము. పేరులను గుఱించి చెప్పు భాగము సంజ్ఞాపరిచ్ఛేదము.

1. సూ.—సంస్కృతమునకు వర్ణము లేఁబది.

అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ ఌ ౡ ఏ ఐ ఓ ఔ అం అః. క ఖ ఙ చ ఛ జ ఝ ఞ ట ఠ డ ఢ ణ త థ ద ధ న ప ఫ బ భ మ య ర ల వ శ ష స హ ళ.

వ్యా.—సంస్కృతభాషకు నక్షరంబు లేఁబది (ఏను + పది-) దోషంబుల సంస్కరింపఁ బడినది కావున దీనికి సంస్కృతం బను పేరుకలిగినది. మఱియు నిఁ

దేవతలు భాషించుభాష గావున దేవభాష యనియు, అనాదియగు వేదంబున కాధారం బై భాషల కన్నింటికి నాది యైనది గావున నాదిభాష యనియుఁ, దక్షిణభాషలలోని శబ్దంబులు దీని నుండి యుత్పన్న మైనవిగావున నాద్యప్రకృతి యనియుఁ బిలువం బడును. పైయేఁబది యక్షరంబులలో, అకారము మొదలుకొని విసర్గము వఱకును, అచ్చు లనియు, కకారము మొదలుకొని ళకారము వఱకును హల్లు లనియుఁ, జేరు. అజ్ఝల్విభాగము (అచ్+ హల్ + విభాగము=అచ్చులయు, హల్లులయు, ఏర్పాటు) ఈలాగున నే అకారాదు లచ్చు లనియు, కకారాదులు హల్లు లనియుఁ, బ్రాకృత భాషకును, దెలుఁగునకును, దెలిసికొనునది. మఱియు సంస్కృత వ్యాకరణంబునం జేసి ఌకారముప్లుతమే (మూఁడుమాత్రల కాలము) కాని దీర్ఘాక్షరము లేకున్నను ౡకారదీర్ఘము కల దనుటకు వరరుచిహేమచంద్రాదివ్యాకరణవేత్తల మతము ప్రమాణ మనుటయే కాక, మంత్రశాస్త్రంబున, అకారాది పంచాశద్వర్ణాళి (50) జపమాలికగా భావింపఁబడినందునఁ బైసంఖ్యాపూర్తికై ౡకారదీర్ఘంబును, సమ్మతింపఁబడినదందురు. వాస్తవంబున సామాన్యంబుగా నచ్చులు చ్చారణలో వివృతప్రయత్నము కలవి కావున వివృతప్రయత్నము గల ఌకారము నకే దీర్ఘనిషేధముగాని "ఌతి ఌవా" అని సంస్కృతవ్యాకరణంబున విధింపఁబడిన యీషత్స్పృష్ట ప్రయత్నక ఌకారంబునకు దీర్ఘ నిషేధములేదు. కనుక నే "ఌవర్ణస్య ద్వాదశ" అనుసిద్ధాంతకౌముదీస్థవాక్యంబును వివరించుతఱిని శబ్దేందు శేఖర గ్రంథమందు "ఌవర్ణస్యేతి వివృతస్యేత్యర్థః తేన ఌతి ఌవేతి విధేయస్యేషత్స్పృష్టస్య దీర్ఘత్వేపి నక్షతిః" అని లకారద్వయ గర్భకంబగు నజ్భక్తితో లిఖింపఁబడెడి ఌకారం బీషత్స్పృష్ట ప్రయత్నంబుగలదిగాన నయ్యాదిదీర్ఘం బును నుండవచ్చునని వక్కాణింపఁబడ్డది. మఱికొందఱు, "ఆదిక్షాంతాః స్మృతావర్ణాః" అను నాగమ వేత్తల వ్యవహారమున్నంత మాత్రన క్షకారంబును వేఱువర్ణంబుగాఁ బరిగణించి ళకారమును వర్ణాంతరముకాదనిత్రోసి వేయుదురు. కాని యట్లయిన చో స్త కారము మున్నగు సంయుక్తవర్ణములను గూడ వర్ణాంతర ములుగాఁ బరిగణించుట సంభవించును. మఱియు ధాతుపాఠంబున యందు ధుక్ష, వృక్ష, శిక్ష, క్ష, దక్ష, దీక్షాద్యాత్మనే పదధాతువు లూష్మాంతంబులలోఁ బరిగణింపఁ బడుట క, భాష, గేష్ళ, గ్లేష్ళ, హేష్రాదిధాతులతోఁ జేర్పఁ బడుటచేత ధుక్షాది ందుఁ గడపట నూష్మం బగు ష కారమే ప్రధానముగా గ్రహింపఁ బడినట్లు చున్నందునను, నిఘంటువులయందు ధ్వాంక్ష, కక్ష, పక్షాది శబ్దంబులు షాం లోనే పఠింపఁ బడినందునను, క్ష కారము సంయుక్తాక్షరముగాని, వర్ణాంతర వని యెఱుఁగునది. మంత్రశాస్త్రజ్ఞులు, అకారాదిళకారంబు దనుకఁ బంచా

తద్వర్ణంబులు (50) జపమాలికగా భావించి తత్కారమును జేయువానిగాఁ జెప్పుదు రనిన ప్రసిద్ధి గలదు.

2. సూ.—ప్రాకృతభాషకు నక్షరములు నలువది.

వ్యా.—ప్రాకృతభాషకు నక్షరములు నలువది. (నాలుగు+పది.) అనఁగాఁ జెప్పఁబడి యక్షరంబులలో "ఋ ౠ ఌ ౡ ఐ ఔ ఙ ఞ శ ష" అను నవి తక్కఁ దక్కిన యక్షరములు. ప్రాకృతము = సంస్కృత భాషావికారము (సరస్వతి యొక్క బాల్యమందలి ముద్దుపలుకులు) ఈ భాష "ప్రాకృతము, శౌరసేని, మాగధి, పైశాచి, చూళిక, అపభ్రంశము" అని యాఱు తెఱంగులు. దీనికి వాల్మీకిమహర్షికృతము లగు మూలసూత్రంబులు ప్రమాణం బగును. కొందఱు యాచార్యులయంబున (మతంబున) ఎ ఒ (హ్రస్వవక్రములు) లును, మఱికొందఱ యభిప్రాయంబున ఐ ఔ (వక్రతమములు) లును, ప్రాకృతభాషయందుఁ గలవు. సంస్కృతములోని ఋ ౠ మొదలు పైనిం జెప్పిన పది యక్షరము లిందుఁ దగ్గిన వని గ్రహింపవలెను. "ఎ ఏ ఒ ఓ" అనునవి వక్రము లనియు, "ఐ ఔ" అను నవి వక్రతమంబు లనియుఁ, బూర్వులు వాడుదురు.

3. సూ.—తెనుఁగునకు వర్ణములు ముప్పది యాఱు.

(అ ఆ ఇ ఈ ఉ ఊ ఎ ఏ ఐ ఒ ఓ ఔ అం అః. క గ చ ౘ జ ౙ ట డ ణ త ద న ప బ మ య ర ల వ స హ ళ) వ్యా. తెనుఁగు భాషకు నక్షరములు ముప్పది యాఱు (మూఁడు + పది + ఆఱు.) ఈ తెలుఁగు నందు రేఫమును దెలుంగుల గ్రహింపఁబడుచున్న దని బోధించుటకై "ద్విప్రకృత్యాత్మకే ద్వివిధ" యను వాగనుశాసన సూత్రంబున శకట రేఫంబును బరిశీలించి వర్ణంబులలోఁ జేర్చిన పక్షంబున ముప్పది యేడక్షరంబు లగు ననియును శ్లోకించు వచ్చునవి పుస్తక మంతటి పాఠాంతరము చెప్పఁ గారణంబులచే నిదియే సమంజసంబుగ నున్నది. అనలోకుపతియు నిదియే వ్రాయుచున్నాఁడు. తిక్కన యాద్యవర్ణంబుల భాతిని శకట రేఫంబును, వర్ణంబులలోఁ బృథక్కుగాఁ బరిగణించుట వ్యాఖ్యాతము. మఱియు నీశకట రేఫము ప్రక్షిప్త పరిచ్ఛేదమందలి యనునది వ్యాఖ్య సూత్రమ్మునందుఁ బర్యాయపఱుపఁబడును.

4. సూ.—ఋ ౠ ఌ ౡ విసర్గ ఖ ఘ ఛ ఝ ఠ ఢ థ ధ ఫ భ ఙ ఞ శ ష లు సంస్కృత సమంబులను గూడి తెలుఁగున వ్యవహరింపఁబడును.

వ్యా.—ఈ సూత్రమునందలి ఋ ౠ మొదలైన పందొమ్మిది యక్షరంబులును, దద్భవము నందుఁగాని, యాంధ్రదేశ్యంబు నందుఁగాని, వాడఁబడక సంస్కృతసమంబుల నుజేరి యాంధ్రంబున వాడఁబడుచున్నవి. ఉ. ఋతువు, పితౄణము, క్లృప్తము, శౌకారము, దుఃఖము, ఖడ్గము, ఘటము, ఛత్రము, ఝురము, కంఠము, ఢక్క, రథము, ధరణి, ఫణము, భయము, పఙ్క్తి, ఆజ్ఞ, శరము, షండము. పఙ్క్తి శబ్దము ఙ కారమునకై యుదాహరింపఁ బడెను. ఈశబ్దమును "పంక్తి" అని సబిందువుగా వాడుకలో వ్రాయుట తప్పు.

5. సూ.—క చ ట త పలు పరుషంబు లని గ జ డ ద బలు సరళంబు లని చెప్పంబడు.

వ్యా.—"క, చ, ట, త, ప" అను నక్షరంబులు పరుషంబులనియు, "గ, జ, డ, ద, బ" అను నక్షరంబులు సరళంబు లనియుఁ జెప్పం బడును.

6. సూ.—ఇతరము లగు హల్లులు స్థిరములు.

వ్యా.—క కారము మొదల్కొని శ కారము దనుక నుండు ముప్పదినాలు గక్షరంబులలోని పరుష సరళంబులు పది యక్షరంబులు మాత్రము కాక యితరము లయిన యిరువదినాలు గక్షరములును స్థిరములనఁ బడును.

7. సూ.—దంత్యతాలవ్యంబు లయిన చజలు సవర్ణంబులు.

వ్యా.—సవర్ణంబులు=సజాతీయములు (మూలము) గ్రాహకములు=స్ఫురింపఁ జేయునవి (అన్యోన్యమిత్రములు.) దంత్యచకారంబునకుఁ దాలవ్య చకారంబును, దంత్య జకారంబునకుఁ దాలవ్య జకారంబును, మిత్రము లని యీసూత్రముయొక్క భావము. ఈ సవర్ణత యనెడి మైత్రివలన యతిప్రాసాది కార్యములయందు దంత్య తాలవ్యములొకదానికొకటి ప్రతినిధిగా నుండఁదగును.

8. సూ.—ఇ ఈ ఎ ఏ లంగూడిన చజలు తాలవ్యంబులు.

వ్యా.—"ఇ, ఈ, ఎ, ఏ" అను నీయచ్చులతోఁ గలిసిన "చ, జ" అనునవి తాలవ్యములు (దవుడలసాహాయ్యమున నుచ్చరింపఁబడునవి) ఉ. చిలుక, ఈ శబ్దమునందలి చకారము "ఇ" అను [illegible]తోఁ గూడినది (చ్ + ఇ=చి) కనుకఁ దాలవ్యము ఇట్లే చీమ, చెలి, చేమ, జిల, జీడి, [illegible] జెట్టి, జేజె.

9. సూ.—అ ఆ ఉ ఊ ఒ ఓ ఔ లం గూడిన చజలు దంత్యంబులు.

వ్యా.—"అ, ఆ, ఉ, ఊ, ఒ, ఓ" అను నీయచ్చులతోఁ గూడిన "చ, జ" అనునవి దంత్యములు (దంతమూల స్థానోద్భవమున నుచ్చరింపఁ బడునవి.) ఉ. చలి; దీని యందలి చకారము అకారముతోఁ గూడినది (చ్ + అ = చ) కావున దంత్యము. ఇట్లే చాప, చుక్క, చూపు, చొక్క, చోటు, చౌక, జముఁడు, జాతర, జున్ను, జూలు, జొన్న, జోలి, జౌను, ఈ సూత్రాంతమునందు "ఐదంతము లైన చజలు సమేతర శబ్దంబులందు లేవు" అని యుండెను. [ఐకారము అంతమందుఁ గల "చ, జ" అను నవి సంస్కృత సమేతర శబ్దంబులందు (తెలుఁగు శబ్దములయందు) లేవు.] అనఁగా "చై" గాని, "జై" గాని యంతమందుఁ గల పదములు తెలుఁగు నందు లేవు. కనుక ఐకారము పై సూత్రమునందు సంఘటన చేయఁబడలేదు. ఇది యుక్తం గనియే కాఁబోలు. పైకిపాటి లక్షణకవి గారు తమ యాంధ్ర భాషాసంగ్రహ మందు "చైవులపాలిటిరోయముగఁడు" అని ప్రయోగించిరి; కాని యిట్టివి ప్రామాణికము. చెయువులని కాని, చెయ్యులని కాని, యుండఁదగు. అప్పుడు యతి భంగం బనివార్యం బే యగును.

10. సూ.—సంస్కృతసమంబులం దికారాంతము లైన శబ్దముల యుపధా చజలు బహువచనంబు పరంబగునపుడు దంత్యము లగును.

వ్యా.—ఉపధ = శబ్దముతుదనుండి లెక్కించుచో రెండవయక్షరము. సంస్కృతసమంబుల యందు, ఇకారము కడపటఁ గలమాటల యుపధా తాలవ్య చజలు బహువచనాంతంబు నందు దంత్య చజలుగా మాఱును. ఉ. అర్చులు. సంస్కృతము "అర్చిస్" అనునది. దీనికిఁ దత్సమము "అర్చి". దీని యంత్యాక్షరము ఇకారము, ఈ యికారమునకుఁ బూర్వాక్షరము చకారము, గలదు. (అర్ + చ్ + ఇ) ఈ యికారము బహువచనంబగు లు లు పరంబగు నపుడు ఉకారం బగును. (అర్ + చ్ + ఉ + లు = అర్చులు) ఆదేశముగా వచ్చిన ఉకారముతోఁ గూడిన చ జ లు సంస్కృతసమములైనను, తాలవ్యములుగా నుచ్చరించుట దుష్కరంబు గావున సుఖోచ్చారణార్థ మీసూత్రముచే దంత్యము లని శాసింపఁబడ్డవి. ఇట్లే రోచులు, వీచులు, రాజులు (రాజి) వాజులు (వాజి) మొదలయినవి.

అర్చులు. ఈ శబ్దములోని చకారము పైని ఉకారము ఆదేశ వర్ణము గాదు గనుక లు లు పరం బగునపుడు తాలవ్య చకారముగానే యుచ్చరింపఁబడును.

ఇదిదంత్యాంతంబైనచో "పుత్ర" అన్న యర్థంబిచ్చును; గాని స్వరము లన్న యర్థము రాదు. (మూలము) "రాజ శబ్దంబొక్కటి దంత్య యుక్తంబు కానంబడియెడి". రాజశబ్దంబొక్కటి యేకవచనాంతంబును దంత్య యుక్తముగాఁ గనఁబడుచున్నది. అనఁగాఁ దత్సమ మైనను రాజశబ్దములోని జ కారము దంత్యముగా నుచ్చరింపఁ బడుచున్నదని యభిప్రాయము. "రాజు" అను శబ్దము వైకృతంబునుగలదని (తెనుఁగు శబ్దమని) కొందఱందురు. అట్లయినచో దంత్యము కావుటను సందియ మించుకయును లేదు. ఇయ్యది ముఖ్యంబుగఁ గూచిమంచి తిమ్మకవిప్రభృతులు తమయచ్చతెనుఁగు గ్రంథముల యందుఁ బ్రయోగించిరి. కనుక నియ్యది యాలోచింపఁ దగ్గయంశము.

"ఆ. ఎందు వేఁట రారె యి తరు లే మనసుతో
దారసంగసుఖము తప్పఁద్రోచి
తకట! పాండురాజయశ మెన్న వైతతి
క్రూరదశరథేశకులము రోయ"

అను రాఘవపాండవీయప్రథమాశ్వాసపద్యములో భారతార్థమునందు "పాండురాజ" అను నది తత్సమం బగు సంబుద్ధ్యంత పదంబు గావున నిచ్చట రాజశబ్ద జకారంబు చిన్నయసూరిగారి సంజ్ఞాప్రకరణమందలి యీ సూత్రంబునంజేసి దంత్యంబుగానుండ వలయు ననియు, రామాయణార్థము నందు "అజయశ" మని పదచ్ఛేద మగుట చేతఁ దాలవ్యముగా నుండ వలె ననియు, ననెడి హేతువుల చేత "శ్లేషయందు జకార మొక్కటియె యొక యర్థమున దంత్యమును, వేఱొక యర్థమునఁ దాలవ్యమును, నయ్యెడు" నని ప్రౌఢవ్యాకరణ సంజ్ఞా పరిచ్ఛేద మందలి యైదవ సూత్రములో నుభయార్థసామరస్యమున కై బ. సీతారామాచార్యులవారి చేత వివరింపఁ బడినది. అయ్యది చింత్యంబు. పరస్పరంబును విరుద్ధోచ్చారణంబులు గల దంత్య తాలవ్య జకారంబులు రెండును బద్యపఠనసమయంబున నేకీభావంబుగా నెట్లుచ్చరింప శక్యం బగును? పద్యపాఠకాలంబున దంత్య ముచ్చరించినచో రామాయణార్థము చెడును. తాలవ్యముగాఁ బలికినచో భారతార్థంబునకు భంగంబు సంభవించును. కావున నుభయార్థ సాధకంబుగాఁ బాండురాజ శబ్దంబును బ్రయోగించిన పింగళిసూరకవీంద్రుల తాత్పర్య మిట్లని తోఁచెడిని. ఇచ్చటఁ బాండురాజ శబ్దంబునకుఁ బాండురోగ మితనియందుఁ బ్రకాశించు నన్న వ్యుత్పత్తియందు నధికరణార్థంబున ఘుఞ్ ప్రత్యయము వచ్చినది. కావున నిచ్చటఁ బాండురాజ శబ్దంబు "పాండురోగము ప్రకాశించువాఁడా" అనిన విశేషణార్థమిచ్చును; కాని "పాండునామము గలరాజా" అనిన నృపాది విశేష్యార్థం

శేష్యార్థకంబై ప్రసిద్ధంబైన రాజశబ్ద జకారంబు దంత్యం బని వ్యాక
ర్యంబు కాని విశేషణార్థకం బైన రాజశబ్దజకారంబు దంత్యంబుగా
తాత్పర్యంబు. ప్రకృత పద్యంబులో "పాండురోగము ప్రకాశించు
యుపాలంభార్థమే (నిందార్థము) శాపనమయంబు గావు నఁబ్రకరణం
గానున్నది. కాఁబట్టి భారతార్థ మందును బాండురాజ శబ్ద జకారంబు
యూహించుకొన వలయును. కావుననే యప్పకవిగారు తమగ్రంథంబు
శ్వాసములో నీ పద్యంబునే యుదాహరించి "శుద్ధ సంస్కృత మైన
బునం గల జకారము తాలవ్య మే కాని దంత్యము కానేరదు. ఇది
ద్రులు దంత్యాక్షరముగా నుచ్చరింతురు. అది లాక్షణిక మతముగాదు.
విత్తాప్రవర్తకు లైన కూలపరాజాగారు ఇంతవట్టుకు విచారించి ప్రయో
భారతార్థమునందును జకారము తాలవ్య మనియే సిద్ధాంతీకరించిరి.
ఐన రాజశబ్దంబుతో విశేషణార్థ మిచ్చునట్టి యీపాండు రాజశబ్దము
భక్తిరూపము "రాముఁడు" అన్నట్టులు "పాండురాజుఁడు" అనియే
ఈ వ్యాకరణ మందలి తత్సమ పరిచ్ఛేదము లోని డెబ్బది యేనిమిదవ
ంబైన నృపాది విశేష్యార్థక రాజశబ్దమునకే చెల్లును గాని ప్రకాశ
డి యిట్టి విశేషణార్థకస్థలంబులలో "హతరాజుఁడు" ఇత్యాద్యుప
విశేష్యార్థ కరాజశబ్దంబునకుం బోలె సంబంధింప నేరదని యెంచు
రాజశబ్దంబును గణించి యింకను దత్సమ పరిచ్ఛేదము నందలి డెబ్బది
తంబు నొద్దఁజర్చింపఁ బడును. కాన నటుఁ జూచుకొనునది.

) ఇతర ములైన చ జ ల కుదాహరణములు ; అనఁగా "అ ఆ ఊ
లతోఁ గూడి నను దత్సమంబు లగుటచేఁ దాలవ్య ములుగా నుచ్చరింప
యుదాహరణంబు లనిభావము ఉ. చంద్రుఁడు, చామరము చుక్రిక,
ఁడు, చౌర్యము, జాతి, జుగుప్స, జూటము, మొదలైనవి.

—నకారంబు ద్రుతంబు.

రంబునకు ద్రుతం (చలన భావము గలది) బను పేరు. ద్రుతంబనఁగా
ప్పుడు మఱుఁగు పడునదియనిన యర్థమ్ము. కేవల నకారంబు ద్రుత
హన్యంబుగా వాడఁబడుచున్నను ప్రత్యయంబును, (ఫలమును, నేను,
ఆగమంబును (వానిచేతను, చేయుచును, మమ్మును) అవ్యయంబును
కియును, అన్నయును,) నైన యుకారాంత నకారంబే ద్రుత సంజ్ఞ
ప్పుట యుక్తము. ప్రథమా బహువచనంబగుల్ప్రత్యయంబు నకు

ఉకారంబు లేకున్నను "వనముల్, ఫలముల్" ఇత్యాదుల యందు శేషించిన లకారమే వెనుకటి ప్రథమార్థమును దెలిపినట్టులు ద్రుతసంజ్ఞగలిగిన నుశబ్దము యొక్క ఉకారం బుచ్చరింపఁ బడకున్నను మిగిలిన నకార మాత్రమే మునుపటియర్థంబును విడువ కుండును. "ఉన్నాను" ఇత్యాదుల యందలి ఉకారంబునకు ననభిధానంబున లోపంబు గలుగదు. వాగను శాసనుఁడు కేవల నకారంబునకు "ద్రుతాఖ్యోనః" అను సూత్రంబున ద్రుతసంజ్ఞ విధించుట నుశబ్దంబు యొక్క ఉకారం బుచ్చరింపఁ బడకున్నను శేషించిన నకార మాత్రమే విశిష్టం బైన నుశబ్దార్థంబును జెప్పునని తాత్పర్యము.

12. సూ.—ద్రుతాంతము లైన పదములు ద్రుతప్రకృతికములు.

వ్యా—ద్రుతము చివరఁగల శబ్దములు ద్రుతప్రకృతికములు. ఏవియనిన:—1 ప్రథమావిభక్తియును, (రాముఁడు) కయి, పట్టి, యొక్క, తక్కఁ దక్కిన విభక్తులును, (నన్నున్, నా చేతన్, నాతోడన్, నాకొఱకున్, నావలనన్, నాకంటెన్, నాకున్, మాలోపలన్, మాయందున్) 2 ఉత్తమ పురుషైక వచనంబులును, (వత్తున్, వచ్చెదన్) 3 భూతార్థక ప్రథమ పురుషైక వచనంబును, (వచ్చెన్) 4 తద్ధర్మాద్యర్థక ప్రథమ పురుషైక వచనంబును, (వచ్చున్, వచ్చెడున్) 5 ఆశీరాద్యర్థకంబులైన "ఎడు, త" అను వర్ణకంబులును, (ప్రసన్నులయ్యెడున్, కావుతన్) 6 శత్రర్థకంబును, (కొట్టుచున్) 7 తుమున్నాద్యర్థకంబును, (కొట్టన్, కొట్టఁగన్) 8 ఆనంతర్యార్థకంబును (కొట్టుడున్) 9 చేదాద్యర్థ కంబును, (కొట్టినన్) 10 "నేను, తాను" అను శబ్దంబులును, 11వలె మొద లైన వియును, (ఎంతయున్, పోలెన్, అయ్యున్, మిగులన్, కడున్, వెంటన్, వెంబడిన్, మొ.) ద్రుతప్రకృతికంబులుగా నూహింపఁ దగ్గవి. "చ ఘనతర ఘూర్జరీకుచయుగ క్రియగూఢముగాక ద్రావిడీ। స్తనగతిఁదేఁటగాక యఱచాటగునాంధ్రవధూటిచొక్కపుం । జనుగవ బోలిగూఢమునుజాటు (దనంబునులేక యుండఁజె । ప్పిన నదెపోకవిత్వ మనిపించు నగిం చటు కాక యుండినన్" ఇచ్చట "నగించు" అనునది తద్ధర్మాద్యర్థ కంబు గావున ద్రుతాంతం బై పద్యములో "నగించు నటు" అని యుండ వలెను. అప్పుడు గణభంగము గలుగును గానఁ బ్రథమములో "నగించెడు నట్లుగానిచోన్" అని కవిచే రచింపఁ బడి క్రమ క్రమముగా ద్రుతము లేని పాఠము ప్రమాద కృతమై యుండవచ్చును. ఇప్పద్యము పెద్దన్నగారి చాటుపద్య మని కొందఱును, వేంకటనాథకవికృతంబగుపంచతంత్రములోని దని మఱికొందఱును జెప్పుదురు. భాస్కర శతకమునందు "చ. చీడపురుగ్వుడాఁ। జెడకొఱకింతె గాక పుడిసెండు జలంబిడి పెంపనేర్చునే" అను పద్యతృతీయ పాదములో "కొఱుకునింతె

"గాక" అని ద్రుతాంతముగా నుండవలసిన దానికి "కొలుకింతేగాక" అని వ్యాకరణ విరుద్ధముగాఁ బ్రయోగింపఁ బడినది. ఇట్టి ప్రామాదికప్రయోగంబులను "[illegible] కవయః" అనెడి లోకోక్తియే శరణంబు గాని వేఱొకగతి గానింప [illegible]

తే॥గీ॥ తన్ను నిన్ను నన్ను విన్ను మున్నా మిన్ను । దన్ను కన్ను [illegible] ములను । బద్ధలంబులఁ బోవుఁ బల్పంబని ద్రుతి । ప్రకృతు లగుడుఁ గావు ధ[illegible]

అప్ప-5 ఆ. ఇప్పద్యమందలి "తన్ను, నిన్ను, నన్ను" శబ్దంబులు ద్వితీయాంతంబులు గావున ద్రుతప్రకృతికంబులు. పై పద్యంబులో నన్నుకవి శేషశబ్దంబులలో [illegible] దుట కవిరథసహాయకంబు.

· 13. సూ.—ద్రుతప్రకృతులు గాని శబ్దంబులు కళలనఁబడు.

వ్యా.—ద్రుతము కడపట లేని శబ్దంబులు కళ లనంబడును. రాముఁడు, గో[illegible], అమ్మ, మొదలైన ప్రథమలును, "కయి, పట్టి, కొఱకు" అను ప్రత్యయంబులును, వచ్చిరి మొదలగు లేఘాంత క్రియలును, వచ్చితివి, వచ్చితిరి, మున్నగు మధ్యమ పురుష క్రియలును, వచ్చితిమి మొదలగు ఉత్తమ పురుష బహువచన క్రియలును, రాఁడు మొదలగు వ్యతిరేక క్రియలును, ఎత్తెరి, ఒత్తిలి మొదలగు అవ్యయంబులును, ఊరక, మిన్నక, మొదలగు నాస్త్యర్థకంబులును, బరి మొదల అనుప్రాణిత నార్థకంబులును, అక్కట మొదలగు సంతోషార్థకంబులును, ఏల మొదలగు ప్రశ్నార్థకంబులును, "అట్టుల, ఇట్టుల, ఎట్టుల" అను ప్రకారార్థకంబులును, "మఱి, మిక్కిలి" అను అత్యంతార్థకంబులును, "ఎ, ఏ, ఆ" అను నవధారణార్థకంబులును, ఇత్యాదులు కళలు.

ఉ. [illegible]
[illegible]
[illegible]
[illegible]

భార, [illegible] అను పద్యమందలి "లేకను" అను ప్రయోగము దాని కొంపల "లేక" అనువ్యర్థకమ్ము ద్రుతాంతముగా నుండదన్నదనియు, మఱికొందఱు "లేకయుక" అని యుక్తపూర్వకముగా నుండవలసినను నట్లు వ్రాయకపోవుట పాదపూరణార్థమనియు, నందురు. కాని నము ద్యర్థంబు నకు నవసరంబులేని యిట్టి కళాశబ్దంబులమీఁద నకారంబు గావించిన పోట్లకొల్లను ద్రుతము నకారింపని [illegible] సులభంబు గావున [illegible] లని

రూఢియగు నది "లేకను" అనుచోట "లేమిని" అను పాఠమే కవికృతమై యుండును. "ఆధారము లేదని" అను పాఠము వ్రాఁతప్రతులయందుఁ జూచి నట్లు కొందఱు నుడువుచున్నారు.

14. సూ.— హ్రస్వముమీఁది ఖండబిందువునకుఁ బూర్ణబిందువు వైకల్పికముగ నగును.

వ్యా.— హ్రస్వాక్షరము తరువాతనున్న యఱసున్న వైకల్పికము (విధికిఁ బ్రవృత్తియు నివృత్తియుఁ గలుగుట) గానిండుసున్న యగును. ఉ. అడఁకువ దీనియం దలి కుఱుచ యక్షరంబగుడకారము తరువాతనున్న యఱసున్న నిండుసున్నగా మాఱి "అడంకువ" అనియగును. వైకల్పిక మనుటచే "అడఁకువ" అనురూపముంగలదు. ఇట్లే అరఁటి, ఎఱుఁగుట, మఁగటిమి, బలఁగము, మొద.

15. సూ.—దీర్ఘముమీఁద సాధ్యపూర్ణము లేదు.

వ్యా.—దీర్ఘాక్షరము తరువాతను నిండుసున్న శబ్దముయొక్క పుట్టుకలోనే యుండవలయును గాని వ్యాకరణముచేత నిండుసున్న రానేరదు. అరసున్న శాస్త్రము చేత రావచ్చును. ఉ. తాఁజెప్పె. వాఁడు. ఇచ్చట దీర్ఘాక్షరంబగు వకారముతరువాత నఱసున్న యున్నది. కావుననిండు సున్నవచ్చి "వాండు" అనురూపము సిద్ధింపదు. ఇట్లే వీఁడు, రాఁడు, లేఁడు, మొద

16. సూ.—సంస్కృత సమేతరము లైన తెలుఁగుశబ్దంబులయందుఁ బరుష సరళంబులకు ముందేబిందువు కానంబడుచున్నది.

వ్యా.— సంస్కృత సమేతరములు = సంస్కృత సమములు కానివి. బిందువు అఱసున్నయు, నిండుసున్నయు; తెలుఁగుశబ్దంబు లలో నఱసున్న గాని నిండుసున్న గాని యుండుచోఁ బరుషములకును (క, చ, చ, ట, త, పలు) సరళములకును, (గ, జ, జ, డ, ద, బలు) ముందుండునుగాని తక్కిన వర్ణంబులకు (స్థిరాక్షరములకు) ముందుండదు. ఉ. వంకర. ఇచ్చటఁ బరుషవర్ణమైన కకారమునకు ముందుఁ బూర్ణబిందువు గలదు. "కలఁకువ" ఇచ్చటఁగు వర్ణమునకు ముందునర్థ బిందువుగలదు. ఇట్లేమంచు, త్రాఁచు దంట మొదలైనవి గ్రహించునది.

17. సూ.—యకారంబును వువూ వొవోలును దెలుఁగుమాటలకు మొదటలేవు.

వ్యా.—యుకారంబును, ఖ, ఘా, ఛా, ఝోలును తెలుఁగు మాటలను మొదట నిద్ధములు లేవు. ఉ. ఎవఁడు, ఏమి మొదలైనవి. "వారి యతఁడు, (వారి+అతఁడు) నిద్రవోయెను (నిద్ర+పోయెను)" అను నట్టి చోట్టుల నుండు యకార వోకారంబులు సంధి వశముచేత (అకారము యకారముగాను, "పో" అను పది వోకారంబుగాను) నైనవి. కాని సహజములైన యకార వోకారంబులు గావు. (మూలము) షోడ్శ షోడశ్య శబ్దములు దక్షిణ సంస్కృత సమంబులందుఁ గూడ "ఖ, ఘా, ఛా" అను నక్షరంబులు మొదటఁ గల పదములు లేవని తెలిసికోవలెను. ఉ. ఉదకము ఓదనము మొదలైనవి. చిన్నయసూరిగారు యకారంబును, ఖ, ఘా, ఛా, ఝోలును, మాత్రమే మొదట యుండవని చెప్పిరికాని, ఞకార ళకారంబు లాదియందుఁగల పదములు గూడ లేవని చెప్పలేదు. షోడశా (షట్పద్ము, పోలి) షోడ్షు (శిక్షాస్మృతు కాశిగాను పోషింపఁ బడిన ప్రోషిత ధర్మ కామునుఁడు) షోఢః (గర్భిణీ స్త్రీని పెండ్లి యాడిన పిదపఁ బుట్టిన కొమరుఁడు) షోఢా (సుద్ధర వాఁడు, సారథి) షోటా (దాసి) షోడః (పోఁక చెట్టు) షోడ్రః (గానన సర్పము, మత్స్యవిశేషము) షోడ్రీ (పలుచయధ్గాంశము) షోదః (అర్ధి)= తడిసిన) షోదాలః (మత్స్యవిశేషము) షోరకః (శేషుఁడు) షోరటః (సందశుద్ధము) షోరపట్టి (మందుర—అశ్వశాల) షోరిణః (ధాన్యవిశేషము) షోడుకాశః (పాటలవర్ణాశ్వము) మున్నగు షోకార సహిత షకారాది శబ్దంబులు శబ్దార్థ కల్పతరు సర్వశబ్ద సంబోధనీ ప్రభృతి గ్రంథంబులలోఁ గానఁబడుచున్నవి.

సీ॥ జాతివాగిలశ్రావ్య శబ్దములుక్తి దక్షి
సంస్కృతాంధ్రములు మున్నగిపలుకు
శబ్దంబు మొదల నిశ్చయముగాఁ గన్పట్టలు
సోత్వంబులును గల్గ [illegible]
వాకుశ్శాగములు [illegible] సోత్వము లేదగు
శబ్దాదిఁ గల యవి స్వాదములగును॥ అప్ప. 2 ఆ.

అను పద్యమునందుఁ జూడఁగా షోడశశబ్దం బొక్కండు దక్షిణ ముఖ్యగద్యంల తెలిసెను సంస్కృతాంధ్రములయందుఁ దక్షిణ పదములకు షోకారము మొదలనుండ దని చెప్పిన యప్పకవిగారి వచనము సామాన్యోక్తము.

18. సూ.—య ర ల వలు లఘుప్రయత్నయలఘుప్రయత్నబోధంబులగు.

వ్యా.—య, ర, ల, వ,లులఘువులనియు నలఘువులనియు రెండువిధములు. లఘువులన నుచ్చారణలో లాఘవముగలవి. అలఘువులననుచ్చారణలో గౌరవముగలవి. ఈ యక్షరంబులకే యంతస్థములనిపేరు. హరియతడు (హరి+అతఁడు) మొదలగువానియందలియకారము శాస్త్రముచేత వచ్చినదిలఘువు. తక్కినయకారమునఁగా శబ్దముయొక్క పుట్టుకలోనుండిన యకార మలఘువు. ఉ. కాయ. మొ. క్రమముగా సాధ్యయకారసిద్ధ "యకారంబులులఘ్వ లఘువులు. ఇట్లే "నిద్రవోయె" ఇత్యాది వకారస్థలంబునను గ్రహింపవలెను. విఱుగు మెఱుఁగు మొదలగు వానియందలి శకటరేఫం బలఘువు. (మూలము)శకటరేఫము తత్సమ తద్భవముల యందులేదు.

వ్యా.—"గీ " ఊఁది పలుకు చోటనొగిఁదేల్చి పలికిన
రేఫగాదు శకట రేఫగాని
తద్భవపుఁ బదములఁ దవిలిన యారేఫ
రేఫగాని శకట రేఫగాదు.

ద్వితీ-త -29 ల." అను కవిసంశయ విచ్ఛేద కారకుని మతంబును
"గీ " పదము మొదల నిడుదఁదుదిఁదద్భ వంబుల
రేఫగాని శకట రేఫగాదు.

అను దిట్టకవి వేంకటార్యవరుని మతంబును, సూరిగా రనుస రించిరి. కానితిప్పకవిగారు పైవేంకటార్యునిమాట విశ్వసింపక తమసర్వలక్షణ సారసంగ్రహ శకటరేఫ ప్రకరణమునందు.

"గీ " పదము మొదల నిడుదఁదుదిఁ దద్భవంబుల
రేఫగాని శకటరేఫగాదు
నిక్కమనుచు సుగుణనిధి దిట్టకవివేంక
టార్యవరుఁడు వలికెనది హుళిక్కి.

అనిత్రోసివేసిరి. మఱియునహోబలపతి కవిశిరోభూషణమందు "ఉక్కఱ(ఉష్కారికాశబ్దభవము) కఱకు (కర్కరమ్) మొఱకు (మూర్ఖ.)" ఇత్యాది తద్భవముల యందు శకటరేఫముగలుగుట దోషముగాదని నొక్కివక్కాణించెను. ఇంకను త్రిలింగలక్షణ శేషకారకుని మతమందుగూడఁ దద్భవములయందు శకటరేఫంబులుగల పదములు కొన్నింటినిమాత్ర మీదిగువ నుదాహరించు చున్నాఁడను. కాఱియ-క్షారికాశబ్దభవము.

పెఱ, పరశబ్దభవము. గోఱము-గోర్దోపన శబ్దభవము. ఓటికి-ధిక్కారశబ్దభవము. గొఱవము-పరవశబ్దభవము. తెఱవ-మార్గశబ్దభవము గఱి-గరుచ్ఛబ్దభవము. గఱువ-గురుశబ్దభవము ఇత్యాద్యుదాహరణంబులును, ఱకారఘటితములగు వాక్యలక్ష్యంబులును పెక్కులుగలవు గాని, గ్రంథవిస్తరభీతిచే విరమించితిని. శ్లోకాంతరితంబు సుకవులయనాది ప్రయోగప్రమాణమేగతిగాఁదోఁచుచున్నది. కాని, తక్కినయ, వ, ల, లయందుంబలె లక్ష్యలక్షణత్వజ్ఞానంబునకు స్థిరమైన లక్షణసూత్రము కానరాదు. పెనుగు మొదలైన వానియందలి ఱ్రేఫంబులట్టివి. బహువచనమందు ర, ల, డ, లకు నాదేశము (ఒకదాని స్థానంబున వేఱొకటి రావలయుననుట) గావచ్చు "ఏఱులు" మొదలైన శబ్దంబుల యందున్న ఱకారములట్టివి "తల" మొదలగువానియందలి లకారము లట్టివి. అతఁడు వలికె (అతఁడు + పలికె) మొదలైనవానియందలి పకారమునకు వచ్చిన వకారము లట్టివి. వనముప్రభృతులలో నే యుండు వకారములట్టివి. ఉ. వేద. (మూ). వర్ణసమామ్నాయ (వర్ణ వేదము = వేదమువలె ననాది సిద్ధమైనది.) మందలి ళకారమువలెనే యొక వర్ణముగాని యొకటి ళకారము గాదని తెలిసికొనవలెను.

19. సూ.—సంస్కృత ప్రాకృత తుల్యంబగు భాష తత్సమంబు.

వ్యా.—సంస్కృత భాషకును, ప్రాకృత భాషకును, సమానమైన భాష తత్సమము. అనఁగా సంస్కృత శబ్దములయుఁ, ప్రాకృత శబ్దములయు, నంతమందుండునట్టి దీర్ఘము, విసర్గము, మొదలగువానిని మాత్ర(ప్ర)థమావిభక్తి కారంబునమార్చి లింగభేదములనుబట్టి ప్రథమావిభక్తులను చేర్పఁ దత్సమంబులగు. ఉ. సం-హరిః. సం. సమ-హరి. సం-ధేనుః. సం. సమ-ధేనువు. సం-సీతా. సం. సమ-సీత. ప్రా-అగ్గి. ప్రా-సమ-అగ్గి. ప్రా-జమో. ప్రా. సమ-జముఁడు. ప్రా-కారో-ప్రా. సమ-కారము. ఇత్యాదులైన సంస్కృత ప్రాకృత సమంబులు సామ్యంబును బట్టి గ్రహించునది. దజలు సంస్కృత సమంబులయందు దంత్యములు లేవు గాని ప్రాకృతసమంబుల యందు దంత్యములుగలవు. ప్రాకృతసమంబులు సంస్కృత భవంబులని వాడవచ్చును. ఇందులకుఁ బ్రమాణము ;

" క. వదలక సిద్ధాక్షరములు
పొదవిన వర్ణములు దూలిపోఁ బలుకఁగ న
ద్ధదమై ప్రాకృత విధమగు
నది తద్భవ పదమునాఁగ నభి మతమయ్యెన్.

అని కావ్యాలంకార చూడామణి. ప్రాకృతసమంబులగు అగ్గి, జముఁడుఁ, రాణి, జడ. ఇయ్యవి, వరుసగా అగ్నిః, యమః, రాజ్ఞీ, జటా మొదలగు సంస్కృతశబ్దముల నుండి

పుట్టినవి. మఱియుఁ జిన్నయసూరిగారి యీపుస్తకమందలి ప్రాకృతసమంబులలోని, "కారము" అను శబ్దము క్షారశబ్దభవంబనియు క్షారశబ్దముకటుశబ్ద పర్యాయంబనియుఁ గొందఱ యభిప్రాయము బాగుగ నేయున్నయది. దీనికి సారూనప్యంబును గానం బడియెడి ,, త్రిరాత్రముభయోరధశ్శయ్యా, బ్రహ్మచర్యమ్ క్షారలవణ వర్జఇ్చ" ఆపస్తంబ సూత్రవాక్యము. "కారము" అనుశబ్దము క్షారశబ్ద భవంబనినకవిసంశయవిచ్ఛేదకారకుని మతము పూర్వోక్త మతంబును దృఢపఱుచుచున్నయది. వ॥ అక్షారంబులు నలవణంబులు (ఉదకంబులు) కాశీ-5 ఆ.

20. సూ.—(సంస్కృత ప్రాకృత భవంబగు భాష తద్భవంబు.

వ్యా.—సంస్కృతము నుండియుఁ బ్రాకృతము నుండియుఁ బుట్టిన భాష తద్భవంబు. అనఁగా వర్ణలోపము, (అక్షరము కనఁబడకపోవుట) వర్ణాగమము, (మఱియొక యక్షరమువచ్చుట) వర్ణాదేశము, (ఉన్నయక్షరమున్ద్రోసి యాస్థానమున మఱియొక యక్షరమువచ్చుట) వర్ణవ్యత్యయము, (అక్షరములు తాఱుమాఱుకావుట) మున్నగు మార్పులు శాస్త్రప్రకారము పొంది తెలుఁగున వాడంబడు పదములు తద్భవములు ఉ. ఆగ-సం-రథః సం-భ-అరదము (అకారము క్రొత్తగాఁ జేరినది.) ప్రా-అచ్చేరం-ప్రా-భ-అచ్చెరువు(వువర్ణకంబాగ మికంబు) ఆదే-సం-అంగణమ్. సం-భ అంకణము (గకారంబునకు, కకార మాదేశము) ప్రా-పుఢవీ. ప్రా-భ-పుడమి (ఢకార వకారంబులకుఁ గ్రమముగా డకార మకారంబు లాదేశము) లోప-సం- తామరసమ్. సం-భ-తామర (సకార లోపము) ప్రా- పణ్ణాసా. ప్రా-భ-పనస (ద్వితీయ ణకారలోపము) వర్ణవ్యత్యయము -సం-శుచిః-సంభ-చిచ్చు- (సంస్కృత పదంబులోనంత్యం బైన చివర్ణంబు నాంధ్ర పదంబులో నాద్య స్థానంబునకు మాఱెను.) ఇత్యాదిక మూహించుకొనునది.

21. సూ.—త్రిలింగదేశ వ్యవహార సిద్ధం బగుభాష దేశ్యంబు.

వ్యా.—త్రిలింగదేశమనఁగా;— శ్రీశైలము, దాక్షారామము, కాళేశ్వరము, ఈమూఁడు క్షేత్రములయొక్క మధ్యమందుండు నాంధ్రదేశము. మూడులింగములు గలది గావునఁ ద్రిలింగము. ద్రాక్షతోటఁలు మెండుగానుండుటచే ద్రాక్షారామ మను పేరు వచ్చినదని ప్రౌఢవాదము గాని, యట్లుగాదు. "దక్షస్యారామ భూమిత్వా ద్దాక్షారామఇతీర్యతే" (దక్షునియారామభూమిగావున దాక్షారామము.) అనిస్కాందమున భీమేశ్వరఖండము నందుఁ జెప్పఁబడియున్నది. ఇదియంతయుఁ గుమారస్వామి యజ్వకృత ప్రతాపరుద్రీయ వ్యాఖ్యానమగు రత్నాపణమందు వివరింపఁబడ్డది. కాళేశ్వరము

విషయమై భిన్నాభిప్రాయములు గలవు. కాళేశ్వరమనఁగాఁ జెన్నతిరుపతిక్షేత్ర మునకు సమీపము ననున్న శ్రీకాళ హస్తి యని సర్వజనుల యభిప్రాయము. ఈకాళహస్తీశ్వరుని గూర్చియే శివభక్తుండగు ధూర్జటికవి "శ్రీకాళహస్తీశ్వరా". అను సంబుద్ధ్యంతంబు లగు పద్యంబులతో శతకమును రచించుటయే కాక, కాళహస్తిమాహాత్మ్యమునుగూడ నాంధ్రీకరించెను. దీనంజేసియిదిస్వయంభువగు శివక్షేత్రమై నట్లు జగ ద్విదితమగుచున్నది కాని కాళేశ్వరవిషయమై యొక యభిప్రాయ విశేషము గలదు. హైదరుబాదు రాజ్యములోని ఎలగందల మండలమున గోదావరినదితో నింద్రావతి సంగమించెడు స్థలంబందు మంథనియను గ్రామంబు సమీపంబునఁ గాళేశ్వరమను శివక్షేత్రము గలదనియు, నీత్రిలింగములలో నదియే యొకటిగా నెన్నఁబడినదిగాని, కాళహస్తి గాదనియు జెప్పుదురు. కాళేశ్వరమువిషయమై ధూర్జటికవి వంటివారు క్షేత్రమాహాత్మ్యమును గాని శతకంబును గాని, రచించినట్లు వినము. కాళహస్తి శబ్దములో "నామైక దేశే నామగ్రహణం" మ్మను న్యాయంబున హస్తిశబ్దంబును విడిచి కాళశబ్దంబుతో నీశ్వర శబ్దం బుచ్చరింపవచ్చును. శాస్త్రదూష్యంబులేదు. సీతారామాచార్యులవారుశబ్ద రత్నాకరటీకలో "కాళహస్తి" అనియే నిశ్చయించిరి. "తెలుఁగు" అనుపదంబు త్రిలింగశబ్ద భవంబనియు, దీనికిఁ దెనుఁగు రూపాంతరమనియు, ఁగావ్యాలంకారచూడామణ్యాదుల విన్నకోట పెద్దనామాత్యాదులు సెలవిచ్చిరి. మఱికొందఱు తెనుఁగు అనుశబ్దము త్రినగ శబ్దభవంబని నుడివిరి. అట్లయినచో ననుస్వార హీనమైన త్రినగశబ్దమునుండి సానుస్వార రూపంబగు తెనుఁగుశబ్దము జనించుట దుర్లభం బగుటంజేసి తొల యొక్క రూపాంతరము తోన యగునట్లు తెలుఁగు శబ్దముయొక్క రూపాంతరము తెనుఁగనిన బాగుగనుండునని కొందఱు వ్రాసిచ్చిరి. కవి సంశయ విచ్ఛేదము నందలి తద్భవములను జూడఁగా లకారముగల సంస్కృతశబ్దములకుఁ దద్భవమున నకారమువచ్చుట కిచ్చిన యుదాహరణంబులలోఁ ద్రిలింగశబ్దభవము తెనుఁగనియున్నది.

॥సీ॥ కత్వహత్వములకు యత్వ మాదేశమౌ
జ్ఞణాలల నత్వంబు సంభవించు॥

కవి-తృతీ-త.43 ల. అనుస్వార రహితంబు లగు సంస్కృత శబ్దంబులు తద్భవంబు లలోనికి మాఱునపు డనుస్వార సహితంబులుగా నుండుటయుం గలదు గావున బిందువుకూడదను పైవాదమంత గానయుక్తము గాదు. ఉదా. పీఠము-పీఁట. పూగము-పోఁక. వ్యాఘ్రము-వేఁగి-వైశాఖము-వెసఁగి మొదలైనవి. ఐనను త్రిలింగ శబ్దభవము తెలుఁగనియు రూపాంతరము దెనుఁగనియు గ్రహించుటయే పూర్వోక్తసరసయుక్తులం

జేసినసమంజసము. (మూ) తెలుఁగు దేశమందు వాడుచున్న భాష దేశ్యము. ఉదా-ఊరు, కోట, పేఁట, ఇత్యాదులు.

వ్యా. —మూలము నందుఁ గోట పేఁట శబ్దంబులు దేశ్యములుగా నుదాహరింపఁ బడ్డవి కాని యట్లుగాదు. కోట్ట శబ్దభవము కోట. "కోట్టారఘట్టహట్టాశ్చ' అమర త్రిలింగ శేషము, పింతా శబ్దభవము పేఁట. "పింరా విటజనాశ్రయః" అమర పదపారిజాతము. కోట్టశబ్దపర్యాయంబు సంస్కృతమే కోట శబ్దంబొండు గనఁబడు చున్నది యని ప్రౌఢ వ్యాకరణ కారకుని యభిప్రాయము. దేశ్యములో, అన్యదేశ్యం బని మఱి యొంతు విధంబుగలదు. ఉదా. తావు, పైఠాణము, గాడీ, ఇత్యాది హిందూస్థాని పదములును, తాయి తిరుచూర్ణ మిత్యాది ద్రావిడ పదంబులును, బిడారిత్యాది కన్నడ పదములును, ఆంధ్రమునందుఁ గవిసంప్రదాయసిద్ధముగాఁ బ్రయోగింప వచ్చును.

సీ " మిహిపసిండి పరుంజు మొహదా కెలంకుల
తావు గుజ్జరివన్నె కేవడంబు"—మను 4ఆ

సీ॥ రాణనొప్పారు పైఠాణంబు సింగిణి
తళుకులకోరిలతరకసంబు"—మను 4 ఆ

సీ॥ రమ్యభూష । ణాలంకృత స్త్రీసహస్రంబుఁ
గాంచన శిబికాసహస్రంబుఁ జిత్రలలిత
గతినొప్పనే నూఱు గాడీలుసింధుజ
బాహ్లిక కాంభోజ పారసీక" —భార అది 8 ఆ

సీ॥ కన్నబిడ్డల శేవఁగాందిశీకులఁ బ్రోవ
బంగారు తాయిమారంగ శాయి"—పాంచా 1ఆ

చ॥ " ధవళోర్ధ్వ పుండ్రములయందుఁ
గడున్ దిరుచూర్ణ మొప్ప"—పర 3ఆ

తే॥ " ఈవెలంది యొడల్ పైఁడిలో వెలంది
యీనెలంతలలాటంబులే । నెలంత
యీసుపాణిరద శ్రేణియే సుపాణి
యీబిడారు మృగీమద శ్రీబిడారు"—విజ 1ఆ

22. సూ—లక్షణ విరుద్ధంబగు భాష గ్రామ్యంబు.

వ్యా.— వ్యాకరణ శాస్త్రమునకు వ్యతిరేకమైన భాష గ్రామ్యము. ఉదా. వస్తాఁడు, వచ్చినాఁడు, తెచ్చినాఁడు మొదలైనవి. ఈ భాష గ్రంథముల యందుఁ బ్రయోగింపఁదగదు. శా॥ "పా। టించు కృష్ణుల తిన్నవత్తు నయినాఁడే వాని కిం జెంక నూ । కంఠైనక" పాంచ. ౪ఆ. క॥ అచ్చపిపంచిరిలోపల । వచ్చుచుఁ బోయెతి పదుసవారికి" పాంచ. ౨ ఆ. క. ముద్దారి మాటలమ్మా । ముద్దులు గురిసెడి తల్లి ముత్యాలమ్మా । సిద్ధాంగుల లచ్చిని । ప్రొద్దున సేవింపవమ్మ బోలెదమ్మా" భీమునవాటు ధార. పై పద్యములయందలి "వాఁడేవానికి, గురిసెడి తల్లి, పోయెతి" ఇత్యాదిక పదప్రయోగంబులు లక్షణ విరుద్ధంబులు గావున యెఱుంగునది. సంస్కృత నాటకంబులలోఁ బ్రాకృతభాషయుం బోలె నానాదేశ్యము జాతీయభాషలు గ్రామ్యసంకరంబులు నయినను రసపుష్టికై యాతెలుంగునందుఁ బ్రయోగింప నగును. ఉదా. "మొక్కెద ముసామి" రామా. ౨ఆ. సీ॥ ఇతడే । మాసినామేలు బాగను సేసినాము" యయా. ౧ఆ. సీ "సామి దరమంతు సప్పగ్గ బూములు । మాసిగాఁడు కల్లైమస్సి గాఁడు । బోసిగాఁడు మాచిపోయిరి నెతి । మాసినప్పు సాదు సొన్నైమయ్య" పట్ట. ౨ఆ. క "సామిన్నోయము గాదె । గామంబులు సొచ్చినంత గంపెఁడు లచ్చల్ । గామిడి మెకములు మనుజులు । బూములు రచ్చింద మయ్య భక్తపురం" పట్ట. ౨ఆ.

సీ॥ సేఁటపాగిందుమీ సేలంత దుంతినుగాసుక బెక్కుము గాటిసేఁడ । మాపుఁ దొరైరమ్ము నీ కొక్కఁ బచ్చేము । గమిలాలమంగుని గంటమయ్య । మెకముల బోఁడేయు మాపింగమును నీకుఁ జొలితగా నిచ్చము దుగ్గిసేవి । జయము నీకు లోకాన జాతరచ్చసేము మాపాలేర్లమ గొట్టి ములలతల్లి" తే "అనుచు" పట్ట ౨ఆ. ఇత్యాదులు గ్రహింప వలయును.

23. సూ—ప్రాచీన ప్రయోగంబులు దృష్టంబు గ్రాహ్యంబు.

వ్యా.— పెద్దలచేత నుండుఁ గనఁబడునది గ్రహింపఁదగినది. అనఁగా నీ భాషయందుఁ బ్రామాణికులు తమ గ్రంథములయందు నెయ్యది ప్రయోగించిరో యయ్యది శాస్త్రమునకు విరుద్ధముగా నున్నను, గ్రహింపదగినది యుక్తి మాయము. కనుకనే యథర్వణాచార్యులు వికృతివివేకమున "శాస్త్రప్రయోగవైరస్యే శాస్త్రంబల వదుద్యతే । అనిష్టశిష్టవశేన ప్రయోగాస్త్రైమణింహితం" అని నుడివిరి. అనఁగా నెచ్చట శాస్త్రముచేఁ బ్రత్యేకముగాఁ గార్యము చెప్పఁబడునో యచ్చట శాస్త్రము బలము గలది. ఎచ్చట శాస్త్రముచేత సామాన్యముగాఁ జెప్పఁబడునో యచ్చటఁ

ప్రయోగవిశేషము బలవత్తర మని భావము. కావుననే "కఱకంఠుఁడు, ప్రాణగొడ్డము, జీవగఱ్ఱ, కపిలగడ్డము" మున్నగు ప్రయోగములు గ్రామ్యములైనను సాధువులని సూరిగారి యభిప్రాయము. కాని త్రిలింగ లక్షణమందు నయ్యవి గ్రామ్యములు కాక తద్భవంబు లేయని చెప్పంబడినవి. ఎట్లన- గరకంఠశబ్దభవము కఱకంఠుఁడనియు, ప్రాణకుట్టక శబ్దభవము ప్రాణగొడ్డమనియు, నియ్యవి యంచయానలోనగు వానివలె మిశ్రంబులని యు, కవిలశబ్దము కపిల శబ్దభవంబు కావునఁ "గవిల గడ్డము, కవిల కన్నులు" అ యేప్రయోగింపవలెననియుఁ నుడివిరి. "జీవగఱ్ఱ" నీరీతిగా గ్రామ్యంబుగాకుండ జేయుటకుఁ దగిన యాధారంబేమియుఁ గానఁబడదు. క॥ "ఎఱుకని యెఱుఁగ నీకున్। మఱకువమూర్ఖన్న తప్పుమఱవుమునన్నుం। <u>గఱకంఠా</u> క్షమియింపుము। నె న్నెవ్వరికెఱుఁగనగునె నీచరితంబుల్" భార-ఆర- 1 ఆ. సీ॥ "<u>ప్రాణగొడ్డము</u>లగ పనుల వారలఁ దీర్పఁదలఁచిన పుణ్యంబు కలిమిఁ జేసి" భార-ఉద్యో- 1ఆ

శా॥ "తావాచిత్యము <u>జీవగఱ్ఱ</u> హితశిష్టవ్రాత సంతోషణ। శ్రీవజ్రాంగి యజా శత్రుఁడు మహీభృన్మాత్రుఁడే చూడఁగన్" సుభ-1ఆ. అక్కర॥ అవసరజ్ఞుం డం వ్యాసుఁడే తెంచె నంత నత్తపసి। <u>కవిలగడ్డంబును</u> గవిలజడలును గవిలకన్నులును దవిన యన్నవ నల్లనైన దీర్ఘపుఁదనువునుజూచి। యువిద కన్నుంగవ మొగిచి తె వక యుండె భయమున" భార-ఆది-4ఆ.

సంధిపరిచ్ఛేదము.

సంధి యనఁగాఁ గూడిక యని శబ్దార్థము. దీనిం గూర్చి తెలియఁజేయుభాగ సంధిపరిచ్ఛేద మనఁబడును. లక్ష్యములందు సంధిస్పష్టముగాఁ గలదు. ఉత్తనఁగా హ్ర స్వమైన ఉకారము. ఇట్లే అత్తు, ఇత్తు మొదలైనవి. ఉత్తు మొదలైన వానిలోని త మునకుఁ దపర కరణంబందురు. తపర కరణంబువలని ఫలంబేమనఁగాఁ దకారో రణమువలనఁ బూర్వాక్షరము దీర్ఘమైనచో దీర్ఘమునకును, హ్రస్వమైనచో హ్రస్వ నకును గ్రహణము.

1. సూ—ఉత్తున కచ్చుపరంబగునప్పుడు సంధియగు. పూర్వ స్వరంబులకుం బరస్వరంబేకాదేశంబగుట సంధియనంబ

వ్యా.—హ్రస్వమైన ఉకారమునకు నచ్చుపరమందున్నపుడు సంధి కలు

పూర్వపరస్వరంబులకున్ = ముందటి యచ్చునకును, దరువాతి యచ్చునకును, ఈరెంటికిని, పరస్వరంబు = తరువాతియచ్చు, ఏకాదేశంబగుట = ఒక యక్షరమే వచ్చుట (రెండువర్ణంబులస్థానంబున నొకవర్ణంబువచ్చుట) సంధియనంబడు = సంధియనఁబడును. అనఁగా మొదటి పదము యొక్క కడపటి యచ్చు కనఁబడక సంధిలో రెండవ పదము యొక్క యచ్చే కనఁబడును. ఉ. రాముఁడతఁడు (రాముఁడు + అతఁడు) ఇచ్చట మొదటి పదమగు "రాముఁడు" అనుదాని కడపటి యచ్చు ఉకారము. (రాముఁడ్ + ఉ) "అతఁడు" అనుదానిలోని మొదటి యచ్చు అకారము. "ఉ, అ" అను నీరెండచ్చులకుఁ బరస్వరమైన అకారము వచ్చి "రాముఁడతఁడు" [రాముఁడ్ + అతఁడు (డ్ + అ=డ)] అని యగును. అనఁగా మొదటి పదము యొక్క యంత్యాచ్చు సంధిలోఁ గనఁబడదని ఫలితార్థము. ఇట్లే మనముంటిమి, ఇతఁడొకఁడు, మొదలైనవి గ్రహింపవలెను. మఱియు, సంధి, పూర్వరూప సంధి యనియుఁ బరరూప సంధి యనియు, రెండువిధములు. పూర్వరూప సంధి సంస్కృతమునందుఁ గాక తెలుఁగునందు లేదు. ఉదా. తమోంజనము (తమస్ + అంజనము = తమో + అంజనము) ఇచ్చటఁ బూర్వ పరంబులగు నోకారాకారంబులకుఁ బూర్వాక్షరంబగు నోకారమే వచ్చి, "తమోంజనము" అని యగును. సంస్కృతములో సకారాంత శబ్దములకు అకారాది శబ్దములు పరంబగు నప్పుడు, ఈపూర్వరూప సంధివచ్చును. ఇట్లే, "మనోఽశ్వము, యశోఽధికుఁడు, తేజోఽతిశయము" ఇత్యాదులు. ఈసంస్కృత పదంబుల సంధి యాంధ్రకవిత్వమందుఁ గవులు జాగ్రత్తతో గ్రహింపవలెను.

2. సూ.—ప్రథమేతరవిభక్తి శత్రర్థక చువర్ణంబులందున్న యుకారంబునకు సంధి వైకల్పికంబుగా నగును.

వ్యా.—ప్రథమ గాక తక్కిన విభక్తులయొక్కయు, శత్రర్థక చువర్ణకము యొక్కయు, (సంస్కృతములో శతృప్రత్యయమునకు వర్తమానకాలమర్థము. కాన శత్రర్థక చువర్ణకమనఁగా వర్తమానార్థక చువర్ణకము. "కాంచున్, వచ్చున్" ఇత్యాది తద్ధర్మార్థక రూపంబుల యందలి ధాతుచువర్ణోకారమునకు సంధి రాకుండుటకై యీసూత్రమునందు "శత్రర్థక చువర్ణక" మని చెప్పఁబడినది) ఉకారమునకు సంధి వైకల్పికముగా నగును. ఉదా. నన్నడిగె, నన్నునడిగె (నన్నున్ + అడిగె) ఇచ్చట నన్నుశబ్దముయొక్క కడపటి ఉకారము మొదటి యచ్చు. (పూర్వస్వరము) "అడిగె" అను దాని లోని అకారము తరువాతియచ్చు (పరస్వరము) ఈఉకారాకారములు రెంటికిని బరాచ్చు (అకారము) వచ్చి, "నన్నడిగె (ఉ + అ =అ)

అని యైనది. ఇచ్చట సంధి వైకల్పికంబుగావున రానియపుడు ఈశబ్దములకు సహజమయినద్రుతంబు పూర్వపరాచ్చులనడుమను గనఁబడి "నన్నునడిగె (న్ + అ=న) అని యైనది. ఇట్లే నాకాదరువు, నాకునాదరువు. ఎందుంటివి, ఎదునుంటివి. చూచుచేగెను, చూచుచునేగెను మొదలైనవి. ఉకారాంతంబులైన ప్రథమేతర విభక్తులును, వర్తమానార్థకచువర్ణకంబును, తెలుఁగు భాషలో ద్రుతప్రకృతికంబులు. ఈశబ్దముల ఉకారమునకు సంధి కలుగునపుడు ద్రుతనకారంబు కూడలోపించినంగాని సంధి సార్థకంబు గాదుకావున నకారంబు లోపించునని యెఱుంగునది.

3. సూ—సంధిలేనిచోట స్వరంబుకంటెం బరంబయిన స్వరంబునకు యడాగమంబగు. ఆగమంబనఁగా వర్ణాధిక్యంబు.

వ్యా.— సంధి కలియనిచోట నచ్చు తరువాత వచ్చినయచ్చునకు యడాగమంబు (యట్ + ఆగమంబు) అగును. ద్రుతప్రకృతికంబులు నకారాంతంబులు గావున నీవిధి యజంతంబులైన కళలకే చెల్లునని ఫలితార్థము. "ఆద్యంతౌటకితౌ" అను సంస్కృత వ్యాకరణసూత్రంబున టిత్తును, కిత్తును, ఏశబ్దములకు నాగమములుగా విధింపఁబడునో యవి క్రమముగావానికి నవయవములై మొదటను, చివరను, వచ్చును. అనఁగా నిచ్చట టిత్తైన యడాగమము పరస్వరంబునకు విధింపఁబడినది కావున నాయచ్చునకు మొదట నిలిచి యవయవము గానుండును. ఉదా. మాయమ్మ (మా + అమ్మ) ఇచ్చట 'మా' అను దానిలోని ఆకారము పూర్వస్వరము. 'అమ్మ' అను దానిలోని మొదటి అకారము పరస్వరము. ఈ అకారమునకు మొదట యడాగమము (య్) రాఁగా 'య' (య్ + అ) అని యయి 'మాయమ్మ' అనురూపమయ్యెను. ఇట్లే మాయూరు మొదలైనవి. యట్, నుక్, టుక్, రుక్, ఇత్యాదులయందలి అకారమును, ఉకారమును, సుఖోచ్చారణార్థముగాని, శాస్త్రీయంబైన ప్రయోజనంబునకై కాదని యెఱుంగునది. ఇట్టి శబ్దంబులయంతమందు హల్మాత్రమేయని గ్రహింపవలెను.

4. సూ—అత్తునకు సంధిబహుళముగా నగు.

వ్యా.—హ్రస్వమైన అకారమునకు సంధి బహుళముగా నగును. బహుళమనఁగా సంధినిత్యముగా వచ్చుట (ప్రవృత్తి), సంధియెంతమాత్రమును రాకుండుట (అప్రవృత్తి), సంధివచ్చి యొకరూపమును, రాక మఱియొక రూపమును, గలుగుట (విభాష), ఆయావిధి సూత్రములలోఁ జెప్పినచోటునం గాక యన్యత్ర వచ్చుట (అన్యదేవ).

ప్రవృత్తిః క్వచిదప్రవృత్తిః క్వచిద్విభాషా క్వచిదన్యదేవ । విధేర్విధానం
చాతుర్విధం బాహుళకం వదంతి " అని కాశికావృత్తి కారవచనము.
నంబులకును నుదాహరణంబులు ముప్పది యెనిమిదవసూత్రమునొద్దం
. మేనల్లుఁడు, మేనయల్లుఁడు (మేన+అల్లుఁడు) ఇయ్యవి సంధి విభాష
కునుదాహరణములు. మొదటి యుదాహరణంబులో సంధి కలిగినది.
సంధిలేక పోవుటచేత యడాగమము వచ్చినది; కనుక రెండు రూపం
పుట్టె నిల్లు, చూడకుండెనుమొదలైనయుదాహరణంబులు. (మూ.)
బుచే స్త్రీవాచక తత్సమ సంబోధనాంతంబులకు సంధి లేదు.

గుళమని చెప్పుటచేత స్త్రీవాచకములకును, (స్త్రీ లింగార్థమిచ్చునట్టి
పదంబులకును, సంబోధనాంతంబులకును, (సంబుద్ధిప్రత్యయ మంత
లు) సంధియెప్పుడును రాదు. 'అమ్మ' ఇయ్యది స్త్రీ వాచకము. 'దూత
కము. చెలువుఁడ! ఇయ్యది సంబోధనాంతము. ఈ శబ్దములయం
సంధిరాదనిభావము. (మూ. వ్యా.) సంస్కృతశబ్దము ... వరనున్న
కలుగునని యథర్వణాచార్యులు చెప్పిరి; కా... యట్టి... సంధికల
గ్రంథంబులయందుఁ బ్రయోగము ... ... గినది
చిచ్ఛబ్దాస్తు సాంగత్యేనైవసాధవః । ... ...
భవేత్" అథర్వణాచార్యవచనము. ...
యందు) ఒకానొకచోట స్త్రీవాచకంబు ... ...
న్నది. ఉదా. గంగనుకాని (గంగ+అనుకాని) ... శబ్దము తత్స
తత్సమసంధి. నెలఁతిచ్చెను (నెలఁత+ఇచ్చెను) ఇది స్త్రీవాచక సంధి.
లైన వానియందు సంధిలేక పోవుట బహుళమనుటచేతనే యని
అనఁగా "వెలాలు" అను రూపము కాదని భావము. తే॥ గీ॥
డిగితి కొమ్మ! యింత! మనుచునిచ్చెఁదాఁ దెచ్చిన యంబరములు"
. ఇందలి "కొమ్మ! యిందము" స్త్రీవాచక సంబోధనాంతంబులకు
సంధిలేమికి యుదాహరణము. చ॥ " అడుగున నుండియుంబదిలమై
టన్నొప్ప ప్రో । ల్చెడనికడంకదంచెనపుఁజేతుల గంగనుకాని
ము. 2ఆ. (గంగ + అనుకాని) చ॥ " ఐడఁకు ... ...
జానువుల్ చారన్" ఆము-4ఆ. (చేష్ట + ఉడిగె) కా॥ " ఈ
ఁ జూడరయ్య సభవారిరంగభర్తంచు ఆము-6 ఆ (రంగభర్త +

అంను) ఇట్టితత్సమాకారసంధి ప్రయోగంబులు కూడఁ గ్వాచిత్కంబుగా నున్నవి. అకారంబునకు "ఆకు, అంత, అయ్య, అమ్మ, అప్ప, అక్క, అన్న" మున్నగు వాని యచ్చులు పరంబగునప్పుడు సంధి నిత్యమని పెక్కు వ్యాకరణంబులు ఘోషించుచున్నవి; కాని "ఆకు" అను శబ్దము పరంబగునపుడు సంధి లేమియు విరళంబుగా నున్నది. శా॥ "పా। టింతు ర్పెద్దలు తద్దనమ్మి నుయిదాఁటో వానికిం జింతయాకంతైనన్" పాండు-4ఆ. ఇకారాంతస్థలంబులలో నాకు శబ్దము పరంబగు నపుడు సంధిశ్రుతి కటువుగా నుండును; కాన "ఉ॥ తా। టాకులలోన వ్రాసిరి పరాంగనఁ గూడినఁ బాపమంచు" క॥ "మఱ్ఱాకునఁ బండెడుదొర ! గుఱ్ఱానికి రెండుకాళ్లు కోడికిపలెనే" మొదలైనవాని యందు "తాటియాకు, మఱ్ఱియాకు" అని ప్రయోగించుటయే రమణీయము. "చ॥ ఉదరమునందు విశ్వమును నున్నది వెల్పల శూన్యమిమ్మెయిన్। బొదలినమఱ్ఱియాకు పయిఁబొచ్చెపు బాలుఁడవై" హరి-ఉ-9ఆ. "సీ॥ అలఘులు ఫణిపీచులభ్రంబు నుడిరావియాకుసైకత మంటులలేను దొనలు" రుక్మాం-1ఆ. "సీ॥ ఈమఱ్ఱియాకొకో యేకార్ణవము నాఁడు శేషాహిశాయికి సెజ్జయయ్యె" భో-2ఆ. పరిమాణార్థకమైన "అంత" యను తెలుఁగు శబ్దంబు పరంబగు నపుడు ప్రాయికంబుగా సంధిసర్వత్ర నిత్యంబు. ఉదా. కొండంత-గోడంత - "తనయంత" అత్యాదుల యందు, వైకల్పికంబును గానంబడుచున్నది. "సీ॥ గీ॥ కానగాఁవచ్చు వేఱపాగడ్తలాస। పడకతనయంత జగములఁ బరఁగుచుండు" నిర్వ-1 ఆ. పైని స్త్రీ వాచకమున్నగు వానికి మూఁడింటికే సంధి కూడదని గ్రంథ కర్తగారి యభిప్రాయము; కాని యేవార్థకంబైన (అవధారణార్థకంబైన) యకారంబునకుఁ గూడ నచ్చు పరంబగునపుడు సంధిలేదని యెఱుంగునది. ఉదా. నీవయునుంగుంజెలివి. ఇచ్చట సంధి కూడదు. అకారంబునకు. "పుట్టినిల్లు" ఇత్యాది కర్మధారయమందే కాకయితరత్రసహితము సంధి చూపట్టెడి. "గీ॥ పాండవజ్యేష్ఠునకుఁ బ్రీతిఁ బరమయౌవరాజ్యమిచ్చితి. కురువృద్ధరాజులొద్ద" భార-ఆది-8ఆ. "సీ॥ ఉగ్రమృగంబులయుదరంబులోనున్న దావవే నీతల్లిదండులొద్ద" భార-ఆర-2ఆ. "గీ॥ సాక్షిగాఁగ మీకు సకలవృద్ధ। రాజులొద్దపర్థ రాజ్యమిచ్చితి" భార-ఆది-8ఆ. "క॥ పుత్రులుఁ బౌత్రులు భ్రాతలు। మిత్రులనరురాజులాజ్ఞ మీఱినచోటన్" భార-విరా-1ఆ. ఉ॥ అమ్మలఁగన్నయమ్మ ముగురమ్మల మూలపుటమ్మ చాల పెద్దమ్మ సురారులమ్మ కడుపాఱడి పుచ్చిన యమ్మ తన్నులోనమ్మినవేల్పు టమ్మల మనంబున నుండెడి యమ్మ దుర్గమా। యమ్మ కృపాబ్ధి నీవుతమహత్త్వకవిత్వపటుత్వ

సంపదల్" భాగ-ప్రథమ. "క॥ చదివించెదనార్యులొద్దఁ జదువుము తండ్రీ" భాగ-సప్త-. "గీ॥ తామరసనేత్రలిండ్ల బందాలుగారె" మను- 2ఆ.

5. సూ—ఏమ్యాదులయిత్తునకు సంధివైకల్పికముగానగు. ఏమి, మఱి, కిషష్ఠి, అది, అవి, ఇది, ఇవి, ఏది, ఏవి. ఇదియాకృతి గణంబు.

వ్యా.— ఏమి మొదలగు వానియొక్క హ్రస్వమైనయికారమునకు సంధి వైకల్పికముగానగును. ఉదా - ఏమంటివి, ఏమియంటివి (ఏమి + అంటివి) ఇట్లే మఱికిచ్చె మొదలయిన యుదాహరణములు. "కిషష్ఠి" అనఁగా షష్ఠీవిభక్తియైన కివర్ణకము. ఆకృతి గణంబు = పోలికచేత నూహింపఁ దగినపదసముదాయము. ఇకార సంధి గలయార్య కవి ప్రయోగంబులు ఏమ్యాదులలోఁ జేర్చుకోవలసినదని భావము. ఆంధ్రభాషా భూషణమందు "బంతిది" (బంతి + ఇది) అను దానికిని, సర్వలక్షణ సార సంగ్రహమందు "ఆనతిచ్చు, మగనాలు, పుసటాలు, బండెద్దు, పెండ్లాడి, వెండుంగరము, పైఁడందెలు, తండ్రేఁడి" మొదలయిన వానికిని, వికల్పసంధి గలదని యున్నది. లాక్షణికుల ప్రయోగంబు లీరయునది. విరుద్ధప్రయోగంబులు కనఁబడినంతమాత్రన ధారాళముగా సాధువులనియెంచఁగూడదు. అహోబలపతి "మగనాలు" అనునది ఇకార నిత్యసంధికి నుదాహరణ మిచ్చెను. "సీ॥ ఓర్మిమైనుప్పిడి యుపవాస ముండనీ మగనాలి సరిఁబోల్పఁ దగదువిధవ" కాశీ-2ఆ. ఉ. ఆసమయంబున న్మగని యింద్రుడును గన్యలు నాక సౌచ్చిధా। త్రీసురరాజ వైశ్యులను దేకువచేయక యెల్ల చోటులన్" ఉత్తరరామాయణము, ఇచ్చట "మగనియాలు" అనియుం గలదు. ఇంకను, ఉ. "ఉంచుదు నట్లుగానఁ దెలివొందిద యతండు" భార-ఉద్యో 1ఆ. ఉ॥ ఆ తెలివెందునుంగలదె యందఱి నాయకు లెప్పు డొక్కమా। చేతుల తీఁటవుత్తుమను చిత్తమెకాని చలింపరేమియున్" భార-ఉద్యో-2ఆ. ఇదియొక టేలనీవు మదినెయ్యదిగోరినఁ జేయువాఁడ" భార-ఉద్యో-1ఆ. "గీ॥ కడఁగియనువుగఁజేసి ప్రాయ్యెడుదుఁ గాని। కత్తిగొడ్డలి యడుగనేఁ గట్టియలకు" భార-విరా-1ఆ. "ఉ॥ ఇట్టితం। డెవ్విధిఁ బొందెనో జగము లెల్లను నేలఁగఁ జాలు తేజమా" భార విరా 1ఆ. "క॥ తెలివొంది యుధిష్ఠిరనిలు। నిలుమని రభసమునఁదాఁకునీసుతుఁగని" భార" ద్రోణ 5ఆ. "క॥ వలసినఁగడకేగెద। నీతలఁ పెయ్యది యానతిమ్ము ధరణీనాథా" భార. విరా 1ఆ. "సీ॥ తెలివొంది మనసు నిశ్చల వృత్తినేకాగ్రమై యున్కరిగొ

నిష్ఠాతిశయము" భార. శాంతి 4 ఆ. "క॥ ఇతఁడని తలంచి మొగము। గ్రతనొందఁగ శయ్యమీఁదఁగనుదోయిలయన్" భార శల్య 1ఆ. "గీ॥ కదిసి డెబ్బదేను కాండంబు లాతని। మేనఁబఱపి యుబ్బుమిగిలినవ్వ" భార. ద్రోణ 4 ఆ. "గీ॥ అఱువదేను తూపులడరింపనతి కేన। క్రూరవేశ్వరుండు గార్ముకంబు" భార. కర్ణ 2 ఆ. "సీ॥ ఒకనాఁడు తీర్థోప యోగిగాని శరుండు నాదల ధరియించు నభ్రగంగ। నాప్రొద్దు ప్రొయి రాజనట్టి నిర్వేదయు భోగంబు లైశ్వర్యములెనిమిదియు" పాండు. 1 ఆ. "ఉ॥ మేలు బలాబలానుజుఁడు మేటి సుమీయబలాబలారియుం। జాలఁడు వానివైఖరులు సారమతిన్నుతి నేయనట్టిగో। పాలకుమారుఁగోరి" రుక్మి. 2 ఆ. "ఉ॥ కెందలిరాకుఁ బాదములఁ గీల్కొనఁ జేసిన యట్టి చిన్నపైఁ। డందెలు గల్లుగల్లు మన నాడుచు నల్లనఁ జేరవచ్చి" రాజశే. 1 ఆ. "తే॥ గీ॥ తిత్తి వెండుంగరము ప్రేలహత్తి యొప్ప" హంస. 4ఆ. ఇత్యాది ఇకారసంధి ప్రయోగంబులు బాహుళకంబుగా నగపడుచున్నవి. ఇఁకనుగవిత్రయేతరగ్రంథంబులయందన్ననో యిట్టిప్రయోగంబులు లెక్కకు మిగిలియున్నవి.

6. సూ.—క్రియాపదంబులందిత్తునకు సంధివైకల్పికముగా నగును.

వ్యా.—క్రియా పదంబులయందు హ్రస్వంబైన యికారమునకు సంధి వైకల్పికము. ఈసూత్రంబునకు వక్ష్యమాణ సూత్రంబు బాధకంబుగావునఁ బ్రథమోత్తమక్రియలయికారంబు దీనికి విషయంబని యెఱుంగునది. ఉదా. వచ్చిరప్పుడు, వచ్చిరియప్పుడు. వచ్చితిమిప్పుడు, వచ్చితిమియిప్పుడు.

7. సూ.—మధ్యమపురుష క్రియలయందిత్తునకు సంధియగును.

వ్యా.—మధ్యమ పురుషక్రియలయందు హ్రస్వంబైన యికారమునకు సంధియగును. అనఁగా నిచ్చట సంధినిత్యము. ఉదా. ఏలితివపుడు. (ఏలితివి + అపుడు.) శ్లో, ఏలితిపుడు, ఏలితిరిపుడు మొదలైన యుదాహరణంబులు. ఇచ్చట నిత్యము గావున "ఏలితివియపుడు" అని చెప్పఁగూడదు; కాని "చ॥ ఇదె శమనాజ్ఞ ద్రోచితిరియెచ్చట నుండిట వచ్చినారలు" అను ప్రయోగము విసంధిగాఁ గనఁబడుచున్నది. ఇప్పద్యము కవులషష్ఠమునం దున్నట్లు సర్వలక్షణసారసంగ్రహమందుఁ గలదు. ఇట్టి ప్రయోగములు నిరాకరంబులు. ఆంధ్ర శబ్ద చింతామణి యందో! మధ్యమపురుషేకారంబునకు సంధి "నిత్యమనుత్తమపురుష క్రియాస్వితః"

అను సూత్రముచేత విధింపఁబడినది. సూత్రార్థము—"అనుత్తమపురుష క్రియాసు = ఉత్తమపురుషవ్యతిరిక్తక్రియాపదంబులయందు, ఇతః = హ్రస్వేకారంబునకు నిత్యమ్ = నిత్యముగా సంధియగును" అని పూర్వులు వ్యాఖ్యానము చేయుచుఁ బ్రథమోత్తమ పురుషంబులు కిమాదిగణంబులోనివి గానవానియికారంబునకు సంధి వికల్పమని వ్రాసి దానికిఁ బ్రోద్బలంబుగా "ప్రథమేచోత్తమేచైవ క్రియేతో వాధ వేద్యతి। నిత్యమన్యస్యవికృతౌ క్త్వార్థేతో నధ వేత్సదా" అను అధర్వణకారికలను బ్రమాణముగాఁ జూపిరి. అప్పతిమ్మకవ్యాదులు మూలసూత్రమునందు "అనుత్తమపురుష క్రియాసు" అని యుత్తమపురుషనే వర్జించినందున మధ్యమపురుషేకారంబునకుం బోలెఁ బ్రథమపురుషేకారంబునకును, నిత్యసంధిరావలయుననుచు "మ. "బలభిద్వాహ్యోపరేతరాజవసుధాపాల్ పద్మపత్త్రేక్షణం। బలఁగూర్చుండెడి యుండెడురంగదిని యుర్థింపత్ప్రదేశంబున। స్థలనాళీక మృణాలనాళలతికానవ్య ప్రణాళీమిళ। జ్జల నాలాపక ధారాధారాధవళీలాలోలచేలస్ఫురత్॥ నైష - 3 ఆ" "క. విరచించెను శ్రీనాథుఁడు। ధరణిని శృంగారనైషధంబునఁగూర్చుం। డెడి యుండెడునని కావల। పరపురుషక్రియలఁ బ్రకృతిభావముగలదే॥ అప్ప-5 ఆ" అని ప్రథమపురుషంబులకు సంధి కూర్చని శ్రీనాథాదికవీంద్రుల నాక్షేపించిరి. అయ్యాది యతిసాహసంబు. "నిత్యమనుత్తమపురుష క్రియాస్వితః" అను సూత్రంబులో నుత్తమశబ్దంబుచేత నుత్తమపురుషంబును, పురుషశబ్దంబుచేఁ బ్రథమపురుషంబును, గ్రహింపఁబడును. అట్లు గాక యీసూత్రంబునందు నొక యుత్తమపురుషనే వర్జింపఁదలంచినయెడల 'నిత్యమనుత్తమ క్రియాస్వితః' అనియే లాఘవముగా సూత్రము చేయవలసియుండెఁ గావ్యర్థంబుగాఁ బురుషశబ్దంబు సూత్రంబులోఁ గ్రహింపుట యేమిప్రయోజనంబు? కావున సూత్రగతమైన పురుషశబ్దంబుచేత 'ప్రథమాతిక్రమణే కారణాభావాత్' అనున్యాయంబునఁ బురుషంబులలోఁ బ్రథమంబైన ప్రథమపురుషంబు గ్రహింపఁబడును. కావున 'ఉత్తమ ప్రథమ పురుష క్రియల ఇకారంబునకుఁదక్క మధ్యమపురుషేకారంబునకు సంధి నిత్యము' అనిన యర్థంబు ఫలించుచున్నది. పై సూత్రంబునకు నట్టియర్థంబూహించియే యాధర్వణాచార్యులు 'ప్రథమేచోత్తమేచైవ' ఇత్యాదిపూర్వోక్తకారికను వివరించియుండిరి. కాన నిక్కాలకశబ్దశాసనస్మృతులు గావి యపూర్వంబు గాదు. పూర్వోక్తమూలసూత్రంబులోఁ బురుషశబ్దంబు నుపన్యసించిన వాగనుశాసనునికి నట్టి తాత్పర్యంబున్నది యన్నందులకు క్రిందిహేతువులు కూడ నిదర్శనముగా నున్నవి. ఆంధ్రశబ్దచింతామణి, బాలక పరిచ్ఛేదము, సూత్రము 37 "పరేషాంతుప్రథమోత్తమమధ్యమవత్" 39 సూ. "ఏషాంబహుత్వేమధ్యమవత్" క్రియా

పరిచ్ఛేదము. 18 సూ 'ప్రథమైకవచనలోపస్తద్ధర్మాతీతయోః క్రియాణాంస్యాత్' 25 సూ. "ఉత్వయుతావనకారౌ స్యాతాం మధ్యోత్తమైకవచనానాం" ఇత్యాది సూత్రములయందుఁ బురుష శబ్దంబులేకుండనే సూత్రలాఘవంబునకై యుత్తమ మధ్యమాది శబ్దంబులే సూత్రంబులో మేళగింపఁబడినవి. కాఁబట్టి తక్కినసూత్రంబులకు విరుద్ధముగా నీమధ్యమపురుషసంధిసూత్రంబులో నుత్తమశబ్దంబే కాక పురుష శబ్దంబుచ్చరించుట ప్రథమపురుష సంగ్రహణార్థంబని స్పష్టంబగుచున్నది. క్రియా పరిచ్ఛేదములో "తిఙ్మధ్యనామకాస్స్యుర్మధ్యమపురుషాశ్చయేరమాంతాశ్చ" అను ముప్పదియేడవసూత్రములోఁగూడఁ బురుషశబ్దంబునకు సార్థక్యంబు గలదు. ఈసూత్రంబులో 'యేరమాంతాశ్చ' అను రెండవ వాక్యములోనికిఁ బూర్వవాక్యంబులో నున్న 'మధ్యమ పురుషాః' అను పదంబులోని పురుషశబ్దంబనువర్తించి రేఫమకారాంతంబులైన పురుషంబులుకూడ 'తిఙ్మధ్య' సంజ్ఞ కలవి యగును; అనినయర్థంబిచ్చును. కాన నిచ్చటి పురుషశబ్దంబు వ్యర్థంబు గావని యెఱుంగునది.

8 సూ.— క్త్వార్థంబైన యిత్తునకు సంధిలేదు.

వ్యా.—క్త్వార్థకమై హ్రస్వంబైన యికారమునకు సంధికలుగదు. ఉదా. వచ్చి యిచ్చెను. (వచ్చి + ఇచ్చెను) ఇచ్చట 'వచ్చిచ్చెను' అని యనఁగూడదు. అడిదము సూరకవి తనకవిసంశయవిచ్ఛేద మందలి ప్రథమతరంగము నందు 'గీ॥ ఇడగవచ్చును ల్యప్పుపై నిత్యసంధి। మాత్రమొక్కొక్కచోటను మట్టుమీఱఁ। గోలుతు నఘుమడంపఁ గోరిందుశేఖరు। నన్నయట్లు కవిజనానుమతిని' అను లక్షణమును జూపి కొన్నిలక్ష్యంబులను జూపిరి. అట్లుచూపినలక్ష్యంబులలో రెండు భారతములోనివి. 'క॥ ఇతఁడు మదీయాగ్రపురో। హితుఁ డితనికి నెల్లపనులు నెఱిఁగించిపుడే' భార-ఉద్యో-1 ఆ. పెక్కింటి యందు 'ఎఱిఁగించి తగన్' అను పాఠము గలదు. క॥ నమ్ముముకైదువు మోపగు। జమ్మివెసం బ్రాఁకివిడిచి చాపము నాకం। గిమ్మనుడుఁ జేయునదితే। కమ్ముగ్గుండమ్మహీజమలసత నెక్కెన్' భార-విరా. 4ఆ. ఇప్పద్యము నందలి 'అందిమ్ము' అను ప్రయోగమును జూచి పెక్కురు క్త్వార్థకంబని భ్రమపడుచున్నారు; కాని యియ్యది 'నిలుచుండి' మున్నగువాని వలె ధాతుపల్లవంబని యూహించుట సుకరము. 'సీ॥ తమసేఁగిఁ జెప్పలోదయ మీఱపిని చీరఁజించిచ్చు వారిదీవించువారు' ఆము- 6-ఆ. 'మ॥ వెఱచిట్లంబుధినాథనందనులు దోర్వీర్యంబు సాలించియం। దఱుపాఱంగ నిశాచరేంద్రుఁడు జయోత్సాహంబునన్ వెన్నడిన్। దఱుమంగా' నిర్వ-5ఆ. ('వెఱనిట్లంబుధి' అని పాఠాంతరము) 'చ॥ ఎఱింగెఱింగినా। వలువిదియేల

కట్టుకొని వచ్చునుదానవి' భాగ- 9 స్కంధ. 'క॥ ఎఱిఁగెఱిఁగియుండియకటా। కొఱవిందలఁ గోఁకు కొనుటకుం దలపెట్టన్' రాజశే-2ఆ. 'శా॥ నేఁడే తెంచు ప్రయత్నమున్న నకటా నీచేతఁ జెప్పింపఁడే' ప్రభా-4ఆ. ('చెప్పింపఁడే' అని కల్పితపాఠము) 'ఉ॥ ఇచ్చెనెడం బదార్థ మడిగిచ్చునొ తాదయ సేయఁగాదన। న్వచ్చునొ' విజయ-1ఆ. చ. 'అనవలసంటిగాకెఱుఁగవా యొకమాటనె మర్మకర్మముల్' విజయ-1ఆ. 'చ॥ మీ। రిదెశమనాజ్ఞఁ ద్రోచితిరియొక్కెడినుండిట వచ్చినారు' కవులషష్ఠము. 'చ॥ నిగిడిరువైపులన్ వెడలనేటయి నీటగువీటికోటడాల్' శుద్ధాంధ్రరామాయణము (అడిదము భాస్కరకవివిరచితము) 'ఉ॥ ఆ। హానిపుణోక్తులుం జెనకనాబిడ చూచిటు రమ్మటన్నచో' హంస-3ఆ ఈప్రయోగంబులు నిరాకరంబులు.

9. సూ.— ఇఁకాదులకుఁ దప్ప ద్రుతప్రకృతికంబులకు సంధిలేదు. ప్రథమేతర విభక్తి విధి నిరవకాశంబుగావున దీనిని బాధించెడిని.

వ్యా.— ఇఁక మొదలైనశబ్దంబులకుఁగాక ద్రుతమంతమందుఁగల శబ్దంబులకు సంధి లేదు. ప్రథమేతరవిభక్తి సూత్రము (రెండవ సూత్రము) అవకాశములేనిదగుటంజేసి యీసూత్రమును బాధించును. అనఁగా రెండవ సూత్రమునందుఁ బ్రథమేతర విభక్తులకును, వర్తమానార్థక చువర్ణకంబునకును, సంధివైకల్పికమని చెప్పంబడియె. ఆయుభయంబులును, ద్రుతప్రకృతికంబులు. ఈ తొమ్మిదవ సూత్రంబులో "ఇఁకాదులకుఁదప్ప ద్రుతప్రకృతికంబులకు సంధిలే"దని శాసించుటంజేసి ప్రథమేతర విభక్తులందును, చువర్ణకస్థలంబునందు నుసయిత్తము సంధిలేకపోవలసియుండును. అట్లయినచో సంధిప్రకరణంబులోని రెండవసూత్రము (ప్రథమేతర విభక్తి విధి) నిరవకాశంబగును. అనఁగా నుదాహరణములేక వ్యర్థంబగును; గాన నిరవకాశంబయిన యీరెండవసూత్రము "వచ్చునిపుడు" ఇత్యాది ద్రుతప్రకృతిక స్థలంబులలో సంధి రానీయక సార్థకంబైన యీనవమ సూత్రంబును బాధించునని భావము. "వచ్చునిపుడు" అనుదానింబలె ఉండెడినతఁడు, చూడనైతి మొదలగు మిగిలిన యుదాహరణంబులు గ్రహించుకొనునది. ఇఁక, ఇఁగ, ఎట్టకేలకు, ఎట్టకేని; ఇయ్యవి యిఁకాదులు. వీనికి సంధి వైకల్పికము. ఉ. ఇఁకనైన, ఇఁకైన. ఇట్లే ఇఁగ మొదలైన యుదాహరణంబులు.

10. సూ.—అచ్చునకామ్రేడితంబుపరంబగునపుడు సంధితఱుచుగనగు.

వ్యా. అచ్చునకు నామ్రేడితము పరంబగునపుడు సంధి తఱచుగఁ గలుగును
రెండుమాఱు లుచ్చరింపఁబడు దానిలోని రెండవది యామ్రేడితమనంబడును. ఉ. ఔ
ఔరౌర (ఔర + ఔర) దీనిలోని రెండవ "ఔర" అనునది యామ్రేడితమ
తఱచుగ ననుటచేత వైకల్పికముగా సంధి కలుగునని భావము. "ఆమ్రే
తంద్విస్త్రిరుక్తం" అను నామలింగానుశాసన వచనంబువలన రెండుమూఁడుమాఱు లుచ్చ
రింపఁబడిన శబ్దంబులలో నన్నింటికిని నామ్రేడితమనునర్థమగుచుండినను వ్యాకర
పరిభాషచేఁ దుదిశబ్దంబునకే యీసంజ్ఞ చెల్లునని తాత్పర్యము. ఈ సూత్రంబునం
"తఱచు" అనుశబ్ద ముపయోగించుటచేత "ఏమేమి" (ఏమి + ఏమి) ఇత్యాదు
యందు వైకల్పికసంధియు, "ఏగియేగి" (ఏగి + ఏగి) ఇత్యాది క్త్వార్థంబు
యందు సంధ్యభావంబును నిర్బాధము. "ఆహాహా", ఓహోహో, ఎట్టెట్టు మొదలై
యుదాహరణంబులు "ఔరౌర" అనుదానివలె గ్రహింపవలెను.

11. సూ.—అందువగాగమంబులందప్ప నపదాదిస్వరంబు పర
బగునపుడచ్చునకు సంధియగు. అందువగాగమంబుల
పరంబులగునపుడు యథాసంభవముగా గ్రహించునది.

వ్యా. విభక్త్యంతము కానిశబ్దముయొక్క మొదటియచ్చు పరంబగునపుడుసం
వచ్చును. "అందు, అవ" ఈశబ్దంబులు విభక్త్యంతములుకాకపోయినను బహుళ సంధి
బొందవచ్చును. ఉ. మూరెఁడు (మూర+ఎఁడు) ఇచ్చట "ఎఁడు" అనునది పరిమాణా
ర్థకమైన ప్రత్యయముగాని, విభక్త్యంతముకాదు ; కావున సంధికలిగినది. అర్థించు
(అర్థ + ఇంచు) నిర్జించు (నిర్జి + ఇంచు)" ఇచ్చట "ఇంచు" అనునది యాగమము
గాని విభక్త్యంతముగాదు ; కావున సంధిగలిగినది. "అందు, అవ" అనునవి పరంబు
వపుడు కవి ప్రయోగానుసారంబుగా గ్రహింపవలెను. అనఁగా "అందు" అనున
పరంబగునపుడు "హరియందు" మొదలగువానియందు సంధిలేమియు, "రాములందు
రాములయందు" మొదలైనచోటులందు వైకల్పికసంధియుఁ గలుగును. అవగాగమం
పరంబగునపుడు "ఎనిమిదవది, ఎనిమిదియవది. తొమ్మిదవది, తొమ్మిదియవది. పదు
పదియవది" ఇత్యాదులయందువికల్పంబును, "పదునొకొండవ" ఇత్యాదులనిత్యంబు స
సిద్ధించును.

12. సూ.—కుఱు చిఱు కడు నడు నిడుశబ్దముల ఱ డ ల కచ్చు
పరంబగునపుడు ద్విరుక్తటకారంబగు.

వ్యా.—"కుఱు, చిఱు, కడు, నడు, నిడు" అనుపదంబుల యొక్క తుదనున్న

ఱ డ లకు నచ్చు పరమైనపుడు ద్విత్వటకారమగును. ఉ. కట్టుసురు (కఱు + ఉసురు) ఇచ్చట నచ్చు పరమైనది; కావున "కఱు" అనుదానియందలి శకట రేఫమునకు టకారద్విత్వము వచ్చును. అప్పుడు "కట్ + ట్ + ఉ + ఉసురు" అనియగును. తరువాత టకార ద్విత్వము పదాంత మైన యుకారముతో మిళితంబై "కట్టు + ఉసురు" అనియగును. పిమ్మట ఉకారసంధిచే "కట్టుసురు" అనియగును. (కట్టు+ఉసురు) ఇట్టి నట్టిల్లు, నిట్టూరుపు, చిట్టెలుక, కట్టెదురు మొదలైన యుదాహరణంబులు గ్రహించునది. "క" కడునెండయెక్కెనంతకు। నుడుగక యచ్చనుప నడిచి యుగ్రాటవిలో" భార - అర - 2 ఆ. క ॥ కడునధికు తోడఁదొడరినఁ। బొడిచిన నొడిచిన సుబుధుపురుషగుణంజేర్పడుఁగాక "భార - సభా - 1 ఆ." అనుపద్యములందలి. "కడునెండ, కడునధికుతోడ" అనుప్రయోగములందిలకించి "కట్టెండ, కట్టధికుతోడ" అనియుండందగిన వంచునట్లుండుట దోషమని కొందఱు భ్రమింతురు; కాని. యట్లనవలదు. "కడునెండ, కడునధికుతోడ" అనునపుడు సమస్తపదము (సమాసపదము) కాకవ్యస్తపదము; (అసమాసపదము) కావుననే మధ్యసముచ్చయనకారంబు గాన్పించుచున్నది. ఈ సూత్రములో సమాసమని చెప్పకున్నను నీసంధి సమాసస్థలంబులలోనే వచ్చునని యెఱుంగునది. "కఱు, చిఱు" శబ్దంబులు క్రమంబుగా కఱుచ, చిఱుత" శబ్దంబులయొక్కలుప్తశేషంబులు. ఈ లోపమిశ్రశబ్దంబులకు వృత్తియందుఁగలుగును. కొందఱు "చిట్టెలుక, చిట్టాముదము, చిట్టుదుకు, చిట్టడవి" ఇత్యాదులయందు "చిట్టి" శబ్దంబనియు, నచ్చుపరంబగునపుడు దాని ఇకారంబునకు సంధి నిత్యంబనియు, హల్లు పరంబగునపుడు వికల్పంబుగా నేకటకారంబునకు మాత్రము లోపంబనియు, వక్కాణింతురు. ఉదా. చిట్టిచాప, చిటిచాప మొదలైనవి. "చిట్టి" శబ్దమందలి ద్వితీయటకారమ్ము వైకల్పికముగా లోపించుటకుఁ బ్రకీర్ణపరిచ్ఛేదమందలి యెనిమిదవ సూత్రముచూచుకొనునది.

13. సూ.—ప్రథమమీఁది పరుషములకు గ స డ దవలు బహుళముగానగును. అప్పు డిప్పు డెప్పుడను శబ్దములు నిత్యైకవచనాంతములు—వాగనుశాసనులు యుదాతదాయని గ్రహించుట ప్రపంచార్థమని యెఱుఁగునది. ఈకార్యము కళలగు క్రియాపదములమీఁద సహితము కానంబడియెడి.

వ్యా.—ప్రథమమీఁది పరుషములకు (క, చ, ట, త, ప, లకు) గ, స, డ,

ద, వ లు బహుళముగా నగును. బహుళశబ్దార్థము నాల్గవసూత్రమున వివరింపఁబడ్డది.
ఉదా. వాఁడు కొట్టె, వాఁడు గొట్టె (వాఁడు+కొట్టె) ఇచ్చట కకారమునకు గకార
మువచ్చినది. ఈయాదేశము తఱచు వికల్పముగా వచ్చును. ఇట్లే మీఁదుతలఁడు మొదలై
నయుదాహరణంబులు. మీరు తలఁడు (మీరు తొలఁగుఁడు) ఇయ్యది తలఁగుధాతు
వునుండివచ్చినరూపము. ఈరూపము పిలుచు మొదలైనవానికిఁ గ్రియాపరిచ్ఛేదమందలి
నూటొక్కవ సూత్రంబున 'తలఁగు' అనుదానిలోని యంత్యవర్ణము లోపింపఁగా "తలఁడు"
అనియైనది. క. నలుఁడును ధరణీరాజ్యము । తలఁగఁగ సర్వంబు నపహృతంబైనఁ గడున్ ।
దలరి దమయంతిఁ దోడ్కొని । వెలువడియె" భార, ఆర, 2 ఆ. కొన్ని వ్యాకరణపాఠముల
యందు "తలఁచు" అనియున్నది; కావున నిచ్చటి ప్రకరణము బట్టి చూచినను, క "నిలువుము
కొలువుము పిలువుము । గెలువుము విడువుము మనఁగాఁ దగిన బహుళశబ్దం । బులకుం దృతీయ
వర్ణము । తొలఁగిన దోషంబు లేదు తుహినాంశుధరా" అను కవిసంశయవిచ్ఛేద
ప్రథమతరంగమందలి యిరువదియొకండవ లక్షణమందు నిలుచు మొదలైన శబ్దములు
చూచినఁ బ్రకరణంబున నన్నియుఁ జువర్ణాంత ధాతువులగుటం బట్టి "తలఁడు"
అనునది తలఁచు ధాతువునుండి వెడలిన మధ్యమపురుష ప్రార్థనాద్యర్థకమని కొందఱభి
ప్రాయము. పక్షద్వయంబును విచక్షణులు విమర్శింతురుగాక! "అప్పుడు, ఇప్పుడు
ఎప్పుడు" అను శబ్దంబులు నిత్యైకవచనాంతంబులని మూలంబులోఁ జెప్పంబడియె.
నిత్యైకవచనాంతంబులనఁగాఁ బ్రథమావిభక్తి నిత్యైకవచనాంతంబులనియే గ్రంథ
కర్తగారి తాత్పర్యము. వేఱొక విభక్త్యంతంబులైనచోఁ బ్రథమావిభక్తిస్థలంబునఁ
బ్రవర్తించునట్టి యీసూత్రము క్రింద "అపుడుచనియె" అని యుదాహరణంబుగ
దీసికొనుట యెట్లు యుక్తంబగు? ఇచ్చట నొకపూర్వపక్షి అపుడులోనైన యవ్యయం
బులు ప్రథమావిభక్త్యంతంబులు కావనియు, "శ్లో॥ తిఙ్మధ్య శేషషష్ఠీసుస్కర్మ ప్రవ
యజవిభక్తీః । కిఞ్చిత్ప్రశంసనాద్భుత సన్తాపయదాతదాకిమేవాంశ్చ । క్త్వా
ష్ణీమాద్యానభిదధతి కలా ద్రుతోనయేషాంస్యాత్ " అని నన్నయభట్టారకుం
డాశబ్దములను వివరించిన యార్యావృత్తంబులో "సుస్కర్మ ప్రవచనీయజ విభక్తి
అని ప్రథమావిభక్త్యంతంబులను గళలనుగాఁ బరిగణించి యావృత్తమధ్యంబులో
"యదాతదాకిమేవాంశ్చ" అని యదాతదార్థకములైన "ఎపుడు, అపుడు" శబ్దం
బులుకూడఁ గళలని (నన్నపార్యుఁడు) నుడివెననియు, నిజంబుగా యదాతదార్థకంబులు
ప్రథమా విభక్త్యంతంబులైయైనయెడల వృత్తారంభంబున "సుస్" అను విభక్తి
(ప్రథమావిభక్తిని) గ్రహించినందుననే " ఎపుడు, అపుడు " శబ్దంబులు సయితము
గ్రహింపఁబడును గాన నట్లు నిరూపించి చెప్పుట పునరుక్తమనియు, నూహించి యపుడు

పైనశబ్దంబులు ప్రథమావిభక్త్యంతంబులు కావని పూర్వపక్షము చేయదని [illegible]. ఆపూర్వపక్షంబునకు "వాగనుశాసనులు యుదాహరించుట యని గ్రహించుట ప్రమాదార్థమని యుండుగనది" అనిన బాలవ్యాకరణంబులోని వాక్యము సమాధాన వాక్యము. అట్లే నన్నయభట్టారకుండు "దృశ్యాదివైకృత్యంబులో "బుక్" అను కథక్తిని (ప్రథమావిభక్తిని) గ్రహించుటచేతనే యుదాహరించెను, (ఎప్పుడు, అప్పుడు శబ్దంబులు ప్రథమావిభక్త్యంతంబులు కా[illegible]) గ్రహించబడినవి యు, [illegible] వాక్యములో "యుదాహరణ" అని గ్రహించుట ప్రమాదార్థమే (స్వప్రార్థమే) [illegible] యు, భావము. (బా. వ్యా.) [illegible] ([illegible]) [illegible] క్రియలమీఁదఁగూడఁ గనఁబడును. ఉదా. [illegible], [illegible] ([illegible]) ఇందలి [illegible] [illegible]. [illegible] వచ్చిన "[illegible]" అనుదానియందలి [illegible] యుదాహరణము. [illegible].

శ్లో. [illegible] । [illegible] । [illegible].'

అని శృంగారభూషణమునందు, [illegible], [illegible] "ఎ, ఏ, అ" ఇత్యాదులను, [illegible], [illegible], [illegible] శబ్దంబులను, [illegible]. [illegible] యుసమాసమందుఁగూడ [illegible]. "[illegible]" [illegible] । [illegible] । [illegible] [illegible] ।[illegible]" అని [illegible] సంగ్రహమందుదాహరించి [illegible] కలిగినందులకు ఉదాహరణంబులు [illegible]. [illegible] ప్రథమాంతంబులమీఁది [illegible] నిత్యము గా గసడదవాదేశమనియు, [illegible] మనియు, [illegible]. కావున [illegible] సంగ్రహించుటకై [illegible] గసడదవాదేశవిధి "బహుళ" [illegible]. [illegible] "శే॥ [illegible] వాక్యము" అను పైపద్యములోఁ [illegible] ప్రకారముగ [illegible] వాదేశము వికల్పమునను "సూ॥ [illegible] । [illegible] చేయొందుఁగా। వరిగం బొందుట [illegible]" అను [illegible] "[illegible]" అనిన [illegible]

నున్న "తగన్" అనుశబ్దమందలి తకారంబునకు దకారాదేశము రాలేదని దీని నుదాహ
రణముగాఁ దమ సర్వలక్షణ సారసంగ్రహమందు లిఖియించిరి. కాని, యట్లువలుకుట
యవిచారితరమణీయమని తోఁచెడిని. ప్రకృతంబైన "కానన్" అనునవ్యయము ద్రుత
ప్రకృతికముగదా! ఇచ్చట "ద్రుతప్రకృతికము మీఁది పరుషములకు సరళములగును."
అను సంధిపరిచ్ఛేదములోని పదునాఱవ సూత్రంబున "తగు" శబ్దతకారంబునకు సర
ళంబైన దకారాదేశము న్యాయ్యమగుచుండఁగా నిట్టిద్రుతాంతస్థలంబులో నాతండు
గసడదవాదేశంబు శంకించుకొని యావ్యయముమీఁద వికల్పముగాన రాలేదని
యెట్లువక్కాణించెను? "క" అమరకృతులందుఁ బ్రథమాంతములపయిన్నిల్చుక
చటతపలకునాదే। శము గసడదవలగు న్ని। క్కమ యాత్మా స్తత్పదములు గాక
మహేశా" అని సర్వలక్షణ సారసంగ్రహమందే ప్రథమాంతంబులపై గసడవాదేశ
విధివిధింపఁబడినది. ప్రకృతంబైన "కానన్" అను శబ్దంబు పంచమ్యర్థమును (కానన్ =
ఆహేతువు వలన) బోధించునట్టి ద్రుతాంతావ్యయమైయున్నయది. తిమ్మకవీంద్రుండు
"అపుడు, ఇపుడు, ఎపుడు" ఇత్యాదులువోలె ద్రుతాంతములు కానియవ్యయముల
మీఁదను గసడదవాదేశము రానియందులకు నుదాహరణము చూపెనేని యెంతయు
న్యాయ్యంబుగా నుండును. ద్రుతాంతము సరళాదేశంబునకును, కళాశబ్దము గసడద
వాదేశంబునకును, విషయంబులని సుప్రసిద్ధంబుగదా! కావున నవ్యయముమీఁద గస
డదవాదేశంబునకుఁ బ్రకృతస్థలంబుదాహరణంబుగాఁ జూపుట విమర్శనీయంబు.
కొందఱు "కానన్" అనునది ద్రుతాంతమే యైనను మహాకవియైన తిక్కనసోమయాజి
నకారలోపము నిపతించి సరళాదేశము రాకుండఁ జేసెననియు, నట్టిప్రయోగంబు
లకు "నిరంకుశాః కవయః" అను లోకోక్తియె శరణంబనియు, వక్కాణింతురు.
మఱికొందఱు పైపద్యపాఠంబులో "కానతగన్" అను పాఠంబు ప్రామాదికంబని
యు, నచ్చో "కానతేగన్" అని పఠింపవలెననియు; కాన = వనము. తెగన్ = నశిం
చఁగానని యర్థము చెప్పుచు నీరెండు శబ్దార్థంబులకును "వనా। వృతవృత్తంబులు గా
సింహములకున్" అను పదార్థంబులతో నన్వయంబనియు, (అనఁగా - వనమునశింప
గా వనముచేత నావరింపఁబడనిప్రవర్తనలుగలసింహములకు శీఘ్రముగాఁగీడు సం
భవించునని యన్వయ క్రమము) వనార్థకమైనకానశబ్దంబు ప్రథమాంతమైన కళ
నందున "తెగన్" అనుచోట దకారాదేశము వికల్పముగా రాలేదనియు, వాదింతురు
ఇఁక మదీయాశయంబిట్లు తోఁచెడిని. ప్రకృతపద్యంబునకు మాతృకయైన భా
ద్యోగపర్వసంస్కృత శ్లోకముయొక్క యర్థము, ఆంధ్రీకరించినపద్యంబులో సరి
దేఁ బడినవో లేవో బింబప్రతిబింబభావవిమర్శనంబునకై సంస్కృతాంధ్రంబులుభయ

బును నిచ్చటఁ బ్రదర్శింపఁబడును. "శ్లో॥ వనం రాజా ధృతరాష్ట్రస్సపుత్రో వ్యాఘ్రాస్తే వై సంజయ పాండుపుత్రాః।..............................॥

"శ్లో॥ నిర్వనో వధ్యతే వ్యాఘ్రో। నిర్వ్యాఘ్రం ఛిద్యతే వనం। తస్మాద్వ్యాఘ్రో వనం రక్షేత్। వనం వ్యాఘ్రం చ పాలయేత్". ఆంధ్రీకృతపద్యము. "మ॥ ధృతరాష్ట్రుండును బుత్రులు న్వనము కుంతీనందనుల్ సింహము। ల్మతినూహింప నసింహమైన వనము న్నర్దింతు రెందున్వనా। వృతవృత్తంబులు గాని సింహములను న్వేగంబ చేటొందుఁగా। నతగంబొందుట కార్యమీయుభయమున్సంతుష్టిమై నున్కికిన్" పైనుదాహరించిన శ్లోకంబులో రేఖానిర్దిష్టములైన కడపటి రెండుపాదంబులకును బద్యంబులో రేఖాచిహ్నితమైన చతుర్థపాదము ప్రతినిధిగా వ్రాయఁబడెను. వ్యాఘ్రము వనంబును, వనంబు వ్యాఘ్రంబును, రక్షింపవలెనని చెప్పిన శ్లోకతాత్పర్యమేమనఁగా వనవ్యాఘ్రములు పొందుగా నుండవలెనని ఫలితార్థము: కాననట్టి తాత్పర్యమునే పైపద్యచతుర్థపాదము తెలియఁజేయుచున్నదని యెఱుంగునది. పైపద్యమునందలి చతుర్థపాదంబు యొక్క యర్థము:— ఉభయమున్ = వనవ్యాఘ్రంబులు రెండును, సంతుష్టిమైన్ = సంతోషముతో, ఉన్కికిన్ = ఉండుటకై, కాన = వనము, తగన్ = యుక్తముగా, పొందుట = కలిసియుండుట, కార్యము = ఆవశ్యకము. పై పాదములో నుభయసంతుష్టికై వనంబు కలియుట మంచిదని స్పష్టమగుచున్నందున నుభయశబ్దము చేతనే సింహంబు కూడ వనంబుతోఁ గలిసియుండుట మంచిదన్న యర్థము కరతలామలకముగా స్ఫురించుచున్నది. కావున వాక్యంబులోని పదార్థంబుల సంబంధంబుచే సింహవాచకపదంబు యొక్క యావసరంబు లేకుండనే యాక్షిప్తమైన సింహంబులు, అధ్యాహార్యంబులని తెలిసికొని సుధీమణులు "కానన్" అను దుష్టసంధిహేతుద్రుతాంతపదపాఠంబును, "కాన తెగన్" అను మూలవ్యతిరిక్త పునరుక్తదోషభూయిష్ఠచ్ఛేదార్థకశబ్దయుక్తపాఠంబును, వితర్కించుచుఁగవిపై దోషంబుల నారోపింపకుందురుగాక! సంస్కృత శ్లోకములోనున్న వ్యాఘ్రపదంబునకుఁ బద్యములో "సింహము" గ్రహింపఁబడియె. అందునఁ బద్యతాత్పర్యము మాత్రము చెడదు గాన నయ్యాదికవిరచనకు దోషంబు మేళగింపదు.

14. సూ.—తెనుఁగులమీఁది సాంస్కృతిక పరుషములకు గ స డ ద వలు రావు.

వ్యా. తెనుఁగు శబ్దముల తరువాత వచ్చిన సంస్కృతపదముల కచటతపలకు

(పరుషములకు) గ స డ ద వలు రావు. ఉదా. వాఁడుకంసారి (వాఁడు+కంసారి) ఇచ్చట రెండవశబ్దము సంస్కృత సమముగనుక నాకకారము గకారముగా మాఱదు. కనుక "వాఁడుగంసారి" అనఁగూడదు. వీఁడుచక్రపాణి, ఆయదిటంకృతి, ఇదిపథ్యము, మొదలైనవిల్లే. తిక్కనకవికృతంబగునిర్వచనోత్తరరామాయణము నందు "క. అదిమొదలుగాఁగవిష్ణుని|మదినిల్పి యతఁడునాకు మగఁడగునని యి|ట్లు దపంబుసేయుచుండెద" 5 ఆ. అనియుఁ, గాశీఖండము నందు "క. ఎవ్వం| డు పఠించెడువాఁడు ధన్యుఁడు మునిప్రవరా" అనియును, వసుచరిత్రమునందు "మ. పెం| పువరీక్షింపమె నింపమో చెలియ యేభూపాలురందైన" అనియును, ఉత్తర హరివంశంబునందు "శా. వీ| రఘ్లోషించిన నంతకుండుఁ జెడుమీరాయోర్చువారు." 4ఆ. అనియును, నిత్యాదిప్రయోగంబులు సంస్కృతపదంబుల క చ ట త ప లుగసడ దవలుగా మాఱియుండుటకుఁగొన్ని కలవు. తపశ్శబ్దభవము "తబము, తబసు" అని యుంగలదుకావున "ఇ| ట్లుదబంబు" అని గ్రహించిన నిర్దోషంబగును. తక్కిన చోట్లఁగూడ వీరిమతంబున సవరింపవలసియుండును. "నవికృతిశబ్దాత్పరత స్సంస్కృతికానాం భవంతి గ స డ ద వాః" అనునాంధ్రశబ్దచింతామణి సూత్రంబునకు సరియైన యాంధ్రీకరణముగా నీసూరిగారు సూత్రమురచియించినారు. దీనంజేసి తెలుఁగులమీఁది తత్సమశబ్దంబుల పరుషంబులకు సరళాదేశము రాఁగూడదుగాని తత్సమంబులమీఁది తత్సమంబులయొక్కగాని, వికృతిశబ్దంబులయొక్కకాని, పరుషంబులకు సరళాదేశము నిర్వివాదమని యెఱుంగునది. కావుననే "క॥కావలియై సురరాజ్య| శ్రీవాలింపంగఁ దగువిశేషంబుననం| భావితుఁడు నహుషుఁడనఁజను" భార- ఉద్యో- 1ఆ. అను నిప్పద్యమందలి "శ్రీవాలింప" ఇత్యాదులందుఁ దత్సమంబైన "శ్రీ" శబ్దంబుకంటెఁ బరంబగు "పాలించు" అనుతత్సమశబ్ద పకారంబునకు వాదేశప్రాప్తి సంగతంబగును.

15. సూ—ద్వంద్వంబునం బదంబుపయి పరుషంబులకు గ స డ ద వ లగు.

వ్యా. ద్వంద్వసమాసమునందు మొదటిపదము తరువాతఁగలుగు పరుషములకు గ స డ ద వలుగల్గును. అనఁగాఁ బ్రాయికంబుగానని యభిప్రాయము. ఉదా. కూరగాయలు (కూర + కాయ) కాలుసేతులు (కాలు + చేయి) ఇట్లే మిగిలినవి. తెలుంగులో నీద్వంద్వసమాసము సమాస పరిచ్ఛేదములోనియేడవసూత్రంబుంబట్టి మొదటి పదము తెలుఁగు స్త్రీసమంబై (ప్రథమైకవచనము లోపించుపదమై) యుండవలెను. ఈసమాసంబ

నందుఁగూడ నచ్చటనచ్చట సరళములురాని ప్రయోగంబులు గలవు. ఉదా. అందచందములు. అప్పాదెల్లెంగ్రము- కండగుండెములు, రాకపోకలు. మొదలైనవి. "క॥ వినుమున్నదితియు దితియును । వనఁగశ్యపభార్యలిరువురప్పాదెల్లెం । డ్రనిమిషులనసురగణముం । గనిరి" సర్వ- ౪౮. మఱియు "అప్పాదెల్లెంద్రు" అనునట్లు సంస్కృతభాషలోఁగూడఁజొక్కెడ "మాతాపితలు, పితాపుత్రులు, మిత్రావరుణులు, అగ్నీషోములు," ఇత్యాదిద్వంద్వములయందు మొదటిపదంబు తుదిస్వరంబునకు దీర్ఘముగా ప్రయోగముగాఁగానిపించుచున్నది. ఇట్లే "అన్నాదమ్ములు, తల్లిదండ్రులు" మున్నగునవి యాంధ్రమునందు గ్రహించునది.

16. సూ.—ద్రుతప్రకృతికమునిూఁది పరుషములకు సరళములగు.

వ్యా. ద్రుతమంతమందుఁగల శబ్దములతరువాతి పరుషములకు సరళములు (గ జ డ ద బ) గలుగును. ఉదా. పూఁచెనుగలువలు (పూఁచెను + కలువలు) ఇచ్చట "పూఁచెను" అను ద్రుతప్రకృతికములోని "ను" అను ద్రుతముతరువాతఁబరంబైన కకారము గకారముగా మాఱి "పూఁచెనుగలువలు" అనియయ్యెను. "లేఁచెను జక్కులు, తెగెను దరులు, మొగిచెను బద్మములు" మొదలైనవియు నిట్లే.

17. సూ.—ఆదేశసరళములకు ముందున్న ద్రుతమునకు బిందు సంశ్లేషములు విభాషనగు.

వ్యా. ఆదేశ సరళములకుఁ (పరుషాక్షరస్థానమందు శాస్త్రముచేత వచ్చినసరళాక్షరములకు) పూర్వమందున్న ద్రుతంబునకు బిందువును, (అఱసున్నయు, నిండుసున్నయు) సంశ్లేషమును, (మీఁదిహల్లుతోఁగూడికొనుటయు) వైకల్పికముగాఁగలుగును. అనఁగా "పూఁచెనుగలువలు" అనుచోట "పూఁచెను" అనుదానిలోని ద్రుతమైన నుకారంబునకుఁ దరువాతవచ్చిన క చ ట త ప లు, గ జ డ ద బ లుగా మాఱఁగాఁ బూర్వమునను్న నుకారమునకు నఱసున్నయు, నిండుసున్నయు, సంశ్లేషమును, గలుగునని భావము. ఉదా. "పూఁచెనుగలువలు" అనియుండఁగా నుకారమునకు నిండుసున్న రాఁగా "పూచెంగలువలు" అనియు, అఱసున్న రాఁగా "పూఁచెఁగలువలు" అనియు "ను" ("న" యొక్క ఉకారము లోపింపఁగా "న్" హల్లుమాత్రము మిగిలినది) మీఁది హల్లుతోఁగూడు కొనఁగా "పూఁచెగ్గలువలు" అనియును, రూపములుగలిగెను. వేఱొకపక్షమునఁ దైదానికి స్వత్వమువచ్చును. స్వత్వమనఁగా ద్రుతంబునకు మొదటిరూపము (ను) అనఁగా "పూఁచెనుగలువలు" అను రూపముంగలదని భావము. ఇట్లే లేఁచెను జక్కులు, తేచెను దప్పులు, మొగిచెను బద్మము. మొద.

18. సూ.—ద్రుతంబునకు సరళస్థిరంబులు పరంబులగునపుడు లోపసంశ్లేషంబులు విభాషనగు.

వ్యా. ద్రుతమునకు సరళాక్షరములును, స్థిరాక్షరములును, పరంబగునపుడు లోపమును, (ద్రుతమునకనిభావము) సంశ్లేషమును, వైభాషికముగాఁ గలుగును. ఉదా. వచ్చెను గోవులు (వచ్చెను+ గోవులు) ఇచ్చట "వచ్చెను" అనుదానిలోని నుకారమునకు "గోవులు" అనునప్పుడు సరళవర్ణమైన గకారము పరమైనప్పుడు నుకారమునకు లోపమువచ్చి "వచ్చెగోవులు" అనియును, ద్రుతము (న్) గకారముతోఁ గలిసికొని "వచ్చెఙ్గోవులు" అనియును, లోపంబును సంశ్లేషంబునులేక సహజనుకారమున్నయపుడు "వచ్చెనుగోవులు" అనియు, విభాషయనిచెప్పుటచేత గ్రహింపవలెను. ఇట్లే మెఱసెను ఖడ్గము- మొద. ఇట్లు వెనుకటి రెండుసూత్రంబులచే సరళస్థిరంబులు పరంబగునప్పుడు ద్రుతంబునకు సంశ్లేషాదికార్యంబులు విధింపఁబడినవి. శబ్దశాసనునిమతమందు, ఎకారస్వరంబాదియందుఁ గలిగిన "ఎదుట, ఎల్ల, ఎవఁడు" ఇత్యాదిపదంబులకు యకారము మొదటఁగలదని సంజ్ఞాపరిచ్ఛేదమునందు "అద్యఃక్రియాశుభశాతార్థద్యోతిన మాద్యగం వినాసర్వః" అని యిరువదినాల్గవ సూత్రంబునయందు నిశ్చయింపఁబడినది. ఈసూత్రంబున "ఎదుట, ఎల్ల, ఎవఁడు" ఇత్యాదు లెకారాదిపదంబులు "యెదుట, యెల్ల, యెవఁడు" అనియకారాదులయియుండునని శబ్దశాసనసిద్ధాంతము. ఇట్టి యకారాది శబ్దంబులయందు యకారంబు స్థిరంబుగావున యకారంబుపరంబగునపుడు సరళాదులు పరంబగునప్పుడువోలె ద్రుతంబునకు లోపసంశ్లేషంబులు ప్రాప్తించుచున్నవి. ఈకార్యంబులు శబ్దశాసనునికిసయితమిష్టములేదు కావున సంధిపరిచ్ఛేదమునందు "సర్వత్రాజ్వత్కార్యంజ్ఞేయం యస్యద్రుతప్రకృతికేభ్యః" అను నిరువదియెనిమిదవసూత్రంబున "వచ్చెన్ + యెదుట, వారలన్+ యెల్ల" ఇత్యాదిస్థలంబులయందు ద్రుతంబునకు యకారనామక స్థిరంబు పరంబైనను, అచ్చుపరమైనప్పుడువోలెఁ గార్యంబగునని యకారంబందు స్వరధర్మంబారోపింపఁ బడ్డది. పూర్వోదాహరణంబులయందలి యకారంబునకు స్వరధర్మాతిదేశంబున నేమిలాభంబనిప్రశ్నకలుగఁగా స్పష్టార్థమై "ఉకస్సంశ్లేషోనాచి" అనితర్వాతి సూత్రంబు ప్రారంభింపఁ బడినది. కాన "వారలన్ + యెల్ల, వచ్చెన్+యెదుట" ఇత్యాదిస్థలంబులయందు ద్రుతంబునకు, ఎకారాంతమైన యకారస్థిరంబు పరంబైనను స్వరధర్మారోపణంబున నకారలోపసంశ్లేషంబులుండవు. కాన "వారలనెల్ల, వచ్చెనెదుట" ఇత్యాది ప్రకారంబుననే రూపంబు లుండును. ఎకారాదులైన తెలుఁగుపదంబుల మొదటియకార స్థిరంబున్నదన్న శబ్దశాసనమతము

దు నకారలోపసంశ్లేషంబులు ప్రాప్తించుచున్నవి. కానఁ దన్నివారణార్థము "లుక్సంశ్లేషౌ నాచి" అను సూత్రంబు ప్రారంభింపఁబడినది. కాని సామాన్యముగా సర్వాచ్చులు పరంబగునపుడు లోపసంశ్లేషంబులు రాకుండుటకై యోగారంభము చేయఁబడలేదు. లోపసంశ్లేష విధాయకసూత్రంబులో సరళస్థిర వర్ణంబులు పరంబగునపుడే నకారలోపాది కార్యంబులు విధింపఁబడినందున నచ్చుపరంబగునప్పుడు పైకార్యంబు నకుఁ బ్రాప్తియేలేకపోఁగా "ప్రాప్తిపూర్వోహినిషేధః" అను న్యాయంబునకువిరోధంబుగా సూత్రారంభ మేమియవసరంబు ? కావునఁ దెనుంగుపదంబులయందుసామాన్యంబుగా సర్వాచ్చులు పరంబగునప్పుడు నకారలోప సంశ్లేషంబులు ప్రాప్తించుచున్నవనియు, దానంజేసి యీనిషేధ సూత్రంబారంభింపఁ బడినదనియు, భ్రమింపవలదు. పైనిం జెప్పిన యభిప్రాయమే సంజ్ఞాపరిచ్ఛేదమందలి 'ఆద్యః క్రియాసు భూతార్థద్యోతినమాద్యగం వినా సర్వః" ఇత్యాదిసూత్రంబులను వివరించు సమయంబున 'లుక్సంశ్లేషౌ నాచి ద్రుతస్యేతి సూత్రేణవిహితమచిలుక్సంశ్లేషాభావలక్షణం కార్యంద్రుత ప్రకృత్యుపరిస్థిత స్యయస్యాదితిశ్యతే. అచిలు క్సంశ్లేషాభావే ద్రుత స్యాచాసహానిత్య సంబంధక్లుప్తః' అనియహోబలపండితీయంబులో, ఏకారస్వరాదులైన తెలుఁగుపదంబుల యందే ప్రాప్తించుచున్న నలోపసంశ్లేషంబులను నివారించుటకై స్వరధర్మంబు యకారంబునకతిదేశింపఁబడుచున్నదని స్పష్టపఱుపఁబడినది. ఇట్లు ఘంటాపథంబైనమార్గంబు ప్రకాశించుచుండఁ గొందఱు సూత్రవ్యాఖ్యానకర్తలయభిప్రాయంబు నెఱుంగక 'చ॥ వరదుఁడు పార్థశౌర్య విభవంబున కాతనిధైర్య శక్తికిన్నరుదుగ' భార- ఆర- 1ఆ. (శక్తికిన్+ను+అరుదుగ) ఉ॥ వ। రిల్లక సర్వమున్నతని దవ్యః శామయుమంచు విష్ణునం। దుల్లముచేర్చి' భాగ- 7 స్కం (సర్వమున్+ను+అతని) 'మ॥ ఘనచక్రాయుధ నిష్ఠుర క్షతగళద్రక్తాస్యసర్వాంగునిన్నను భూతాప్రతిమప్రగల్భపరివాదాంతర్హితోద్విక్రమున్' ఉ- హరి- 6ఆ. (సర్వాంగునిన్ + ను+అను భూత) 'చ॥ పడఁతులమీఁద నేయరతిపయ్యెదకున్ననువైనచేతులన్" మను- 3ఆ. (పయ్యెదకున్+ను+అనువైన) 'క॥ అవ్విబుధజగతిలోపలఁ। గ్రొవ్వుదతేఁగి సురగణంబు క్షోభమునొందెన్నివిధమున' ఉ- హరి- 6ఆ. (ఒందెన్ + ను+ ఇవ్విధము) 'మ॥ తరుణీశాతకటాక్షవీక్షలకోనల్గా ర్కన్న చోట్లుంబలెన్నురుణో భావిభవాకరంబులగుచు న్రోమాంకురస్థానముల్' కళా- 7ఆ. (బలెన్+ ను+ ఉరు) ఇత్యాదిప్రయోగంబుల నిదర్శనంబుగాఁ జూపుచు 'లుక్సంశ్లేషౌనాచి' అనుసూత్రంబున స్వరఁబుపరంబగునప్పుడు నకారసంశ్లేషంబు సూత్రకర్తలేదని నిషేధింపమండఁగాఁ బైనింజెప్పిన నకారసంశ్లేషయుక్త కవిప్రయో

గంబులెట్లు సాధువులైనవని శంకింతురు. 'లుక్సంశ్లేషేనాచి' అను సూత్రంబునకువిషయ
స్థలంబు, ఎకారస్వరాదియైన శబ్దంబులేయనియు, శబ్దశాసనమతంబున నట్టిపదంబుల
మొదట యకారస్థిరంబున్నది కానఁ బ్రాప్తించిన నకారలోప సంశ్లేషాదులనిషేధిం
చుట యవసరంబైనదనియు, నీవఱలోనె పైనివివరించియున్నాఁడ. పైనింగనంబఱిచిన
పద్యములలో "ధైర్యశక్తి కిన్నరుడుగ, సర్వమున్నతని, సర్వాంగునిన్నను భూతా, ప
య్యెదకున్ననువైన, ఒండెన్నివిధమునన్, బలెన్నరుశోభా" ఇత్యాదులు నకారసం
శ్లేషంబని భ్రమకునాస్పదంబైన స్థలంబులు ద్రుతంబునకు అకారాదులు పరమైనచోట్లు
గాని, ఎకారాదిగాదు. ఇచ్చట ద్రుతంబునకును వాగనుశాసన మతంబున యకారయుక్తా
స్వరాదులైన తెలుంగు పదంబులు లేకపోవుచుండ సంశ్లేషంబునకుఁ బ్రాప్తియేలేదు కా
వున నిషేధంబునకును నవసరంబులేదని స్పష్టమగుచున్నది. కాఁబట్టి పైనింజెప్పిన న
కారద్వయసహితస్థలంబులు సంశ్లేషంబులనఁగూడదని గ్రహింపవలయును. ఇఁక న
ద్విత్వనకారయుక్తమైన పైప్రయోగంబులకు శరణంబేమియని శంకింతురేని సావధాన
మనమ్ముతో నాకర్ణింపుఁడు. వలసినచోఁ గ్వాచిత్కంబుగా ద్రుతంబుపై ద్రుతంబు
ప్రయోగింపవచ్చునని వ్యాకరణకర్తలెల్లరును నిర్వివాదంబుగా సమ్మతించుచున్నారు.
బాలవ్యాకరణ సంధిపరిచ్ఛేదమందలి యిరువదియొకండవ సూత్రము పైయర్థమునే
తేటపఱుచుచున్నది. "ద్రుతాద్ద్రుతఃక్వచిచ్ఛాత్రదృశ్యతేకవిభాషితే" అని
యథర్వణకారికయును, "ద్రుతంసద్రుతాత్" అని వాసుదేవవృత్తియును, ద్రుతంబు
పైద్రుతంబుక్వాచిత్కంబుగఁ బ్రయోగింపవచ్చునన్నయంశము నుద్ఘోషించుచున్నవి.
పైనింజెప్పిన సంశ్లేషభ్రమదాయకప్రయోగంబులన్నియు, ద్రుతంబుపై ద్రుతంబుచే
సాధువులగును. 'దివంబునుం బోలె'' ఇత్యాదులందు హల్లు పరమగునపుడే గాకుండ
నచ్చు పరంబగునపుడును ద్రుతంబుపై ద్రుతంబున్న ప్రయోగంబులు కొన్ని ప్రబంధం
పఁబడుచున్నవి. ఇట్టి ప్రయోగంబులు కవిత్రయంబుచే సయితమింక నుపయోగింపఁ
బడినవి కలవు. క॥ సంతత సత్కీర్తి పిండ సత్కృతియునున। త్యంత మహీరాజ్యమును,
భార. సీ॥ ఆబాలగోపాల మఖిలసత్ప్రజయును నానందమగు మనికి నతిశయిల్లె"
మ॥ తే॥ టపడంగాంచె దేఁబంపుమన్ననున ఖండప్రేమసామగ్రితోన్."

ద్రుతంబుపై ద్రుతప్రయోగము క్వాచిత్కంబు గావున నిట్టి ప్రయోగంబుల
సాధారణముగా వాడఁగూడదు. కొందఱు లక్షణకర్తలు పైనిఁజూపిన నకారద్విత్వ
ప్రయోగంబులు సంశ్లేషంబులని భ్రమించి నకారద్విత్వ ప్రయోగంబులు గ్రంథ
బులలోఁ గ్వాచిత్కంబుగ నుండవచ్చునని నుడివిరి. వారివచనంబు శాస్త్రీయ తర్కం
బునకు విరుద్ధంబుగాని ఫలంబున నావాక్యంబుతో నైకకంఠ్యముగా నేయున్న

కాన క. ॥ ఎన్నఁగనకారపొల్లుల । కున్నచ్చులు సంధిఁజేసి కూర్పఁగవచ్చున్ । బన్నగపతిశయనుండో । ర్చున్నఘములఁ బాపభక్తసులభుండయినన్" సర్వలక్షణసారసంగ్రహమున నకారసంధి యనివిధించుట భ్రమంబు. మత్తకోకిల. దీనినెట్టులు గ్రమ్మరింతు మదీయభాషితమెన్నడు । న్నేని మోఘముగాదుదిగ్ధరణీరవీందులెఱుంగగాన్." భార. ఆది. 7 ఆ. క. అవ్విబుధఁజగతిలోపలఁ । గ్రొవ్వదఱిఁగి సురగణంబు క్షోభమునొందె । న్నివ్విధమున నుత్పాతము" ఉ.-హరి-6 ఆ." పాదావసానంబునం దున్న యిట్టి ద్రుతోపరిద్రుతంబులను జూచి పైపద్యంబులలో "భాషితమెన్నడున్ । ఏని" "నొందెన్ । ఇవ్విధము" ఇట్లు విసంధిగా నుండవలెననియు, నకారసంశ్లేషంబుండఁ గూడదు కాన వాక్యావసానంబున విసంధి లోపంబు లేదనియు, వాక్యశబ్దంబునకుఁ బాదమన్న యర్థంబున్నదనియు, వాదించుచున్నారు. పై పద్యంబులలో నయితము నకారద్విత్వంబు ద్రుతోపరిద్రుతంబువలనఁ గలిగినది గాని స్వరపరక సంశ్లేషంబున లభ్యమైనది కాదు. కొందఱు చెప్పినట్టులు వాక్యావసానంబున సంహిత (వర్ణంబులు మిక్కిలి దగ్గఱగా నుచ్చరించుట) నిత్యంబుగాదని యంగీకరించి "ఎన్నడున్ । ఏని" ఇట్లు విసంధిగాఁ జదివితిమేని పైనిం జూపిన భారతపద్యంబులోని చతుర్థపాదంబులో మొదట నున్న, ఏకారస్వరంబునకు "ధరణీ" శబ్దంబులోని ణీకారము యతిగా నుండుటయశాస్త్రీయం బగును. కావున నకారద్విత్వంబుతో సంధిచేసి పద్యపాదము పఠించితిమేని పాదాదియైన నేకారంబునకును, ధరణీశబ్ద ణీకారంబునకును, యతి కవిసమ్మతంబుగా నుండును. ఏనిశబ్దంబుభయయతులలోఁ బఠింపఁబడినది కావున, ఏకారస్వరంబునకును, ఏకారపూర్వవర్తియైన ప్రాణికిని యతిమైత్రి చెల్లును. ఇందులకు—క. ఏనియను నాంధ్రశబ్దము । తోనదికినపూర్వపదము తుదివ్రాయికిన । చ్చైనను వ్యంజనవర్ణం । బైనరచింపుదురు నిత్యయతులనుచుఁగవుల్." అప్ప-3 ఆ. క. పెట్టెఁడు నారకమార్గం । బెట్టిమహాక్రూరకర్ముఁడేనియుఁదుదని । ట్టట్టనక నెమ్మనమ్మున । నెట్టనహరిఁదలఁపఁగలిగనేనిమహాత్మా." మఱియు క. విదితముగ నేనియనియెడు । పదమన్యపదంబుతోడ బద్యంబులలో । నదుకు నెడనిరుదెఱంగులఁ । బొదవున్నిత్య యతియనఁగ భుజగవిభూషా" సర్వ-విశ్రమ-ప్ర-22 ల. తే. గీ. రాజపరుఁడైన పార్థివరాజుగాని । యీతఁడనిసేయఁగాఁదగఁడేనివాని." భార. ఆది.

19. సూ.—వర్గయుక్సరళములు పరంబులగునపు డొకానొకచో ద్రుతమునకుఁ బూర్ణబిందువును గానంబడియెడి.

వ్యా—వర్గయుక్కులు = వర్గాక్షరము లైదింటిలోను సరియక్షరములు. అనఁ

గాఁ బ్రతివర్గములోని రెండవయక్షరమును, నాల్గవయక్షరమును, ననిగ్రహింపవలెను (ఖ, ఘ, ఛ, ఝ, ఠ, ఢ, థ, ధ, ఫ, భ) వర్గాక్షరముల సరియక్షరములలో నేది పరమైనను, సరళాక్షరములలో నేది పరమైనను, కొన్నిచోట్ల ద్రుతంబునకు నిండుసున్న కనంబడుచున్నది. ఉదా. వచ్చెంధాత్రీపతి (వచ్చెను + ధాత్రీపతి) ఇచ్చట మొదటి పదములోని "న" (ద్రుతము) తరువాత ధకారము వచ్చినది. తవర్గులోని నాల్గవదియైన యీధకారము వర్గయుక్కగాన నియ్యాది పరంబగునపుడు సవర్ణమునకు నిండుసున్న వచ్చి "వచ్చెంధాత్రీపతి" అని యయ్యెను. "పాడెనుగంధర్వుఁడు." ఇచ్చట గంధర్వశబ్దములోని గకారము సరళంబు గావున నది పరమైనయపుడు పూర్వమందున్న సవర్ణమునకు నెఱసున్న వచ్చి "పాడెంగంధర్వుఁడు" అని యయ్యెను. ఇట్లే "కందోయి" మొదలైనవి. ఉ. క| న్నింజనియించు దుర్యశము మేల్కనిలేపానవేళ వాజులా | ర్వంజెడునాణిమంధని కరంబుల కాళిమ చేరఁ దాక్కెనన్." ఆముక్తమాల్యద. క. అంజనపుగాకసనుజెం | తం జేరఁగనీక యెంత తగ్గినమిరియా | లుం జొన్నలు సరిగావే | లంజతనములందుఁ గొమరులక్ గెలువనొకో." ఉ. హరి. 1 ఆ. శా. నీ|నుండ కెక్కెన్ జతురాననత్వగుణయుక్తిల్ ఛీఅవాణీమనో | భండారోద్ధతచూరకారబరుచ ప్రఖ్యాతి సార్థంబుగన్." కవులవస్థము. మఱియు ద్రుతంబునకుఁ బ్రాసస్థానంబున మకారంబు పరంబగుచో నిండుసున్న యగునని తిమ్మకవీంద్రుల యభిప్రాయంబును, అట్టి ద్రుతంబునకు మకారంబే కలుగునని మఱికొందఱ యభిప్రాయంబును గలదు. ఉచ్చారణసమయంబునఁ బూర్ణబిందువైనను, మకారంబుతోఁ గలిసినప్పుడు మకారద్విత్వంబుగా నే వినంబడును. కావున నే "అనామాదీనాంద్విత్వం" అనుసూత్రంబును వివరించుచోటి నహోబల పండితీయంబునందు "శ్లో. శబ్దానామంత్యభాగేషు యోఽనుస్వారః ప్రదృశ్యతే | తస్యాచిపరతో మస్స్యాత్సర్వత్ర కవిసమ్మతేరితి. శ్లో. కేచిద్యదంత్యభేదత్వ మనుస్వారమకారయోః ఇతిచోక్తం సర్వత్రసంస్కృతాంధ్ర యోరిత్యర్థః అనుస్వారమకార యోరభిన్నత్వంచ మకారేపరఏవ" అనువచనంబున ననుస్వారంబునకు మకారము పరంబగుచో మకారమే యగునని స్పష్టపఱుపఁబడినది. లక్ష్యగ్రాహి. కమ్మనిలతాంతములకొ మ్మెనసిపచ్చ మధుపమ్ములసుగీతనినదమ్ములెనగంజూ | తమ్ముల" (కున్ + మొనసి) భార. ఆది. 5 ఆ. మత్తకోకిల. వ్రేప్పిఁజే | సెమ్మహాసధీర్ఘికాసరసీనదమ్ములు నిండఁగన్." (జేసెన్ + మహా) భార-ఆర-3 ఆ. సంస్కృతవ్యాకరణంబందును బదముతుది నిండుసున్నకు మకారంబు పరంబగునపుడు మకారంబు వైకల్పికంబుగా నగును. ఉ. రామంమనసాస్మరామి, రామమ్మనసాస్మరామి. అట్లే

[illegible]

20. సూ.—[illegible]

వ్యా.—[illegible]

21. సూ.—[illegible]

వ్యా.—[illegible]

అన్న పూర్ణబిందుసహితరూపమేయుండును. ‘కన్దోయి’ ఇత్యాదులందు ‘కన్’ శబ్దము ఏకాచ్చుకలదైనను సుగాగమద్రుతంబు కాదు కావున సహజనకారంబులో సంశ్లేషరూపంబుండవచ్చును. ముప్పదియేడవసూత్రంబుచేతఁ జేయఁబడిన లుప్తశేష శబ్దంబులనుగాగమనకారంబునకు సంశ్లేషంబు రాదని సూరిగారిచే నాసూత్రము క్రింద వివరింపఁబడినదని యెఱుంగవలెను. “క్రొంబసిఁడి” (క్రొత్త+ పసిఁడి) ఇచ్చట ‘ముంగొంగు’ అన్నరూపంబు నొద్దఁ బ్రవర్తించిన సూత్రంబులన్నియుఁ జెల్లునని యూహించుకొనునది. ‘కన్దోయి’ (కన్ను+ దోయి) ఇట్లుండఁ బ్రకీర్ణకపరిచ్ఛేదము లోని యేడవసూత్రంబున ద్విత్వనకారలోపంబు గలిగి ‘కనుదోయి’ అగును. ప్రకీర్ణక పరిచ్ఛేదములోని పదునాఱవసూత్రంబున ‘కను’ శబ్దంబుయొక్క ఉకారంబునకు లోపంబురాఁగా ‘కన్+ దోయి’ అగును. ఇప్పుడీ సంధిపరిచ్ఛేదములోని పదునేడవ సూత్రంబున నీద్రుతంబునకు దకారసవర్ణంబు పరంబగుచుండఁగా ‘వచ్చెగోవులు’ అయినట్టులు నకారలోపము గలిగి ‘కదోయి’ అనిన యనిష్టరూపము ప్రాపించుచున్న యది. ‘కను’ శబ్దనకారము ప్రథమ ప్రాప్తంబుమీఁదిది కాన నిరువదిరెండవదియగు నీప్రకృతి సూత్రంబున ద్రుతలోపంబు కలుగక ‘కన్దోయి’ అనిసంశ్లేషరూపముండును. ఈపరిచ్ఛేదములోని సుగాగమనకారంబుతో సంశ్లేషంబుండదనియు, సహజనకారంబుతో సంశ్లేషరూపంబు నిర్బాధంబనియు, వెనుకనే చెప్పంబడిరి ‘కందోయి’ అను పూర్ణబిందుసహితరూపముగూడ నీపరిచ్ఛేదమందలి పందొమ్మిదవసూత్రంబు [illegible] నగును. క. ‘కందోయి దల్లఁగానిటు। గందోయిన్నపాలకెన్నగా నీకకోకమా। [illegible] ముందఱసీవని। చిందఱవందఱలుగుట్టుచిట్టాడంగన్’ పా-3ఆ. ‘చెన్ను, కెంపు’ ఇత్యాది శబ్దంబు లాద్యక్షరశేషంబులైనపుడు సిద్ధించిన రూపంబులు గాననించుచున్న [illegible] గ్రహింపవలెను. ‘సీ. చెంతావ (చెన్ను+ తావ) తేఁటి ముత్యాలంబు [illegible] కమనీయముగఁ దిలకంబు వెట్టు’ నిర్వ- 8ఆ. ‘క. అంచలమందలకేళుల। [illegible] లయియున్న వయ్యెడఁగంబుల్ । చెందామర (చెన్ను+ తామర) [illegible] జెందెప్పలవేమి చెప్పదేవుఁ డెఱుంగున్’ పా-1ఆ. ‘సీ. కెంపట్టు ([illegible]+ పట్టు) తేనుల యందంబుగలిగిన కనుగవకోపాన్నిఁ గడలు కొనఁగ’ భాగ. [illegible]

23. సూ.—తాను నేను పదంబుల ద్రుతంబునకు సంశ్లేషంబు లేదు.

వ్యా.—“తాను, నేను” అనుశబ్దంబుల ద్రుతంబునకు సంశ్లేషంబు రాదు. అన్య గా “తాఁజదివె, తానుజదివె, నేఁజదివితి, నేనుజదివితి.” [illegible] సం

ఉ॥ నాకునుం। బోలఁగనీవభర్తవది" భార-ఆది. 3 ఆ. ౫ ॥ సంతతసత్కీర్తి కిండసత్కృ తియునున। త్యంతమహారాజ్యమును" భార.

22. సూ.—అఁట యిఁక చుఁడు శబ్దములందప్ప నుడితొలి హ్రస్వం బుమీఁద ఖండబిందువును, ద్రుతంబునకు లోపంబును లేవు.

వ్యా.—"అఁట, ఇఁక, చుఁడు" అనుశబ్దంబులయందుఁదప్ప మాట (నుడి) యొక్క మొదటి(తొలి)హ్రస్వముమీఁద నఱసున్నగాని, ద్రుతంబునకు లోపంబుగాని, కలుగదు. మఱియుఁ గొందఱు పై మూఁడింటియందుఁ దక్కఁ బ్రథమ హ్రస్వంబుమీఁద నఱసున్న యుండదనుటచూచి "ఎఁడు" అనుదానియందెట్లుకలిగెనని భ్రమంపడుచుండిరి కాని, "ఎఁడు" అనునది ప్రత్యయంబుకాని పదముకాదు. అందుచేతనే పదునొకండవ సూత్రంబున సపదంబులలోఁ జేర్చి "మూరెఁడు" అనియుదాహరించినాఁడు. "ఇఁగ" అనునది "ఇఁక" శబ్దమురొక్క రూపాంతరమగుటచేఁబై సూత్రంబుచేతనే సంగ్రహింపఁబడియె. 'చుఁడు' అనునది 'చూడుఁడు' అను దాని సంక్షిప్తరూపము. 'అంట, ఇంక, చుండు' అనియుఁ జెప్పనొప్పగు. 'ముంగొంగు.' ప్రథమమున 'ముందు+ కొంగు' అనియుండఁగా నీపరిచ్ఛేదమందలి ముప్పదియాఱవసూత్రంబునఁ దొలియచ్చుమీఁదివర్ణంబులు లోపించెను. అనఁగా 'ందు' అనునది లోపించి మువర్ణము మాత్రము మిగిలెను. పిమ్మట ముప్పదియేడవ సూత్రంబున, లుప్తశేషంబైన మువర్ణమునకు 'కొంగు' శబ్దంబులోని పరుషకకారము పరంబగుచుండఁగా, నుగాగమంబువచ్చి 'మున్ + కొంగు' అనియగును. తరువాతఁ బదునాఱవ సూత్రంబున 'మున్' అను ద్రుతప్రకృతిక శబ్దంబుమీఁది 'కొంగు' శబ్దంబులోనికకారము (పరుషము) గకారము కాఁగా 'మున్ + గొంగు' అగును. ఇపుడు పదునేడవ సూత్రంబుచేత నొకపర్యాయము పూర్ణబిందువు వచ్చి 'పూఁచెంగలువలు' అన్నచోటునంబలె 'ముంగొంగు' అను రూపంబును, వేఱొక పర్యాయము, అర్థబిందువువచ్చి 'పూఁచెఁగలువలు' అన్నట్లు, అర్ధబిందువువచ్చి 'ముఁగొంగు' అనునవిష్టరూపమునగుచుండఁగా నీయిరువదిరెండవ సూత్రంబున నేకాచ్చుశబ్దంబుపై నర్ధబిందువుండదని తెలిసికోవలెను. మఱియుఁ బదునేడవ సూత్రంబున సంశ్లేషము వచ్చి 'పూఁచెన్గలువలు' అన్నట్లు 'మున్గొంగు' అనునట్టియనిష్టసంశ్లేషరూపము ప్రాప్తింపఁగా ముప్పదియేడవ సూత్రముక్రింద సూరిగారిచే వ్రాయఁబడిన 'వ్యవస్థిత విభాషచే నీనుగాగమ ద్రుతంబునకు సంశ్లేషంబులేదు' అన్నవాక్యంబుననుండఁగూడదు. అనఁగా సంధిపదంబులలో మొదటిపదంబు ఏకాచ్చుకలదైనప్పు డుపదునేడవసూత్రంబుప్రవర్తించి సంశ్లేషార్ధబిందుస్వత్వరూపంబులుండవు. 'ముంగొంగు'

శ్లేషముతో "తాన్జదివె" ఇత్యాదులు కూడవు. మఱియు "దీర్ఘమువిూఁదనున్న యంత్య
మున్న నిండుసున్నకాదు." అను సంజ్ఞాపరిచ్ఛేదమందలి పదునేనవసూత్రంబున "తాం
జదివె" అన్నియును రూపముండదు. ఇచ్చట "తాను, నేను" శబ్దములు ఉపలక్షణ
ముగా గ్రంథకర్తగారిచే గ్రహింపఁబడినవిగాని యిట్టిదీర్ఘపూర్వకద్రుతాంతశబ్దంబు
లకు నెచ్చటను సంశ్లేషంబు ప్రకృతివిరసంబౌట నుండఁగూడదు. "రాన్జూచితి, లెస్స
తాన్జదివె" ఇత్యాదులుండవు. తిమ్మకవిప్రభృతులు "తాను, నేను" శబ్దంబులు నకా
రాంతంబులగుటచేఁ బరుషంబులకు సరళాదేశకార్యంబును, ప్రథమాంతంబులగుటచే
బహుళంబుగ గసడదవాదేశకార్యంబును, నభయంబును నీశబ్దంబులపైఁ జెప్పనొప్ప
ననుచు నీశబ్దంబులపై సరళాదేశము రానియందులకు భారతోద్యోగపర్వద్వితీయా
శ్వాసములోని యీక్రిందిపద్యంబును లక్ష్యంబుగా సర్వలక్షణసారసంగ్రహాదులయం
దుఁ జూపిరి. "క. నీచెప్పినపెద్దలు ద్రో। ణాచార్యులు మొదలుగాఁగననికొల్లనివా ।
రైచన్న వారలంగొని। యేచక్రంబెట్టువాఁడనే పాండవులన్." అన్నచోటున, "చ
న్నవారలన్ = వెళ్లినవారిని, కొని = గ్రహించి, ఏ (ఏన్) = ఏను, పాండవులన్ = పాండవు
లను, చక్రంబెట్టువాఁడనే = సంహరించువాఁడనా?" అని యర్థమూహించుచుఁ బైప
ద్యచతుర్థపాదపు మొదటిఏకారము "ఏను" శబ్దంబనియు, నది ప్రథమాంతంబుగావున
దరువాతిచకారంబునకు సరళాదేశము రావనియు, నిశ్చయించిరి. మఱికొందఱు నా
ల్గవపాదమందలి మొదటిఏకారము కాకుస్వరార్థముకలిగినఆకారమువంటిదనియు,
"చక్రంబెట్టువాఁడనే" అనుపదము చివరనున్న ఏకారము "ఏను" శబ్దంబనియు,
"చక్రంబెట్టువాఁడనేఁ బాండవులన్" అని పాండవశబ్దంబు సరళాదిగాఁ బలుకవలె
ననియు, నిశ్చయించుచు "చన్నవారలంగొనియే చక్రంబెట్టు వాఁడనేన్" అన్న
ప్పుడు, చన్నవారలంగొనియే = చన్నవారలంగొనియా? ఏన్ = నేను, చక్రంబెట్టు
వాఁడన్ = సంహరించువాఁడను. అనఁగా "ద్రోణాదులనుగొని (నమ్మి) పాండవులను
చక్రంబెట్టుదు" అనుచుఁ జతుర్థపాదాదియందున్న ఏకారము కాకుస్వరార్థకమైన
ఆకారమువంటిదిగాని అస్మదర్థకముగాదని చెప్పిరి. అందుననే "చక్ర" లోనిచకారం
బునకు ద్రుతకార్యంబైన సరళాదేశంబు రాలేదని నుడువుచు "తాను, నేను" శబ్దంబులు
సర్వదా ద్రుతప్రకృతికంబులేయనియుఁ, గాన సదా యాశబ్దంబులపై ద్రుతకార్యంబే
వచ్చుననియు, బహుళంబగు గసడదవాది కార్యంబెన్నఁడును రాదనియు, సిద్ధాంతీక
రించిరి. "తాను, నేను" శబ్దంబులపై ద్రుతకార్యమే కలుగునుగాని వేఱొకటి రాదని
మా యభిప్రాయము. కావునఁ బైవారిలో నేకీభవింతుముగాని పూర్వపద్యచతుర్థపా
దాదియైన ఏకారంబును బట్టి సువర్ణంబులో మాయుతంబున కాకుస్వరమర్థము గాను.

ఆకారంబునకుంబోలె ఏకారంబునకుఁ గాకుస్వరార్థమున్నను, వాక్యాంతమందలి ఏకా రంబునకే కాకుస్వరార్థము ప్రయోగంబులఁ గానంబడుచున్నది కాని వాక్యమధ్యం బున నట్టియర్థంబు రాఁజేరదు. వాక్యమధ్యంబున నేకారార్థమైన యవధారణంబె తోఁచుచుండును. లోకంబులో "పుస్తకము గైకొనియే వచ్చెను" అన్నవాక్యంబునకుఁ బుస్తకము నిశ్చయముగాఁ దీసికొనివచ్చెనని యర్థము తెలియును గాని "పుస్తకంబు దీసికొనియే వచ్చెను" అన్నవాక్యంబునకు "తీసికొనియే వచ్చెనా?" అన్నయర్థం బుచేసికొని పుస్తకముదీసికొనిరాఁడన్న విపరీతార్థము లోకులెవ్వరును జేసికొనరు. కాఁబట్టి పూర్వపద్య చతుర్థపాదాదిలోని ఏకారంబునకుఁ గాకుస్వరార్థంబు చెప్పఁగూ డదు. అవధారణంబె యర్థంబని మాతాత్పర్యము. "దిక్కులం బెట్టువాఁడ నే" అన్నవా క్యాంతమందలి ఏకారంబు కాకుస్వరార్థకము గాని "ఏను" శబ్దము గాదు. "ఎన్న పార్థు, లంగొనియే చక్కంబెట్టువాఁడ నా?" అనువాక్యంబులోని యభిప్రాయము నిశ్చయము, గా ద్రోణాదులనుగొని పాండవులను సంహరించువాఁడను గానని యభిప్రాయము. "వాఁడను" అను ఉత్తమపురుషైకవచనము చేతనే "ఏను" శబ్దార్థము గాంచఁబడ బడును. కావునఁ బద్యంబులో "నేను" శబ్దార్థంబుపయోగంబు లేదు. చతుర్థపాదాదియం దలి ఏకారంబునకు లోకవిదితమైన అవధారణార్థంబేయనియు, వాక్యాంతమందలిది ఏ కారంబనియు, నది కాకుస్వరార్థకమనియు, "ఏను" శబ్దంబు గాదనియు, తెలుంగున ఒకరు " క॥ కవకోవిదులను గాంచితను | నవులవిధంబులు ... దయుచేసు సుదివపదిగిరియుదళుధకర | మవునిర్విధమెట్లు సేయుమనుచు పలికెను." [illegible]

---

౨ ఆ. అనుపద్య తృతీయపాదమందలి "ఏనువిడక" అన్నచోటుఁ గరయు [illegible] ధమయును, అప్పటిచేత శ్రీపకారము వకారముగా మారెనని ". ఏను " అను [illegible] కర్తయనివాదించువారు సాధించుచుండిరి. వారికిని "ఏను" శబ్దంబు [illegible] కమేకానఁ గళాకార్యంబు పొందదనియుఁ, వైధారితపద్యంబులో "ఏను [illegible] పాతమే యుండవలెననియు, "వబయోరభేదః" అన్నశాస్త్రంబున [illegible] కానుండఁ బ్రాసమైత్రియుం జెల్లుననియు, నింకొక క్వచిదర్థము [illegible] న్న డు. మాతాత్పర్య మాయుక్తుల గోళాంబులో శోధించవలదు. పైపద్య[illegible] ఏనువి డక" అన్నచోటున "ఏనవిడక" యనియుండవలెను. "ఏనవిడక" [illegible] "ఏనె" అని యవధారణార్థకమైన యకారంబు అవ్యయంబుగావున "[illegible] ఇప్పుడు" శబ్దంబులఁబోలెఁ బైపదంబులను గసడద వాదేశంబు రావ[illegible] నర్వవిధం బుబు "తాను, నేను" శబ్దంబులపైఁ గేవల ద్రుతకార్యమే [illegible] గళాకార్యము కూడ గ్రంథాంతరంబులఁ గనిపించుచున్నదని భ్రమించి [illegible] "ఏన్నవిడ

పడిగియెద" అను పాఠంబునకు "నీను వెనుకడిగియెద" అను పాఠాంతరంబు కొన్ని వ్రాతప్రతులయందుఁ గానిపించెడిని.

24. సూ.—సమాసంబునయందు ద్రుతంబునకు లోపంబగు.

వ్యా.—సమాసంబునందు ద్రుతమునకు లోపము కలుగును. ఉదా. ఎల్లన్+ అర్థములు. ఇచ్చట సమాసంబు కావున ద్రుతము లోపించి కళగా భావింపఁబడి యడాగమంబుచే 'ఎల్లయర్థములు' అను రూపమయ్యెను. ఎల్లన్+కలుషములు' ఈ కర్మధారయ సమాసమందు ద్రుతంబునకు లోపంబువచ్చి 'ఎల్ల కలుషంబులు' అయ్యెను. ద్రుతలోపంబుచేఁ బదునాఱవ సూత్రంబుచేత, కకారమునకు గకారము రాలేదు. సర్వశబ్దము యొక్క పర్యాయపదమై (సమానార్థమునిచ్చునట్టిశబ్దము) న 'ఎల్ల' శబ్దము ద్రుతాంతమందుఁగల యవ్యయము (లింగవిభక్తివచన భేదములేనిది) ఈ 'ఎల్ల' అనుదానికి నసమాసమున (సమాసముకానియప్పుడు) విశేష్యంబునకుఁ బూర్వమునఁ బ్రయోగములేదు. అనఁగా 'ఎల్లన్ శిష్యులు' అని ద్రుతంబుతోఁ బ్రయోగింపఁ గూడదని భావము. కాని [illegible]నాథుని చే భీమఖండము (భీమేశ్వరపురాణము 2ఆ.) నందు 'శా॥ ఏనాఁకఁడనే [illegible]నేను వ్యత్తునో। యెల్లన్ శిష్యులఁ గొంచువత్తునో' అని యసమాసమున విశేష్యము నందు 'ఎల్ల' శబ్దము ద్రుతాంతముగాఁ బ్రయోగింపఁబడియె. ఇఁకను బైమూలమునందు 'సమాసంబున యందు' అను చిన్నయసూరిగారి ప్రయోగము తప్పని సమాసమునందని కాని, సమాసమునందని కాని యుండవలెనని యుఁ, గొందఱు భ్రమపడుచుండిరి. కాని 'సమాసమునయందు' అనికూడనుండునని కవిసంశయవిచ్ఛేదకారకులోనగువారు సెప్పిరి. ఇందులకుఁ బ్రయోగంబులు తక్కినవారియందకాక కవిత్రయమువారియందును బెక్కులుగలవు. 'చ॥ ఉరమునయందుఁ గన్నులుఁ బృథూదర దేశమునందు [illegible] స్ఫురితభుజద్వయంబుగల' భార-అర. 6ఆ. 'చ॥ అనునెడ [illegible] నట్లయినంగడు లెస్సదేవసీ। వనిమిషనాయకత్వమునయందభిషిక్తుఁ జవై [illegible]తో' భార. అర. 5ఆ. 'క॥ మునిప్రవరుని తనువునయందు। ద్భవమైన కమ్యము [illegible] విలసిల్లెన్" భార. అర. 3 ఆ. "మ॥ ఒకరత్నంబు విదర్భదేశమునయం [illegible] మైపార్థివ। ప్రకరంబుల్ [illegible]" నైష-3 ఆ. "క॥ వినుపిండద [illegible] బునయందును భక్తిపూర్వముగ" హరి. పూ. 2 ఆ. క॥ మనుజుఁడు [illegible] సర్వమానుగదైవం। బునయందుఁ జారుపమునం" మార్క. 3. ఆ. ఆ. వె॥ జీర్ణ [illegible]దు చెనఁటిదేహంబున। యందునీవు మమతఁ బొందవలదు" మార్క. 3 ఆ. క॥ [illegible]చిన కార్యమేను సర్వంబునమనం। బునయందుయున్న యిటుఁ

...డు 3. మార్క. 5 ఆ. ఉ॥ దక్కఁగ్రాసితిస్మనుపట్టమ్మునయందు నుశర్మపాపముల్'' ...రాంధ్ర. 5 ఆ. ఇఁకఁ గాశీఖండమునం దిట్టిప్రయోగంబులు లెక్కకు మిక్కిలిగా నున్న ...వి. సీ॥ సంతరించితినిఁ దుజత్వనంబునయందు హర్ష నైషధ కావ్యమాంధ్రభాష'' ... గీ॥ అట్టిగోలోకమునయందు నధివసింతు'' సీ॥ అర్థంబు కాశీపురాంగణంబునయందు ...నా ప్రకారవైఖరి మిగులు'' తే. గీ॥ ఎన్నఁడును నేగి లేనట్టి రుష్మపశ్మ। శాసనమునయం ...ఁగా పున్న జంతువులకు'' సీ॥ ఉడుపథంబునయందు నుండినగతిఁ దారగమునవేగఁబునఁ ...నఁబడఁగ'' సీ॥ కట్టురింగులవారు కటిభాగమునయందుఁ బసిఁడికమ్ములపట్టుపట్టు చే '' క॥ తన్మధ్యమునయందు ధవళాంశుశేఖరునద్గీతవిద్యాప్రయోగసరణి'' తే. గీ॥ ...త్రేతాయుగంబునయందొకండు'' సీ॥ యదువంశమునయందు నవనిభారాపనోదార్థం దుష్టదైత్యావలేప''

26. సూ. — సమాసంబుల నుదంతంబులగు స్త్రీసమంబులకుం బుంపులకుం బరుషసరళంబులు పరంబులగునపుడు నుగాగమంబగు.

వ్యా.—సమాసములయందు హ్రస్వోకారము (హ్రస్వ + ఉకారము) అంతమం ...గల స్త్రీసమములకును, (లోకములో వాడునపుడు ప్రథమావిభక్త్యేకవచనము లోపిం ...శబ్దములు) పుంపులకును, బరుషములుకాని సరళములుకాని పరంబులగునపుడు నుగా ...మంబు వచ్చును (నకారాగమము చివరవచ్చును) అనఁగాఁ బరుషసరళములు పరంబగునె ...ప ''అలనునన్న, నిండునున్న, సంశ్లేషము'' అనువానితో మూఁడు రూపములును సరళ ...ములు పరంబగునపుడు 'లోపము, సంశ్లేషము, నిండునున్న' అనువానిలో మూఁడు ...రూపంబులును గలుగును. (మూలము) విధానసామర్థ్యము చేత నీ ద్రుతమునకు లోపము ...లేదు. విధానసామర్థ్యము = ఈ యిరువదియైదవ సూత్రము చేత నుగాగమమును విధిం ...చియు నెడిబలము చేత. అనఁగా నీసమాసమందు వచ్చునట్టియీనుగాగమనకారంబునకు ...'గలుపుములు' ఇత్యాదులయందుంబలె నిరువదినాల్గవ సూత్రంబు చేత లోపము వచ్చు ...యీ నుగాగమవిధి ''ప్రక్షాళనాద్ధి పంకస్య దూరాదస్పర్శనం వరం'' (బురద ...క్క — నేలబాళ్లుకడుగ నేల) అనున్యాయంబున వ్యర్థంబగును. ఇరువదినాల్గవ సూత్ర ...వచ్చునట్టిద్రుతలోపము సహజద్రుతప్రకృతికశబ్దంబులకే కాని శాస్త్రము చే ''చిగురున్నయిదువు'' ఇత్యాది ద్రుతాంతశబ్దములయెడఁ బ్రవర్తిల్లదు. (మూలము) ...మాణవిధి చేత (చెప్పఁబోయెడు నిరువదియాఱవ సూత్రము చేత) స్వల్పము ...) లేదు. పదునాఱవ సూత్రము చేత ''పూఁచెనుగలవాలు'' అగునటు

"చిగురునుగయిదువు" కాదని భావము. "చిగురు + కయిదువు". ఈసమాసమునందు ఉకారాంతమందుఁ గల స్త్రీసమపదమునకుఁ బరుషాక్షరంబులగు కకారము మొదలైనవి పరంబగునపుడు నుకారంబువచ్చి "చిగురు + ను + కయిదువు" అగును. తరువాతఁ బదునాఱవ సూత్రంబున "చిగురునుగయిదువు" అగును. తరువాతఁ బదునేడవ సూత్రంబున బిందుసంశ్లేషంబులు రాఁగా "చిగురుంగయిదువు, చిగురుఁగయిదువు, చిగురుఁగ్గైదువు" అనుమూఁడు రూపంబులు సిద్ధించును. సరళాక్షరములు పరంబగునపుడు పదునెనిమిది యిరువదియవ సూత్రంబులచేత "ఉన్నతంపుగొడుగు" అనుచో నకారలోపముచేతను, "ఉన్నతపుగ్గొడుగు" అనుచో సంశ్లేషంబుచేతను, "ఉన్నతంపుంగొడుగు" అనుచోఁ బూర్ణబిందువుచేతను గలిగిన మూఁడురూపంబులును బైవాని వలె గ్రహింపవలెను. ఇట్లే యెఱిఁగినవి. నలుఁగడలు మొదలైనవానియందు నీయాగమము (ఇరువదియొకటవ సూత్రముచేత వచ్చిన గాగమము = సంశ్లేషరూపము) లేదందురు. అనఁగా "నలుఁగడలు, నలుంగడలు" అనురూపము లుండవచ్చునుగాని "నలుగ్గడలు" అనురూపంబుండఁగూడదని భావము. (మూ. వ్యా) కాని యీయాగమము ఒకానొకచోట స్థిరాక్షరంబు పరంబగునప్పుడును గనంబడుచున్నది. ఉ. గఱువపుస్మరువు.

26. సూ.—సమాసంబులందు ద్రుతంబునకు స్వత్వంబు లేదు.

వ్యా. సమాసములయందు ద్రుతమునకు స్వత్వము లేదు. ఉదా. చిగురుగ్గైదువు ఇచ్చట 'చిగురున గైదువు' ఇత్యాది నకారస్వత్వరూపంబుండదు.

27. సూ.—తలఁబ్రాలు మొదలగు సమాసంబుల ద్రుతమునకు లోపము లేదు.

వ్యా.—తలఁబ్రాలు మొదలైన సమాసముల యందలి ద్రుతమునకు లోపము లేదు. అనఁగా 'తలఁబ్రాలు' ఇత్యాదులయందు నిరువదినాల్గవసూత్రముచే ద్రుతలోపంబు గలిగి 'తలబ్రాలు' ఇత్యాదులు కానేరవు. 'తలఁబ్రాలు' 'తలంబ్రాలు' ఇత్యాదు లుండవచ్చును.

28. సూ.—కర్మధారయంబులందుత్తునకచ్చు పరంబగునపుడు టుగాగమంబగు.

వ్యా.—కర్మధారయ సమాసమునందు హ్రస్వోకారమునకు (హ్రస్వ + ఉకారము) నచ్చు పరంబగునపుడు 'టుక్' (ట్) అనునది వచ్చును. ఉదా. 'కఱకు + అమ్ము' ఇచ్చట మొదటిపదముయొక్క కడపటనున్న ఉకారమునకు నచ్చు పరంబుకాఁగా

'ట్' వచ్చి 'కలుకుటమ్మ' (కలుకు+ ట్ + అమ్మ) అయినది. ఇట్లే గరగుటద్దము, సరసపు టలుక. మొ. సూరిగారు కర్మధారయ సమాసములలో చెప్పినారు గాని యీయాగమము ఉకారాంతవ్యతిరిక్తస్థలంబులయందును; అకర్మధారయసమాసములందుం గూడ నొకానొకప్పుడు గనుపట్టెడిని. ఉకారాంతవ్యతిరేక కర్మధారయంబునకు- మిద్దెటిల్లు, పల్లెటూరు, దుక్కిటెద్దు, తేనెటీగ; పక్కటెముక మొ. కర్మధారయేతర సమాసంబునకు- వేల్పుటావు, మదపుటేనుగు. మొ.

29. సూ—కర్మధారయంబునందుఁ బేర్వాదిశబ్దములకచ్చుపరంబగునపుడు టుగాగమంబు విభాషనగు.

వ్యా.—కర్మధారయమునందు 'పేరు' మొదలైన వానికి అచ్చుపరంబగునప్పుడు టకారంబు (ట్) పదాంతమందు విభాషగా నగును. ఉదా. 'పేరు+ ఉరము' ఇచ్చట 'పేరు' అనుదానికి 'ట్' అనునదివచ్చి 'పేరుటురము' (పేరు+ట్ + ఉరము) అని యైనది. విభాషగనుక టుగాగమము రానప్పుడు 'పేరురము' అనియయ్యెను. ఇట్లే చిగురుటాకు, పొదరుటిల్లు, మొదలైనవానికి రూపద్వయము.

30. సూ— పేదాదిశబ్దంబులకాలుశబ్దము పరంబగునపుడు కర్మధారయమునందు రుగాగమంబగు.

వ్యా.—'పేద' మొదలైనశబ్దములకు 'ఆలు' శబ్దముపరంబగునపుడు కర్మధారయంబునందు రుగాగమంబు (ర్) కలుగును. ఉదా. పేద + ఆలు. ఇచ్చట పేదశబ్దమునకు 'ఆలు' శబ్దముపరమైనది గనుక 'ర్' అనునదివచ్చి 'పేదరాలు' (పేద + ర్ + ఆలు) అయినది. ఇట్లే బీదరాలు, ముద్దరాలు, బాలెంతరాలు, కొమరరాలు, జవరాలు, అయిదువరాలు, మనుమరాలు, గొడ్డురాలు, మొదలైనవి. 'జవ్వని + ఆలు' ఇచ్చటనాలుశబ్దము పరంబగుటచే వృత్తియందు జవాదేశంబు 'జవ + ఆలు' ఇచ్చట రుగాగమంబువచ్చి 'జవరాలు' (జవ + ర్ + ఆలు) అయినది. ఉ॥ ఏ। కాంతమునందునున్న జవరాండ్ర నెపంబిడి ॥ ము - 2 ఆ. (మాలతు.) ఇచ్చట వృత్తియందు ఆలుశబ్దము స్త్రీమాత్రపరము. వ్యా.—ఇచట సమాసవృత్తియందు 'ఆలు' శబ్దము 'స్త్రీ' అనిన యర్థముకలదిగాని 'భార్య' అనునర్థమియ్యదు.

31. సూ—కర్మధారయంబునం దత్సమంబులకాలుశబ్దము పరంబగునపుడత్వంబునకుత్వంబును రుగాగమంబునగు.

వ్యా— కర్మధారయమునందుఁ దత్సమశబ్దములకు ఆలుశబ్దము పరంబగునపుడు

7

మొదటిశబ్దముయొక్క తుది అకారంబునకు ఉకారమును, రుగాగమమును (ర్) వచ్చును. ఉదా. 'ధీరురాలు' ఇచ్చట 'ధీరా' అని దీర్ఘాంతము సంస్కృతంబులో స్త్రీలింగము. తత్సమ పరిచ్ఛేదములోని యేఁబదినాల్గవసూత్రంబున హ్రస్వంబురాఁగా 'ధీర+ ఆలు' అగును. ఇచ్చట అలుశబ్దము పరంబగుచుండఁగాఁ దుదిఅకారంబునకు ఉకారంబును, రేఫాగమంబును, రాఁగా 'ధీరురాలు' (ధీరు+ర్ +ఆలు) అయినది. 'గుణవంతురాలు' ఇచ్చట మొదటిశబ్దము సంస్కృతభాషలో 'గుణవంతమ్' అనునది ద్వితీయైకవచనాంతము. తెలుఁగుభాషలో నీద్వితీయైక వచనాంతమే నామవాచకముగాఁ దత్సమపరిచ్ఛేదములోని డెబ్బదవసూత్రముచేత గ్రహింపఁబడి డెబ్బదియొక్కవ సూత్రముచేఁ దుదిమకారంబునకు లోపంబురాఁగా 'గుణవంత+ ఆలు' అగును. ఇప్పుడు ప్రకృతసూత్రముచేత ఉకారాదేశంబును, రేఫంబును, రాఁగా 'గుణవంతురాలు' (గుణవంతు+ ర్+ ఆలు) అగును.

32. సూ—కర్మధారయంబులందు మువర్ణకంబునకుంబుంపులగు.

వ్యా.— కర్మధారయమునందలిమువర్ణకమునకు, పువర్ణమును, ంపువర్ణమును, వచ్చును. ఉదా. 'సరసము+మాట' ఇచ్చటి మొదటిశబ్దముయొక్క కడపటిమువర్ణకమునకు, పువర్ణమువచ్చి 'సరసపుమాట' అనియు, ఆ మువర్ణకమునకు దాపట సున్నతోఁ గూడిన పువర్ణమువచ్చి 'సరసంపుమాట' అనియుఁ, గలుగునని భావము. ఇట్లె విరసపు [illegible]చనము. మొ:

33. సూ— ఉదంతమగుతద్ధర్మార్థకవిశేషణమునకచ్చుపరమగునపుడు నుగాగమంబగు.

—ఉకారమంతమందుఁగల తద్ధర్మార్థ కవిశేషణమునకు అచ్చు పరంబగు [illegible]రుంబు (న్) కలుగును. ఉదా. 'చేయు+ అతఁడు' ఇచ్చట 'చేయు' విశేషణముదీనికిఅచ్చుపరముకాఁగానుగాగమమువచ్చి 'చేయునతఁడు' [illegible]అతఁడు) ఆయెను. ఇట్లేచేసెడునతఁడు ' సీ॥ అమరులకడవినోదము [illegible]కునోరవెడలగ్ని దీప్తులనఁగ' హంస- 5ఆ. (వెడలు+ అగ్ని) ప్రయోగంబులును గొన్నియెడలఁగానంబడియెడి కానియగ్రా

34. సూ— ష[illegible]సమాసమునందు[illegible]కార[illegible] బుకారంబుల కచ్చు పరమగునపుడు నుగాగమంబగు.

వ్యా— షష్ఠీసమాసమునందు ఉకారమునకును, ఋకారము నకును, అచ్చుపరంబగునపుడు నుగాగమంబు గలుగును.

ఉదా. 'రాజు + ఆజ్ఞ' ఇచ్చట 'రాజు' శబ్దము ఉకారమంతమందుఁ గలశబ్దముగనుక అచ్చుపరముకాఁగా నుగాగమము (న్) వచ్చి 'రాజునాజ్ఞ' (రాజు + న్ + ఆజ్ఞ) అయెను. ఋకారాంత పదంబులకును నిట్లే. విధాతృనానతి (విధాతృ + న్ + ఆనతి.) మఱియుఁ గొన్నిచోట్ల షష్ఠీసమాసమునం దుకారమునకునచ్చు పరంబగునపుడు నుగాగమంబునకు లోపంబుగలిగి సంధి గానంబడియెడి. 'ఉ॥ గోకులమిల్లులు దప్పకుండఁగ | శ్రీపతి గ్రమ్మఱుచు గడియసేపునకేపున' పారి. పూ. 3ఆ. (గోకులము + ఇల్లు) 'క॥ అప్పుడు జగములు గాల్పఁగ | నుప్పొంగుచునున్న నిర్జరోత్కరుబింబం | బొప్పఁ జెనకెదాల్చెదనంటం | దప్పరుసున నాడుచుండె, నతనిఁగనుచుల్' ఉ. పారి. 3ఆ. (బింబము + ఒప్ప) 'ఉ. అద్దిరరామయమౌ కొమ్ముఁగమందము పున్నమచందమామలో | నొద్దియగున్' రు-5 ఆ (కొమ్ముఁగము + అందము) 'సీ. దిక్కుపెద్దయునకునై తనమేనఁగల పోమ్ముకోదుకకు బచ్చింటఁ గుడుపనైద' పాండు-3ఆ (బచ్చు + ఇంట) 'మ॥ శరసంఘ ముబరన్' కళా- 7 అ. 'గీ॥ అలరఁ జేసితి నిమధరాజంతపాని" నైషధ. (రాజు + అంతి 'ఉ ॥ గట్టురా | జల్లుఁడు వింటిసేర్పునసమంచితనూపమునందుఁ జంచరూ | పుల్లుఁ' రామాభ్యుదయము. (రాజు + అల్లుఁడు) 'క॥ అన్నన్న పొంగమవెన్న ని | యన్నన్న. బుంబు గన్నులు' విజయవిలాసము 1 ఆ (వెన్ననియన్న = విష్ణుభార్యయైన లక్ష్మి యొక్క, అన్న = అన్నయైన | చంద్రుని.) ఇట్టివి కవిప్రయోగంబులు ప్రాచీనులచే గ్రాహ్యములు.

35. సూ— ఉదంతస్త్రీసమంబులకును బుంపులకు నదంతగుణవా చకంబులకును దనంబు పరంబగునపుడు నుగాగమంబగు.

వ్యా. ప్రాచ్యోకారము (హ్రస్వ + ఉకారము) అంతమందుఁ గల స్త్రీ సమశబ్ద ములకును, పు, ంపులకును, ప్రాచ్యాకార (హ్రస్వ + అకారము) మంతమందుఁ గల గుణ వాచకశబ్దములకును, 'తన' ప్రత్యయము పరంబగునపుడు న గాగమము గల్గును. ఉకా రాంత స్త్రీ సమంబునకు- సొగసు + తనము. ఇచ్చట న కారము వచ్చుటచేఁ బరప వర్ణమైన తకారము పదునాఱవసూత్రంబునఁ దకారముగామాఱి పదునేడవసూత్రంబున నర్థబిందుపూర్ణబిందు సంశ్లేషంబులచేఁ గ్రమముగా 'సొగసుఁ దనము, సొగసుందన ము, సొగసున్దనము' అను మూఁడు రూపంబులు గలిగెను. స్త్రీ సమశబ్దార్థము ఇచ్చ